Estd. 1938

ఆంధ్రప్రభ

www.prabhanews.com

Journalism first!

ముహూర్తం

శ్రీ విళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, మాఘమాసం; తిథి: శుద్ధ తదియ ఉ.7.27 వరకు అనంతరం చవితి; నక్షత్రం: పూర్వాభాద్ర మ.12.11 వరకు, అనంతరం ఉత్తరాభాద్ర; అమృతకాలం: లేదు; వర్జ్యం: రా.10.55 నుండి 12:39 వరకు; దుర్ముహూర్తం: ఉ.8.24 నుండి 9.12 వరకు, మ.12.24 నుండి 1.12 వరకు; రాహుకాలం: ఉ.10.30 నుండి 12.00 వరకు; యమగండం: మ.3.00 నుండి 4.30 వరకు

సంపుటి:57 • సంచిక:294 • శుక్రవారం 8 ఫిబ్రవరి 2019 • హైదరాబాద్ ❋ పేజీలు:12+4 • వెల:5.00 • Published from:Hyderabad|Karimnagar|Nizamabad|Suryapet|Vijayawada|Guntur|Rajahmundry|Visakhapatnam|Tirupati |Kurnool |Anantapur|Nellore



మహాకూటమి కాదది మహాకల్తీ

55 ఏళ్లలో జరగని అభివృద్ధిని నెలల్లో చేసి చూపాం

ఏ వ్యవస్థలోనూ మేం జోక్యం చేసుకోలేదు

- రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసి ఎమర్జెన్సీ విధించింది కాంగ్రెస్సే
- మహాత్మాగాంధీ కోరిక తీరుస్తున్నా
- పేదవాడికి ఆయుష్మాన్ భారత్ పథకంతో భరోసా ఇచ్చాం
- ప్రపంచ ఆర్థిక పటంలో భారత్‌ను పైకి తెచ్చాం
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ప్రధాని మోదీ సమాధానం
- రాష్ట్రపతి ప్రసంగానికి లోక్‌సభ ఆమోదం

10

నీళ్లొస్తున్నాయ్!



నిధులిస్తున్నాం.. పంటకు నీరివ్వకుంటే పాపం చేసినట్టే



- ఎస్సారెస్పీ మొత్తం ఆయకట్టుకు నీరందాలి
- 50మంది ఇంజనీర్లను పంపి అధ్యయనం చేయండి
- ఎస్సారెస్పీ పరివాహక ప్రజాప్రతినిధులు, అధికారులతో సీఎం సమీక్ష

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఈ ఏడాది వర్షాకాలంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిధిలోని మొత్తం 14.40లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి అనువుగా జూన్ నాటికే కాల్వలు, తూముల నిర్మాణం, లైనింగ్ పూర్తిచేయాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న మేడిగడ్డ బ్యారేజీ నుండి ఈ వర్షాకాలంలో నీటిని ఎత్తిపోయడం ప్రారంభమవుతుందని, ఆ నీటిని మిడ్‌మానేరు, లోయర్ మానేరులకు తరలిస్తామన్నారు. ఈ రెండు డ్యాముల్లో కలిపి 50టిఎంసిల నిల్వ సామర్థ్యం ఉంటుందని, ఆ నీటితో ఎస్ఆర్ఎస్పీ కాల్వల ద్వారా అన్ని చెరువులు నింపాలని ఆదేశించారు. ప్రాజెక్టుల ద్వారా నీళ్లొస్తున్నాయ్. పనులు చేయడానికి నిధులిస్తున్నాం. అయినా పంటపొలాలకు నీరందించకుంటే పాపం చేసిన వారమవుతాం అని సీఎం వ్యాఖ్యానించారు. ఎస్సారెస్పీ ఆయకట్టు పరిధిలోని ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం ప్రగతిభవన్‌లో సమావేశమయ్యారు. ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మ, సిఎస్ జోషి, సిఎంఓ కార్యదర్శి స్మితాసభర్వాల్, ఓఎస్‌డి శ్రీధర్ దేశ్‌పాండే, నీటిపారుదల ఈఎన్‌సిలు మురళీధర్, అనిల్‌కుమార్, నాగేందర్, సిఈలు శంకర్, శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వరరెడ్డి, ఎంపీలు జోగినపల్లి సంతోష్‌కుమార్, సీతారాంనాయక్, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, డిఎస్ రెడ్యానాయక్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, జగదీష్‌రెడ్డి,

2వ పేజీలో...

కాళేశ్వరం మోటార్‌కు స్టార్టర్



మరో కీలక ముందడుగు

ఈ స్టార్టర్ బరువే 190 టన్నులు

2





11

రైతులకు ఆర్బీఐ వరం

- పూచీకత్తు లేని రుణాలు
- రూ.1.6లక్షల దాకా సౌలభ్యం
- రూ.60వేల పరిమితి పెంపు
- సన్న, చిన్నకారు రైతులకు లబ్ధి



8

రెపోరేటు తగ్గింపు

గృహ, వాహన రుణాలు చౌక

ఈఎమ్ఐలకు ఊరట



జనసేన సలహా మండలి సభ్యునిగా పొన్నురాజుకు నియామక పత్రాన్ని అందజేస్తున్న జనసేనాని పవన్ కళ్యాణ్

లోక్‌సభ బరిలో జనసేన

సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గాలకు ఎగ్జిక్యూటివ్, వర్కింగ్ కమిటీల నియామకం.

ఒక్కో ఎగ్జిక్యూటివ్ కమిటీలో 11 మంది, ఒక్కో వర్కింగ్ కమిటీలో 32 మందికి అవకాశం

వివరాలు 3లో...

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

10 మంది మావోలు మృతి



బిజాపూర్ జిల్లా ఇంద్రావతి నదీతీరంలో 7గంటల పాటు ఏకబిగిన హోరాహోరీ కాల్పులు

ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలు స్వాధీనం

విశాఖపట్నం, ప్రభ న్యూస్ బ్యూరో: ఆంధ్రా-ఒడిశా సరిహద్దు బోర్డర్‌లో కొంత ఉద్రిక్తత తగ్గినప్పటికీ ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లలో మాత్రం మావోయిస్టులు పలు సంఘటనలకు పాల్పడుతూ హడావుడి చేస్తున్నారు. తాజాగా గురువారం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ దట్టమైన అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోల మధ్య భారీగా ఎదురుకాల్పులు జరిగాయి. అటవీ ప్రాంతమంతా తుపాకుల కాల్పులతో దద్దరిల్లింది. బైరాంఘడ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మావోయిస్టులు సంచారం ఉందన్న సమాచారం అందడంతో భద్రతా దళాలు ముందు నుంచి వ్యూహాత్మకంగా వ్యవహరించాయి. గత రెండు రోజుల నుంచి

11వ పేజీలో...

ఐఏఎస్, ఐపీఎస్‌ల భారీ బదలీలకు రంగం సిద్ధం

సీఎం కేసీఆర్ వద్దకు దస్త్రం

కేబినెట్ విస్తరణ కన్నా ముందే ముహూర్తం



హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో భారీ స్థాయిలో బదలీలకు రంగం సిద్ధమైంది. సీనియర్ అధికారుల బదలీకి ప్రభుత్వం జాబితా సిద్ధం చేసినట్లు తెలిసింది. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదలీలకు సంబంధించిన ఫైల్ సీఎం కేసీఆర్‌కు చేరినట్లుగా విశ్వసనీయ వర్గాలు చెప్పాయి. పరిపాలనా ప్రక్షాళనలో భాగంగా ఉన్నతస్థాయి బదలీలు చేపట్టడమే మేలనే నిర్ణయానికి సీఎం కేసీఆర్ రావడంతో తొలిదశలో ఉన్నతాధికారుల బదలీలు పూర్తిచేయాలని యోచిస్తున్నారు. అనంతరం శాఖలవారీగా అధికారులు, ఉద్యోగుల బదలీకి శ్రీకారం చుట్టాలని భావిస్తున్నట్లుగా సమాచారం. మార్చిలో విడుదల కానున్న లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఈ ప్రక్రియ ముగించాలని సర్కార్ యోచనగా ఉంది. కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఈలోగా అవసరమైన బదలీలను పూర్తిచేయాలని అన్ని రాష్ట్రాలకు సూచించింది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశలో కార్యాచరణ చేస్తోంది. జిల్లా కలెక్టర్లు మొదలుకొని

7వ పేజీలో...



ఆమే చేసింది

- స్కెచ్ వేసింది ఆమె.. అమలు చేసింది వేరొకరు
- నా భర్త హత్యలో శిఖా చౌదరి పాత్ర ఉంది
- మా ఆయన చాలా మంచి వారు
- రాకేష్‌రెడ్డి ఎవరో నాకు తెలియదు
- ఆమె నా ఇంటికెందుకొచ్చిందో నిగ్గుతేల్చాలి
- జయరాం భార్య పద్మశ్రీ

9

నాకేం తెలీదు

- కుట్రతోనే నా పేరు బయటకి లాగారు
- రాకేష్‌రెడ్డిని తొమ్మిది నెలలుగా బ్లాక్ చేశాను
- జగ్గయ్యపేట డాక్యుమెంట్స్ నాకు తెలియదు
- ప్రాజెక్టు ఫైల్ కోసమే వాళ్లింటికి వెళ్లా
- నాకు చెక్‌పవర్ అంటూ ఏమీ లేదు
- పద్మశ్రీ ఆరోపణలకు శిఖా చౌదరి ప్రతిస్పందన





ఇది పెళ్లిళ్ల మాసం!

ఈ ఒక్క నెలలో **5** లక్షల పెళ్లిళ్లు

పురోహితులు.. ఫంక్షన్‌హాళ్లు.. వీడియో గ్రాఫర్లు బిజీబిజీ

నెలమొత్తం మీద పది ముహూర్తాలకు క్రేజ్



హైదరాబాద్, ఆంధ్రప్రభ: మాఘమాసం అంటేనే పెళ్ళిబాజాలు మోతమోగుతాయి. మంచి లగ్నం ఉందని లగ్గానికి సిద్ధమవుతాయి. ఇపుడు మాఘమాసం ఒక్కనెలలోనే రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల పెళ్ళిళ్ళు జరగబోతున్నాయి. ఫంక్షన్‌హాల్స్ నుండి పురోహితుల దాకా, భాజాభజంత్రీల నుండి వంట సామాగ్రి దాకా అందరికీ ఫుల్ డిమాండ్. ఫుల్‌బిజీ. గత డిసెంబర్‌లో శూన్యమాసం ప్రవేశించిన సమయం నుండి ఇప్పటిదాకా శుభముహూర్తాలు లేవు. మాఘమాస వివాహానికి ప్రాచీనకాలంలోనూ అత్యంత ప్రాధాన్యత, విశిష్టత ఉండగా.. ఈనెలలో పెళ్ళిళ్ళు జరిపేందుకు పెద్దసంఖ్యలో పెద్దలు మొగ్గుచూపుతున్నారు. ఫలితంగా రాష్ట్రమంతా మాఘమాసంలో పెళ్ళికళ సంతరించుకోనుంది. ఈనెల 28వరకు మొత్తం పది దివ్యమైన ముహూర్తాలున్నాయని పండితులు చెబుతున్నారు. గురువారం 7వ తేదీతో పాటు 10, 14,15,17,20, 21,22,24,28 తేదీలలో మంచి ముహూర్తాలున్నాయని పండితులు చెబుతున్నారు. ఆయా రోజుల్లో అన్ని నగరాల్లోనూ వేలసంఖ్యలో పెళ్ళిళ్లు జరగనున్నాయని, ఇప్పటికే కల్యాణ మండపాలు, ఫంక్షన్ హాల్స్ అన్నీ బుక్ అయిపోగా, కొత్తగా ముహూర్తాలు కుదుర్చుకున్న వారికి కల్యాణమండపాలు కూడా దొరకడం లేదు. ఒక్క పెళ్ళిళ్లే కాకుండా గృహప్రవేశాలు, ఇళ్ళ నిర్మాణాలకు శంఖుస్థాపనలు, కొత్తదుకాణాల ప్రారంభోత్సవాలు అన్నింటికీ ఇదే నెలలో మంచి రోజును ఫిక్స్ చేసుకుంటున్నారు. పెళ్ళిళ్ళు భారీగా ఉండడంతో హైదరాబాద్ సిటీతో పాటు రాష్ట్రంలోని ఏ నగరంలోనూ కల్యాణ మండపాలు దొరకని పరిస్థితి ఉంది. ఒక్క వరంగల్ నగరంలోనే ఫిబ్రవరిలో 35వేలకు పైగా వివాహాలు జరుగుతన్నాయని పురోహితులు చెబుతున్నారు. ఫంక్షన్‌హాల్స్ దొరకకపోవడంతో

7వ పేజీలో...

కాలేజీలో సరస్వతి పూజ వద్దు!

కొచ్చిన్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్

అలప్పూజ: కాలేజీ క్యాంపస్‌లో సరస్వతి పూజ నిర్వహించేంచడాన్ని కొచ్చిన్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ తిరస్కరించింది. కాలేజీ క్యాంపస్ లౌకికవాద విషయం కావడంతో సరస్వతి పూజ నిర్వహణకు అనుమతి నిరాకరిస్తున్నామని కాలేజీ వైస్ చాన్స్‌లర్ వెల్లడించింది. ఉత్తర భారతానికి చెందిన విద్యార్థులు కాలేజీలో సరస్వతి పూజను నిర్వహించాలని భావించారు. ఈమేరకు అనుమతి కోరుతూ వీసీకి లేఖ రాశారు. కాలేజీ ప్రాంగణం లౌకికవాదానికి సంబంధించిన విషయం కావడంతో పూజ నిర్వహణను తిరస్కరిస్తున్నామని వీసీ ప్రకటించారు. మతాలకు సంబంధించిన కార్యక్రమాలను కాలేజీ ప్రాంగణంలో నిర్వహించేందుకు అనుమతి ఇవ్వబోమని పేర్కొన్నారు. ఇదే కాలేజీలో గోమాంసానికి సంబంధించిన విషయంలో కాలేజీలోని రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. క్యాంపస్‌లో జరిగిన ఓ సెమినార్‌లో గోమాంసం వడ్డించారని ఉత్తర భారత విద్యార్థులు ఫిర్యాదులు చేశారు. ఈ ఘటనకు ప్రతీకారంగా విద్యార్థులు పూజను నిర్వహించాలని ప్రయత్నించారనే ఆరోపణలు ఉన్నాయి.

వందేమాతరం పాడని టీచర్

కతిహార్: బీహార్‌లోని కతిహార్ జిల్లాలోని ఓ స్కూల్లో పనిచేస్తున్న అఫ్జల్ హుస్సేన్ అనే టీచర్ జాతీయగీతం వందేమాతరం ఆలపించేందుకు తిరస్కరించారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణలో ఈ ఘటన జరిగింది. దీంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అఫ్జల్‌పై దాడి చేశారు. ఆందోళనలు నిర్వహించారు. వందేమాతరం గీతాన్ని పాడడం తమ మతవిశ్వాసాలకు వ్యతిరేకమని అఫ్జల్ వెల్లడించారు. వందేమాతరాన్ని తప్పనిసరిగా పాడాలని రాజ్యాంగం కూడా చెప్పలేదని పేర్కొన్నాడు. గీతాన్ని ఆలపించేందుకు తిరస్కరించినప్పుడు స్థానికులు కొట్టారు. ప్రాణాలతో బయటపడ్డానని అన్నాడు. ఈ ఘటనపై చర్యలు తీసుకుంటామని బీహార్ విద్యాశాఖమంత్రి కేఎన్. ప్రసాద్ వెల్లడించారు. జాతీయ గీతానికి అవమానం జరగడం క్షమించదగిన విషయం కాదన్నారు. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారి దినేష్ చంద్రదేవ్ స్పందించారు. ఘటనపై ఇప్పటివరకూ ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు. ఫిర్యాదు అందుంటే విచారణ జరిపేవాళ్లమని ఆయన వివరించారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

హెచ్‌టీఎస్‌ఎల్ పనుల తనిఖీలో ట్రాన్స్‌కో సీఎండీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: నగరశివారులోని శివరాంపల్లి హైటెంపరేచర్ లోసాగ (హెచ్‌టిఎల్ఎస్) కండక్టర్ పనులను ట్రాన్స్‌కో సిఎండి డి.ప్రభాకరరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈహెచ్‌వి నెట్‌వర్క్ విస్తరించమని ఆదేశించిన నేపథ్యంలో మామిడిపల్లిలో 400కువి, శివరాంపల్లిలో 220కెవి, షాపూర్‌నగర్‌లో 220కెవి, మల్కారంలో 400కెవి, గచ్చిబౌలిలో 220కెవి, శంకర్‌పల్లిలో 400కెవి సామర్థ్యంతో హెచ్‌టిఎస్‌ఎల్ పనులు చేపట్టారు. రూ.100కోట్ల వ్యయంతో ఈ పనులు చేపట్టగా, హైదరాబాద్ సిటీకి భవిష్యత్తులో కరెంట్ ఇబ్బందులు రాకుండా, లోడ్‌ను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పనుల పురోగతిని సిఎండి పరిశీలించారు. రానున్న వేసవిలో కరెంట్ సమస్యలు ఎదురుకాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో డైరెక్టర్ టి.జగత్ రెడ్డి, సూర్యప్రకాష్, సిఈ వివేకానంద, ఎస్ఈ రామరాజు పాల్గొన్నారు.



కేసీఆర్ కృషితోనే నాణ్యమైన విద్యుత్

తీవ్రమైన విద్యుత్ కోతల నుంచి 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందించే స్థాయికి తెలంగాణ చేరుకుందని, అది ముఖ్య మంత్రి కేసీఆర్ విజన్ వలనే సాధ్యమైందని ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు అన్నా రు. వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందించేరాష్ట్రం తెలంగాణ మాత్రమేనని ఆయన చెప్పారు. గురువారం ఓ హోటల్‌లో సెంట్రల్ పవర్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సిపిఆర్ఐ) ఆధ్వర్యంలో హై ఓల్టేజ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీపై అంతర్జాతీయ సదస్సు జరిగింది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభాకర్‌రావు మాట్లాడారు.. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో తీసుకున్న వేగవంతమైన నిర్ణయాల వలన రాష్ట్రంలో అధిక విద్యుత్ ఉత్పత్తి సాధ్యమైందన్నారు. 14 వేల మెగావాట్ల నుంచి 27 వేల మెగావాట్ల సామర్థ్యం పెరిగిందన్నారు. ట్రాన్స్‌మిషన్ నష్టాలను తగ్గించడానికి కృషి చేశామన్నారు. రూ.22 వేల కోట్లు నిధులు ఖర్చు పెట్టి ట్రాన్స్‌మిషన్‌ను అభివృద్ధి చేశామన్నారు. సదస్సులో సిపిఆర్ఐ డైరెక్టర్ జనరల్ వి.ఎస్.నందకుమార్, సిపిఆర్ఐ అదనపు డైరెక్టర్, గ్రూప్ హెడ్ డాక్టర్ ఎన్. వాసుదేవ్, సిపిఆర్ఐ యుహెచ్‌విఆర్ఎల్ అదనపు డైరెక్టర్ డాక్టర్ ప్రదీప్ నిర్గుడే పాల్గొని ప్రసంగించారు.

బావ అభివృద్ధికి కేటీఆర్ ఫిదా



హైదరాబాద్, ఆంధ్రప్రభ: తన మేనబావ తన్నీరు హరీష్‌రావు సిద్దిపేట నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఫిదా చేసింది. రాష్ట్రానికే మోడల్‌గా నిర్మించిన సిద్దిపేట ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను ప్రారంభించి ఆ ఫోటోలను మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. వీటిని చూసిన కేటీఆర్.. చూడడానికి అద్భుతంగా ఉంది. బావా అభినందనలు అంటూ మార్కెట్ నిర్మాణం చేసిన హరీష్ పనితీరుపై ప్రశంసల జల్లు కురిపించాడు. సిద్దిపేట ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నమూనా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను ఆకర్షిస్తుండగా, సిద్దిపేటను అనేకఅంశాల్లో రాష్ట్రానికి మార్గదర్శిగా నిలపడంలో హరీష్ సక్సెస్ అయ్యారు.

సమర్థ నీటి వినియోగం జరగాలి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: సమర్థ నీటివినియోగం జరగాలని, ఉత్తమ హైడ్రాలాజికల్ సమాచార వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలని నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్ అన్నారు. హైదరాబాద్‌లోని ప్రైవేట్ హోటల్‌లో రెండురోజుల పాటు జరిగిన సమావేశం ముగియగా, ప్రపంచ బ్యాంకు వాటర్‌రిసోర్స్ మంత్రిత్వశాఖ ప్రతినిదులు, ఇరిగేషన్ ఈఎన్‌సి మురళీధర్, సిఈ శంకర్‌నాయక్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

సిర్పూర్ పేపర్ మిల్లు ప్రారంభం



కాగజ్‌నగర్‌టౌన్, ప్రభన్యూస్: నాలుగున్నర ఏళ్ల క్రితం మూతపడ్డ సిర్పూర్ పేపర్ మిల్లు ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చొరవతోనే పునః ప్రారంభానికి అడుగులు వేసింది. జేకే ప్రతినిధులు ముందుగా 7వ నంబర్ యంత్రం మరమ్మతులు చేపట్టి పేపర్ ఉత్పత్తిని తీసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి యంత్రాన్ని సిద్ధం చేశారు. గురువారం జేకే డైరెక్టర్ పీకే సూరి, హెచ్ఆర్ అనిల్ దీక్షిత్, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పతో పాటు జేకే ప్రతినిధులు , ప్రజా ప్రతినిధులు పూజలు చేశారు. వేదపండితులు తిరుమల తిరుపతి వేద పాఠశాల ప్రధానాచార్యులు శ్రీకృష్ణఘనపాటి ఆధ్వర్యంలో నరహరి శర్మ, దుద్దిర్ల మనోహర్ శర్మ, రాజేంద్రప్రసాద్, సంతోష్ శర్మ, ముద్దు ధీరజ్‌శర్మలతో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ ఖాయిలా పడ్డ పరిశ్రమలను పునఃప్రారంభించడానికి చేయూతనందించిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. జేకే ప్రతినిధులు మాట్లాడుతూ మార్చికల్లా 8వ నంబర్ యంత్రం ద్వారా ఉత్పత్తి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

నీళ్లొస్తున్నాయ్!



(మొదటిపేజీ తరువాయి)

వేముల ప్రశాంత్‌రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, బాల్కసుమన్, సుంకె రవిశంకర్, సంజయ్‌కుమార్, కోరుకంటి చందర్, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, గంగుల కమలాకర్, ఆరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, గ్యాదరి కిషోర్, నన్నపనేని నరేందర్, వి.సతీష్, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎస్సారెస్పీ పరిధిలోని మొత్తం ఆయకట్టుకు నీరందించడానికి అనుసరించాల్సిన వ్యూహంపై కూలంకషంగా చర్చించి, నిర్ణయాలు తీసుకున్నారు. ఎక్కడ ఏసమస్య ఉందో గుర్తించి దానిని అప్పటికపుడే పరిష్కరించారు. భూసేకరణ, ఇతర పనులకు కావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని ఆర్థికశాఖను ఆదేశించారు. గోదావరిలో పుష్కలంగా నీళ్ళు న్నాయి. ఈ నీటిని ఎత్తిపోయడానికి భారీవ్యయంతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తున్నం. ఈ ఏడాది వర్షాకాలం నుండే మేడిగడ్డ నుండి నీరు ఎత్తిపోసి మిడ్‌మానేరు, లోయర్‌మానేరు డ్యాములకు తరలిస్తాం. అలా తరలించిన నీటిని ఎస్సారెస్పీ కాల్వల ద్వారా అన్ని చెరువులను మళ్ళించాలి. చెరువులను నింపడమే ప్రథమ ప్రాధాన్యంగా గుర్తించాలి అని సీఎం కేసీఆర్ సూచించారు. దీనికోసం ఎస్సారెస్పీ కాల్వలన్నింటినీ మరమ్మత్తు చేయాలన్నారు. అవసరమైతే కాల్వల క్యారీయింగ్ కెపాసిటీని పెంచుకోవా లన్నారు. ఎక్కడ ఏపని చేయాలో నిర్ణయించడానికి వెంటనే 50మంది ఇంజనీర్లను నియమించాలని అధికారులను ఆదేశించారు. యుద్ధప్రాతిపదికన సర్వేచేసి, అంచనాలు రూపొందించాలన్నారు. కావాల్సిన నిధులు వెంటనే మంజూరుచేస్తామని, పనులు కూడా అదే రీతిన చేస్తామన్నారు. అన్ని పనులూ పూర్తిచేసి ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ వర్షాకాలానికే ఎస్సారెస్పీ పరిధిలోని 14.40లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని సూచించారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ప్రాంతం నుండి మొదలుకుని చివరి ఆయకట్టు కలిగిన డోర్నకల్, తుంగతుర్తి, భూపాలపల్లి, పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గాల వరకు అన్ని దిక్కులకు నీరు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

మే15కల్లా చనాకా-కొర్టా పూర్తికావాలి

ఆదిలాబాద్ జిల్లాలోని చనాకా-కొర్టా పనులు మే 15కల్లా పూర్తిచేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు అంశాలపై ఆదేశాలు ఇచ్చారు.సూచనలు చేశారు.

- ఎస్సారెస్పీ స్టేజ్-2లో అన్ని డిస్ట్రిబ్యూటరీలకు లైనింగ్ చేయాలని, వెంటనే అంచనాలు రూపొందించి, టెండర్లు పిలవాలన్నారు. ఎండాకాలంలో పనులు పూర్తికావాలన్నారు.
- ఎస్సారెస్పీ కాల్వల పనులు చేయడానికి ఎక్కడికక్కడ ఎక్కువమంది కాంట్రాక్టర్లను నియమించాలని, అన్నిచోట్ల సమాంతరంగా జరగాలన్నారు. అన్ని ప్రాజెక్టుల కాల్వలకు సంబంధించిన హద్దులు నిర్ణయించాలన్నారు. ప్రాజెక్టుల భూముల సమగ్రవివరాలను రూపొందించాలన్నారు.
- కడెంగేటు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలన్నారు.
- అన్ని ప్రాజెక్టుల ప్రొఫైల్ తయారుచేయాలని, ప్రతీ ప్రాజెక్టు ఆపరేషన్ రూల్స్ తయారుచేయాలన్నారు.
- ప్రాజెక్టుల నిర్వహణకు ఎంత వ్యయమవుతుందో అంచనా వేయాలని, ఆ నిధులను బడ్జెట్‌లో కేటాయిస్తామన్నారు.
- దేవాదుల నీటిని తరలించే రామప్ప, లక్నవరం, ఘనపూర్, పాఖాల కాల్వల పనులను ఈ ఎండాకాలంలోనే పూర్తిచేయా లన్నారు. దేవాదుల ప్రాజెక్టులో భాగంగా నిర్మించతలపెట్టిన పాలకుర్తి, ఉప్పుగల్లు, చెన్నూరు రిజర్వాయర్ల నిర్మాణానికి వెంటనే టెండర్లు పిలిచి పనులు మొదలుపెట్టాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.

ఏఐవైడీకి తెలుగు తేజం



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియా ఇండియా యూత్ డైలాగ్ (ఏఐవైడీ) సదస్సు ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్‌లో ఫిబ్రవరి 20 నుంచి 23 వరకు జరగనుంది. 8వ సారి నిర్వహించే ఈ సదస్సుకు తెలుగు యువకుడు ఎంపికయ్యాడు. ఈ సదస్సులో విద్య, ఆర్థికపరమైన పెట్టుబడులు, వ్యాపారం, ద్వైపాక్షిక పాలసీలతో పాటు పలు అంశాలపై చర్చిస్తారు. ఈ సదస్సు వేదికగా తమ వ్యక్తిగత అభిప్రాయాలను చర్చలు, ప్రసంగాల ద్వారా ప్రపంచం ముందు ఉంచే అవకాశం తెలుగు అబ్బాయి రాజా కార్తికేయ గుండుకు దక్కింది. భారత్ నుంచి 11 మంది ఎంపికైన వారిలో రాజా ఒకరు. న్యూయార్క్‌లోని యూనైటెడ్ నేషన్స్‌లో రాజకీయ వ్యవహారాల అధికారిగా పని చేస్తున్నాడు. నీటి పంపకాలు, గిరిజన పోడు భూముల విషయంలో సేవలు అందించి సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాడు. హైదరాబాద్‌లోని విద్యా భారతి విద్యా భవన్‌లో ప్రాథమిక విద్య, నిజాం కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించాడు.

కాళేశ్వరం మోటార్‌కు స్టార్టర్

ప్రపంచంలోనే అత్యధిక సామర్థ్యమున్న బాహుబలి మోటార్ 139మెగావాట్ల కెపాసిటీ కలిగిన భారీ మోటార్ కాళేశ్వరం ఎత్తిపోతల పథకం 8వ ప్యాకేజీలో వినియోగిస్తుండగా, ఈ మోటార్ కు సంబంధించిన 190టన్నుల స్టార్టర్‌ను 3వ యూనిట్‌లో గురువారం బిగించారు. కాళేశ్వరం ఎత్తిపోతలపథకం పనులు శరవేగంగా జరుగుతుండగా, ముఖ్యమంత్రి కేసీఆర్ దీనిని ప్రత్యేకశ్రద్ధతో పర్యవేక్షిస్తున్నారు. ఏప్రిల్‌లో ట్రయల్‌రన్‌కు సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో బాహుబలి మోటార్లకు స్టార్టర్ బిగింపు కీలక పరిణామంగా అధికారులు చెబుతున్నారు. ఈ ప్రక్రియను ఉన్నతాధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

సాంకేతికతను వినియోగించుకోవాలి

దేశంలో వినూత్నసాంకేతిక పరిజ్ఞానాన్ని హైవేలు, వంతెనల నిర్మాణంలో వినియోగించుకోవాలని సిఐఐ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సదస్సులో వక్తలు అభిప్రాయపడ్డారు. రహదారుల రవాణా, సాంకేతిక పురోగతులపై, నిర్మాణంపై మైండ్‌స్పేస్ వద్ద ఉన్న ఓ ప్రైవేట్ హోటల్‌లో సదస్సు గురువారం ప్రారంభం కాగా, శుక్రవారం ముగియనుంది. సిఐఐ డిప్యూటీ డైరెక్టర్ మురళి ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది. పలు నిర్మాణసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా శాస్త్ర సాంకేతిక రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని వక్తలు అభిప్రాయపడ్డారు.



అంతర్రాష్ట్ర నదీవివాదాలపై నివేదిక విడుదల

అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాలు, అంతర్జాతీయ ఔట్ లుక్ పుస్తకం, ఐఎస్‌డబ్ల్యుఆర్ 2018 నివేదికను సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి గురువారం రాత్రి విడుదల చేశారు. కార్యక్రమంలో ఈఎన్‌సి మురళీధర్, సిఎం ఓఎస్‌డి శ్రీధర్‌రావు దేశ్‌పాండే, ఇంజనీర్లు పాల్గొన్నారు.

సభాపతికి కేసీఆర్ పరామర్శ




బాన్సువాడ, ప్రభన్యూస్ : శాసనసభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాతృమూర్తి మరణించడంతో దుఃఖ సాగరంలో మునిగిన ఆయనను సీఎం కేసీఆర్ పరామర్శించారు. గురువారం కామారెడ్డి జిల్లా, బాన్సువాడకు హైదరా బాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో చేరుకొని అక్కడి నుంచి పోచారం గృహానికి వెళ్లారు. 5న పోచారం శ్రీనివాస్‌రెడ్డి తల్లి పాపవ్వ(107) స్వర్గస్థులైన విషయం తెలిసిందే. పాపవ్వ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కేసీఆర్ వెంట ఎంపీ కవిత, మాజీ స్పీకర్ మధుసూధనాచారి, ఎమ్మెల్యేలు ప్రశాంత్‌రెడ్డి, సీఎస్ ఎస్‌కె జోషి, ప్రభుత్వ సలహాదారు రాజీవ్‌శర్మ, హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బాన్సువాడకు వచ్చారు. మండలి చైర్మెన్ స్వామీగౌడ్, మాజీ హోంమంత్రి నాయిని, మాజీ డిప్యూటి స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ట్రాన్స్‌జెండర్ మోడల్‌గా బౌద్ధ సన్యాసి

లాసా: టిబెట్‌కు చెందిన బౌద్ధ సన్యాసి టెన్‌జిన్ మారికో ట్రాన్స్‌జెండర్ మోడల్‌గా మారారు. దీంతో టిబెట్‌కు చెందిన మొట్టమొదటి ట్రాన్స్‌జెండర్ మోడల్‌గా ఆమెకు గుర్తింపు దక్కింది. పురుషుడిగా జన్మించిన మారికో ఆరుగురు అన్నదమ్ముళ్లలో ఒకరు. 1990లో వీరి కుటుంబం భారత్‌కు వలస వచ్చింది. హిమాచల్ ప్రదేశ్‌లోని బిర్‌లో నివసించారు. సాంప్రదాయక టిబెట్ కుటుంబంలో జన్మించిన ఆమె ఎంతో కష్టపడి ట్రాన్స్‌జెండర్ మోడల్‌గా గుర్తింపు తెచ్చుకుంది. మహిళలకు సంబంధించిన విషయాలను ఇష్టపడేది. మనసు మార్చేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించారు. 9ఏళ్ల వయసులో ఆమెను ఓ ఆశ్రమంలో చేర్పించారు. అయినప్పటికీ ఆమె ప్రవర్తనలో మార్పురాలేదు. ట్రాన్స్‌జెండర్ మహిళగా మారాలని ఒకరోజు నిర్ణయించుకున్నారు. ట్రాన్స్‌జెండర్‌గా మారిన తర్వాత ఓ ఫ్యాషన్ కార్యక్రమంలో డ్యాన్స్ చేసింది. వీడియో వైరల్‌గా మారడంతో మొదట్లో భయపడేది. తర్వాత నిర్భయంగా ముందుకొచ్చి స్వేచ్ఛగా నచ్చిన పనిని చేశారు. దీంతో టిబెట్‌లో ఫాలోయింగ్ బాగా పెరిగింది.



హైటెక్ సిటీలోని ట్రైడెంట్ హోటల్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్త, మైహోమ్స్ సిమెంట్స్ అధినేత జూపల్లి జగపతిరావు కుమార్తె నిశ్చితార్థానికి హాజరైన ఎంపీ సంతోష్, జూపల్లి రామేశ్వర్‌రావు, ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు తదితరులు.

నోయిడాలో వడగళ్లు



దేశ రాజధాని నోయిడాలో గురువారం సాయంత్రం వడగళ్ల వర్షం కురిసింది. ఫరీదాబాద్, గుర్‌గామ్‌లో దీని తీవ్రత అధికంగా కనిపించింది. సాయంత్రం 6 నుంచి 8.45 వరకు 38 విమానాలను దారి మళ్లించారు.

facebook Ads

ఇక 'ఫేస్‌బుక్' ప్రకటనలు

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ నేతలు ఇప్పటికే ప్రచారానికి తెరలేపారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నాయకులు సామాజిక మాధ్యమాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ తరుణంలో గురువారం ఫేస్‌బుక్ కీలక ప్రకటన చేసింది. భారత్‌లో లోక్‌సభ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో పార్టీల ప్రకటనల విషయంలో పారదర్శకతను పాటించడం జరుగుతుందని ఫేస్‌బుక్ వివరించింది. గురువారం నుంచి యూజర్లు ఫేస్‌బుక్‌లో ప్రచారానికి సంబంధించిన యాడ్స్ చూస్తారని, ఎవరు ఇచ్చారనే పూర్తి విషయాలను కింద ప్రచురించడం జరుగుతుందని ఇండియా, దక్షిణాసియా ఫేస్‌బుక్ పబ్లిక్ పాలసీ డైరెక్టర్ శివనాథ్ థుక్రాల్ తెలిపారు. ఫేస్‌బుక్ పేజీని ఎవరు..? ఎక్కడి నుంచి...? ఆపరేట్ చేస్తున్నారన్న సమాచారం తెలుసుకునే వెసులుబాటు ఈ నెల్లోనే ఫేస్‌బుక్ కల్పించింది. ఫేస్‌బుక్‌లో కొత్త ఫీచర్లు, యాడ్స్ పాలసీలు ఫిబ్రవరి 21 నుంచి అమల్లోకి వస్తున్నట్టు శివనాథ్ వివరించారు. రాజకీయ ప్రకటనల విషయంలో పారదర్శకత పాటిస్తామని ఇప్పటికే ఫేస్‌బుక్, ట్విట్టర్, గూగుల్ భారత్‌కు హామీ ఇచ్చాయి. భారత్‌లో 200 మిలియన్ ఫేస్‌బుక్ యూజర్లు ఉన్నారు. ఈ ప్లాన్‌ను గత ఏడాది డిసెంబర్‌లోనే ప్రకటించడం జరిగిందని, యాడ్ ఇచ్చే వారి ఫోన్ నెంబర్, లోకేషన్, గుర్తింపు తెలుసుకున్న తరువాతే ప్రచురించడం జరుగుతుందని శివనాథ్ తెలిపారు.

భార్య గుర్తుగా చాచాజీ గులాబీ పువ్వు



న్యూఢిల్లీ: భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ధరించిన కోటులపై గులాబీ పువ్వు ఉండడాన్ని గమనిస్తాం. కానీ గులాబీ పువ్వును ఎందుకు ధరిస్తారో, కారణం ఏంటనేది అనేకమందికి తెలియదు. గులాబీ పువ్వు ధరించడానికి గల ఆసక్తికరమైన కారణాన్ని కాంగ్రెస్ పార్టీ వెల్లడించింది. తన భార్య కమలా నెహ్రూకు గుర్తుగా నెహ్రూ ప్రతి రోజూ తాజా గులాబీ పువ్వును ధరించేవారు. సుధీర్ఘకాలం వ్యాధితో బాధపడిన కమలా నెహ్రూ 1938లో చనిపోయారు. ఆమె చనిపోయినప్పటి నుంచి నెహ్రూ గులాబీ పువ్వును ధరించేవారని ఇన్‌స్టాగ్రాంలో కాంగ్రెస్ పార్టీ వెల్లడించింది. గులాబీ పువ్వుల దినోత్సవం సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడించింది. గులాజీ పువ్వుతో ఉన్న నెహ్రూ ఫొటోని పోస్టు చేసి ఈ విషయాన్ని తెలిపారు. ఈ పోస్టుకు నెటిజన్ల నుంచి మంచి స్పందన వచ్చింది.

కేబినెట్..కసరత్తు

- మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న సీఎం కేసీఆర్ కసరత్తు
- పార్టీ ముఖ్యులతో సమాలోచనలు
- సీఎంను కలిసిన ఆశావహులు
- మంత్రివర్గ కూర్పుపై ఇంకా స్పష్టత లేదు
- 10 లేదా 11న విస్తరణ ఉంటుందని తెరాసలో చర్చ



హైదరాబాద్, ఆంధ్రప్రభ : మంత్రివర్గ విస్తరణపై సీఎం కేసీఆర్ చేస్తున్న కసరత్తు గురువారం కూడా కొనసాగింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు నుంచి నీటి విడుదలకు సంబంధించి కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు, సాగునీటి శాఖ ఉన్నతాధికారులతో ప్రగతి భవన్‌లో సుదీర్ఘంగా సమావేశం నిర్వహించిన కేసీఆర్ కాసేపు విశ్రాంతి తీసుకుని మంత్రివర్గ కూర్పుపై సమాలోచనలు జరిపినట్టు సమాచారం. శాసనసభ మాజీ స్పీకర్ మధుసూదనాచారితో ఆయన కాసేపు ఏకాంతంగా చర్చలు జరిపినట్టు తెలుస్తోంది. మంత్రి పదవిని ఆశిస్తున్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి శాసనసభ్యుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సైతం సీఎం కేసీఆర్‌తో ప్రత్యేకంగా సమావేశమైనట్టు చెబుతున్నారు. మంత్రివర్గంలో చోటు కోసం ప్రయత్నిస్తున్న పలువురు ఆశావహులు కూడా సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు ప్రయత్నించినట్టు చెబుతున్నారు. అయితే ఎమ్మెల్యేలు, అధికారులతో నిర్వహించిన సమీక్ష పూర్తి కాగానే సీఎం కేసీఆర్ ఆయన కార్యాలయంలోకి వెళ్లిపోయారని, ఆయనతోపాటు పలువురు ఎమ్మెల్యేలు అనుసరించేందుకు ముందుకు వెళ్లే ప్రయత్నం చేయగా, వెనక్కి తిరిగి కాసేపు ముచ్చటించి ముందుకు సాగినట్టు సమాచారం. కేవలం ఆశీర్వాదం తీసుకోవడానికే వచ్చామని పలువురు ఎమ్మెల్యేలు కేసీఆర్‌కు చెప్పే ప్రయత్నం చేసినట్టు చెబుతున్నారు. మంత్రివర్గ విస్తరణ ఈనెల 10 లేదా 11వ తేదీల్లో ఉంటుందన్న ప్రచారం జరుగుతున్నా ముఖ్యమంత్రి గాని, ఆయన కార్యాలయ అధికారులు గాని, సీఎం సన్నిహితులు గాని ఈ అంశంపై ఎటువంటి స్పష్టత ఇవ్వడం లేదు.

మంత్రివర్గ విస్తరణ చేపట్టాలంటే కనీసం రెండు రోజులముందైనా ముఖ్యమంత్రి కార్యాలయం ఏర్పాట్లకు సంబంధించి సచివాలయంలోని సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ)కి తెలియపర్చాల్సి ఉంటుంది. తద్వారా సంబంధిత అధికారులు ప్రమాణ స్వీకారం రాజ్‌భవన్‌లో జరిగినా, మరే ప్రాంతంలో జరిగినా అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తారు. మంత్రివర్గ విస్తరణ చేపడితే ఆ విషయాన్ని ముందే గవర్నర్‌ను కలిసేందుకు అపాయింట్‌మెంట్ తీసుకోవలసి ఉంటుంది. ఆయనను కలిసి తేదీ, సమయం ఖరారు చేసుకున్నాకే మిగతా కార్యక్రమాలు సాగుతాయని, కానీ ఇంతవరకు ఇటువంటివేవీ జరగలేదని సీఎం సన్నిహితులు అంటున్నారు. మరోవైపు కేసీఆర్ మాత్రం మంత్రివర్గ విస్తరణపై తన కసరత్తును మాత్రం కొనసాగిస్తూనే ఉన్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈనెల 18 నుంచి మూడు రోజులపాటు కేంద్ర ఆర్థిక సంఘం రాష్ట్రంలో పర్యటిస్తోంది. 14వ తేదీన సీఎం కేసీఆర్ విశాఖ వెళుతున్నారు. ఈలోపు తన కసరత్తును పూర్తి చేయాలన్న భావనతో కేసీఆర్ ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఆర్థిక సంఘం పర్యటన ముగించుకుని వెళ్లాక అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తేదీలను ఖరారు చేసే అవకాశం కనిపిస్తోంది. బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాలంటే ఆర్థిక మంత్రి తప్పనిసరి. ఇక అసెంబ్లీలోనూ, అటు శాసనమండలిలోనూ మంత్రులు బడ్జెట్‌ను ప్రవేశపెట్టాల్సి ఉంది. మరి తాజా పరిణామాల నేపథ్యంలో మంత్రివర్గ విస్తరణ తప్పనిసరి అని పార్టీలో చర్చ జరుగుతోంది.

లోక్‌సభ బరిలో జనసేన

సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గాలకు ఎగ్జిక్యూటివ్, వర్కింగ్ కమిటీల నియామకం

ఒక్కో ఎగ్జిక్యూటివ్ కమిటీలో 11 మంది, వర్కింగ్ కమిటీలో 32 మందికి చోటు



హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణాలో లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగేందుకు జనసేన సమాయత్తమవుతోంది. ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేసేందుకు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పూర్తిస్థాయిలో సిద్ధమయ్యారు. అందులో భాగంగా ఆయన మూడు లోక్‌సభ నియోజకవర్గాలకు బాధ్యులను, కమిటీలను ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో జనసేన పోటీ చేయాలని భావించినా తెరాస అధినేత కేసీఆర్ పదవీ కాలం పూర్తి కాకముందే శాసనసభను రద్దు చేయడంతో ఈ ఎన్నికల్లో బరిలోకి దిగేందుకు సమయం సరిపోలేదని ఇప్పటికే పవన్ కల్యాణ్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో తాము బలంగా ఉన్న నియోజకవర్గాల్లో పోటీ చేసి సత్తా చాటుతామని ఆయన వెల్లడించారు. పవన్ ప్రకటించిన విధంగానే సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గాలకు సంబంధించిన కమిటీలను ఆయన గురువారం ప్రకటించారు. త్వరలోనే మరిన్ని లోక్‌సభ నియోజకవర్గాలకు కమిటీలను ప్రకటించేందుకు ఆయన కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, ఖమ్మం నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గం నుంచి 11 మంది ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులను, 32 మంది వర్కింగ్ కమిటీ సభ్యులను నియమించారు. త్వరలో మెదక్, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, చేవెళ్ల, భువనగిరి, వరంగల్, నిజామాబాద్, నల్లగొండతోపాటు ఇతర లోక్‌సభ నియోజకవర్గాలకు ఈ తరహాలోనే కమిటీలను ప్రకటించనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మార్చి మొదటి లేదా రెండవ వారంలో లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నందున ఆలోపు ఈ కమిటీలన్నీ తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో పర్యటించి పార్టీని బలోపేతం చేస్తాయి. ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాల నుంచి పోటీ చేయాలనుకునే అభ్యర్థులను గుర్తించి ఆ సమాచారాన్ని పార్టీ అధినాయకత్వానికి ఈ కమిటీలు తెలియజేస్తాయి. వీరంతా ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలను లక్ష్యంగా చేసుకుని విస్తృతంగా పర్యటిస్తారు.

ఏ పార్టీతో పొత్తు, అవగాహన లేకుండా లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగాలని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ నిర్ణయించినట్టు తెలుస్తోంది. అన్ని లోక్‌సభ నియోజకవర్గాలకు సంబంధించిన కమిటీలను పూర్తి చేశాక హైదరాబాద్‌లో కమిటీ సభ్యులతో విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సమావేశాల్లోనే ఆయన తెలంగాణలో జరిగే లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి పార్టీ యంత్రాంగానికి దిశా నిర్దేశం చేస్తారు. దీనికితోడు పవన్ కల్యాణ్‌కున్న సినీ గ్లామర్‌ను ఉపయోగించుకుని లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని ఆయన నిర్ణయించారు. లోక్‌సభ నియోజకవర్గాల్లో బలంగా ఉన్న ఆయా పార్టీల నేతలను గుర్తించి వారిని జనసేనలోకి ఆహ్వానించాలని కూడా భావిస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే ఆయా పార్టీల విధానాలు, తీసుకుంటున్న నిర్ణయాలతో విసుగుచెంది రాజకీయాలకు దూరంగా ఉంటున్న ముఖ్యులను గుర్తించి వారిని పార్టీలోకి తీసుకునేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన ఇప్పటికే తెలంగాణాకు చెందిన ముఖ్యనేతలకు దిశా నిర్దేశం చేసినట్టు చెబుతున్నారు. ఏ పార్టీతో సంబంధం లేకుండా ఆయా రంగాల్లో పేరు ప్రఖ్యాతులు పొందిన తటస్థులను కూడా పార్టీలోకి తీసుకునేవిధంగా వారితో సంప్రదింపులు జరపాలని నిర్ణయించినట్టు సమాచారం. మొత్తంగా వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో జనసేన కూడా పోటీకి దిగుతుండడంతో సమరం రసవత్తరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే తెరాస, కాంగ్రెస్, భాజపా, తెదేపా, వామపక్ష పార్టీలు ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్న తరుణంలో జనసేన కూడా సై అనడంతో ఈ ఎన్నికల్లో కీలకంగా మారనున్నాయి. 17 నియోజకవర్గాల్లో హైదరాబాద్ మినహా మిగతా 16 నియోజకవర్గాలను తమ ఖాతాలో వేసుకోవాలని కేసీఆర్ వ్యూహం రచిస్తున్న సంగతి తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన కాంగ్రెస్ కనీసం ఈ లోక్‌సభ ఎన్నికల్లోనైనా పూర్వ వైభవం చాటాలని ఆ దిశగా ముందుకు సాగాలని నిర్ణయించింది. భాజపా కూడా మెజారిటీ స్థానాలను కైవసం చేసుకునేందుకు పావులు కదుపుతోంది. ఏ పార్టీతో పొత్తు లేకున్నా లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగాలని తెదేపా ఇప్పటికే నిర్ణయించింది. ఖమ్మం, నల్లగొండ, మల్కాజ్‌గిరి, చేవెళ్ల నియోజకవర్గాల్లో తమ పార్టీ అభ్యర్థులను పోటీకి పెట్టాలని ఆ పార్టీ అధినాయకత్వం నిర్ణయించింది. ఈ మేరకు తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ బుధవారం ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ ముఖ్య నేతలతో సమావేశమై లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి సంబంధించి చర్చించారు. శాసనసభ ఎన్నికల్లో తెరాసను ఎదుర్కొనేందుకు సీపీఐ, తెలంగాణా జన సమితి, కాంగ్రెస్, తెదేపాలు ఏకమై ప్రజా కూటమిని ఏర్పాటు చేసి సీట్ల సర్దుబాటు చేసుకున్న విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా వెళ్లాలని కాంగ్రెస్ భావిస్తున్న సమయంలో మిగతా మూడు భాగస్వామ్య పార్టీలు సైతం వేర్వేరుగా పోటీకి సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. సీపీఐ తాము బలంగా ఉన్న మూడు, నాలుగు నియోజకవర్గాల్లో పోటీ చేసే అవకాశం కనిపిస్తుండగా, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరామ్ రాష్ట్రంలోని ఏడెనిమిది స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపాలని యోచిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. జనసేన రంగంలోకి దిగడంతో లోక్‌సభ ఎన్నికల్లో చతుర్ముఖ లేదా పంచముఖ పోటీ జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం

ఖమ్మం పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో సభ్యులుగా 11 మంది, వర్కింగ్ కమిటీ సభ్యులుగా 32 మందిని నియమించారు. ఎగ్జిక్యూటివ్ కమిటీలో సభ్యులుగా.. దుంపటి శ్రీనివాస్, వేముల కార్తీక, సత్యం రాజు, నరాల సత్యనారాయణ, మిరియాల జగన్, సాధిక్ అలీ, గౌస్, షేక్ రహీం, వెంకట విజయలక్ష్మీ, విల్సన్‌బాబు, నవరతన్ ఉన్నారు. వర్కింగ్ కమిటీ సభ్యులుగా.. రాకేష్ కోట, బడుగుల వీరబాబు, గుగులోతు మురళీ, గోపాలకృష్ణ, నాగేశ్వరరావు, శ్రావణ్, పఠాన్ ఖాన్, గుండ్ర భరత్, ఆచంట నాగస్వామి, శెట్టి సాయికుమార్, షేక్ ఖాజా మొయినుద్దీన్, మిరియాల శివాజీ, జైచంద్ర గుప్త, కట్టా రామకృష్ణ, మోరు శ్రీకాంత్, పసుపులేటి సంతోష్, బగ్గారపు శివకుమార్, లకావత్ రమేష్, తూము ఉమ, నరేష్, శివశంకర్, సైదులు, మార్గం సందీప్, బక్కి సునీల్, బుడగం సత్యనారాయణ, కాకటి దేవేందర్, సాధిక్, డేగల రామచంద్రరావు, యార్లగడ్డ శ్రీను, ఎస్, కె, రహీమ్, వి. రవికుమార్, ఇందుకూరి రాము ఉన్నారు.

సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం

సికింద్రాబాద్ పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో సభ్యులుగా మొత్తం 11 మంది, వర్కింగ్ కమిటీలో 32 మందిని నియమించారు. ఎగ్జిక్యూటివ్ కమిటీలో సభ్యులుగా.. రాధారం రాజలింగం, దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్ రాయ్, సనాది రమేష్, రాజ్యం, బిట్ల రమేష్, సురేష్‌రెడ్డి, అబిద్, ఆకుల సోమేశ్వరరావు, రేవంత్‌రెడ్డి, జి. సిమోన్ ప్రభాకర్ ఉన్నారు. వర్కింగ్ కమిటీలో సభ్యులుగా.. ఎస్. మాధవి, ఎ. భాస్కర్, కె. చంద్రమోహన్, ఎమ్. డి. అబ్దుల్ అహ్మద్, తోసాల మహేంద్ర, జి. అశోక్‌కుమార్, జి. సాయితేజ, జోసెఫ్ మెర్విన్, ఆర్. సత్యప్రసాద్, యర్రా శివకుమార్, టి. అనిల్, కె. రమేష్, ఎం. శివప్రసాద్, బి. విజయకుమార్, కె. సాయి భరత్, ఎస్. బాబురావు, జి. అజయ్‌కుమార్, కె. విజయ్, అనిగంటి నరేష్, ఎం. నాగరాజు, వి. అరవింద్‌కుమార్, ఎస్. నవీన్, పి. రామకృష్ణ, ఎ. నరేష్, ఫైసల్ అహ్మద్‌ఖాన్, సాయి కిషోర్, ఎం. మధుసూదన్, యు. శివనాథ్, ఉత్తమ్ రాజు, గోపాల్ నాయుడు, పి. వినోద్ ఉన్నారు.

మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం

మల్కాజ్‌గిరి పార్లమెంటరీ నియోజకవర్గంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా 11 మంది, వర్కింగ్ కమిటీ సభ్యులుగా 32 మంది సభ్యులుగా నియమించారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా.. వాకా వెంకట్, అచ్చుకంట్ల భాను ప్రసాద్, మండలి దయాకర్, డి. వెంకటాచారి, పి. వెంకటాచారి, ఎస్. కిరణ్‌కుమార్, మట్టా శ్రావణ్, నందగిరి సతీష్, దాచేపల్లి సంతోష్, బి. విశాల్ కుమార్, పి. ప్రసాద్ ఉన్నారు. వర్కింగ్ కమిటీ సభ్యులుగా.. కీర్తి, ఎం. నిహారిక నాయుడు, వంగరి సాయికుమార్, వి. అనిల్‌కుమార్, పి. శ్రీకాంత్, ఎస్. అచ్యుతరామయ్య, ఎస్. సురేంద్ర, టి. మోహన్‌కుమార్, ఎం. ఫణికృష్ణ ఎ. నరేంద్రనాథ్‌రెడ్డి, పి. విష్ణుసాయి, పి. సాయికిరణ్‌రెడ్డి, హరికృష్ణ రెడ్డి, జె. మధు, ఆర్. వాసుదేవరాజు, కొండా రాజు. కె.అభిషేక్‌రెడ్డి, ఎం. దుర్గానాగ హరీష్, అభిషేక్ శర్మ, టి. నాగరాజు, నీలం ప్రవీణ్‌రెడ్డి, ఎం. ప్రవీణ్‌కుమార్, రియాజ్ వలీ, డి. సత్యేంద్రకుమార్, సి.హెచ్. వంశీ, కె. సతీష్‌కుమార్, నందింపల్లి శ్రీనివాస్, సి.హెచ్. సంపత్, పవన్‌కళ్యాణ్, నాగరాజు ఉన్నారు.



ఏఐసీసీ కిసాన్ కాంగ్రెస్ జాయింట్ కోఆర్డినేటర్‌గా శ్రీకాంత్ దూలపుడి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఏఐసీసీ కిసాన్ కాంగ్రెస్ జాయింట్ కో ఆర్డినేటర్‌గా శ్రీకాంత్ దూలపుడిని కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు గురువారం ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాహుల్‌గాంధీకి, పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

పీసీసీ పదవికి ఎమ్మెల్యే రేగా రాజీనామా?

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పినపాక కాంగ్రెస్ ఎమ్మెల్యే రేగ కాంతారావు టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి పదవికి గురువారం రాజీ నామా చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడిగా వనమా వెంకటేశ్వరరావు నియామకానికి నిరసనగా తన పదవికి రాజీ నామా చేసినట్లు ఆయన తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి కావాలంటే.. పార్టీకి యువ నాయకత్వం అవసరమని ఆయన పేర్కొన్నారు. అయితే రాహుల్ ఆశయాలకు వ్యతిరేకంగా రాష్ట్ర పార్టీ నాయకత్వం పని చేస్తోందన్నారు. పార్టీ పదవికి రాజీనామా చేసినప్పటికి సామన్య కార్యకర్తగానే పని చేస్తానని, నన్ను గెలిపించిన పినపాక నియోజక అభివృద్ధికి కోసం పని చేస్తానని ఆయన తెలిపారు.

లోక్‌సభ ఎన్నికలకు బీజేపీ రోడ్ మ్యాప్

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర నేతలతో అమిత్‌షా



హైదరాబాద్, ఆంధ్రప్రభ : లోక్‌సభ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకు బీజేపీ జాతీయ అధ్యక్షులు అమిత్‌షా గురువారం అన్ని రాష్ట్రా లలోని బీజేపీ నేతలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి దశ, దిశను నిర్దేశించారు. ఫిబ్రవరి 11వ తేదీ నుంచి జాతీయ స్థాయిలో పార్టీ చేపట్టే సన్నాహక కార్యక్రమాలను, నేతలు చేయాల్సిన పనులను అమిత్‌షా స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులు లక్ష్మణ్‌తో పాటు పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి మంత్రి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు చింతా సాంబమూర్తి, జి. ప్రేమేందర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 2 వ తేదీ వరకు చేపట్టాల్సిన కార్యక్రమాలను రోజువారిగా వివరించారు.11న పార్టీ సిద్ధాంత కర్త పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి రోజున సమర్పణా దివస్‌ను నిర్వహించాలని, ఈ రోజు ప్రతి పోలింగ్ బూత్‌లో కనీసం ఇద్దరు కార్యకర్తలు రూ. 2, రూ. 5లు పార్టీకి ఆన్‌లైన్ ద్వారా కానీ, చెక్కు రూపంలో కానీ చెల్లించాలని కోరారు. 12 వ తేదీ నుంచి మార్చి 2 వ తేదీ వరకు మేరా పరివార్ బీజేపీ పరివార్ అనే నినాదంతో వెళ్ళి ప్రతి గ్రామంలో కనీసం 25 ఇళ్ళల్లో బీజేపీ జండాను ఎగుర వేయాలని సూచించారు. మోడీ ప్రవేశపెట్టిన పథకాల ద్వారా లబ్ధి పొందిన వారందరినీ ఈనెల 25 వ తేదీన కలవాలని, వారి ఇళ్ళల్లో కమల్ జ్యోతి పేరుతో జ్యోతిని వెలిగించాలని కోరారు. తెలంగాణకు కేంద్ర పథకాల ద్వారా సుమారు లక్షా 66 వేల మంది ఉన్నట్లు బీజేపీ నేతలు పేర్కొన్నారు. ఈ నెల 28 న సంఘటన్ సే సంవాద్ పేరుతో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించనున్నారు. ఈ ప్రసంగం అన్ని జిల్లా, మండల కేంద్రాలలోని పార్టీ శక్తి కేంద్రాల నేతలతో ఉంటుందన్నారు. ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్ పేరుతో మార్చి 2 వ తేదీన మండల, జిల్లా కేంద్రాలలో సుమారు లక్షా 20 వేల మందితో బైక్ ర్యాలీలను నిర్వహించాలని ఆదేశించారు. మోడీ వీడియో నిర్దేశన అనంతరం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ మీడియాతో మాట్లాడుతూ, లోక్‌సభ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలను గెలుచుకుంటామన్న ధీమాను వ్యక్తం చేశారు.

ఫిబ్రవరి 11 న మహబూబ్‌నగర్‌లో మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, చేవెళ్ళ లోక్‌సభ క్లస్టర్ల సమావేశం జరుగుతుందని, ఈ సమావేశానికి కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ రానున్నారని చెప్పారు. ఆ తర్వాత నిజామాబాద్‌లో లోక్‌సభ క్లస్టర్ల సమావేశం ఉంటుందని, ఈ సమావేశానికి అమిత్‌షా హాజరవుతారన్నారు. అమిత్‌షా రాష్ట్రా నికి ఎప్పుడు వస్తారనే విషయం ఈ నెలాఖరున ఖరారు కానుందన్నారు. ఈ నెల 14 వ తేదీన కరీంనగర్‌లో భారత్‌కీ మన్‌కీ బాత్, మోడీజీకే సాథ్ కార్యక్రమానికి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్ హాజరవుతారన్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలలో ఇప్పటికే 14 నియోజకవర్గాలలో పార్టీ సమావేశాలను పూర్తి చేసుకున్నామని చెప్పారు.



వరంగల్ నగరంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ పటేల్‌తో జపాన్ బృందం

కొత్త జిల్లాలకు డీసీసీ సారథులు

- సామాజిక కోణానికి ప్రాధాన్యం
- ముగ్గురు ఎమ్మెల్యేలు, ముగ్గురు మహిళలకు జిల్లా కమిటీ బాధ్యతలు
- పాత కమిటీలో ఐదుగురికే చోటు
- ఎస్సీ, ఎస్టీ, బ్రాహ్మణ, కమ్మ, ముస్లింలకు చెరో రెండు జిల్లాల బాధ్యతలు
- బీసీలకు-12, రెడ్డి-10, వెలమ సామాజిక వర్గానికి ఒకటి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఇప్పటి వరకు పాత జిల్లాలకే పార్టీ అధ్యక్షులు ఉండగా.. ఎట్టకేలకు కాంగ్రెస్ అధిష్టానం నూతన జిల్లాలకు కాంగ్రెస్ కమిటి అధ్యక్షులను ప్రకటించింది. 31 జిల్లాలతో పాటు గ్రేటర్ హైదరాబాద్, ఖమ్మం నగరాలకు అధ్యక్షులను నియమించగా.. ఖమ్మం సిటీకి అదనంగా వర్కింగ్ ప్రెసిడెంట్‌ను పార్టీ హై కమాండ్ నియమిస్తూ ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు గురువారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. డీసీసీ అధ్యక్షుల నియామకంలో సామాజిక కోణాన్ని పరిగనలోకి తీసుకున్నారు. బీసీ వర్గానికి చెందిన 12 మందికి డీసీసీ అధ్యక్షులుగా అవకాశం కల్పిస్తూ పెద్ద పీట వేశారు. ఇక రెండో స్థానంలో 10 జిల్లాలకు రెడ్డి సామాజిక వర్గానికి అవకాశం ఇచ్చారు. ఇకపోతే బ్రాహ్మణ వర్గానికి- 2, కమ్మ సామాజిక వర్గానికి - 2, ముస్లింలకు - 2, ఎస్సీలకు -2, ఎస్టీలకు - 2 , వెలమ సామాజిక వర్గంలో ఒకరికి డీసీసీ అధ్యక్షులుగా అవకాశం కల్పించారు. కాగా ఆయా జిల్లాలకు చెందిన సీనియర్లు మాత్రం తమ అనుకూల వర్గానికి డీసీసీ బాధ్యతలు అప్పగించుకున్నట్లుగా స్పష్టమవుతోంది.

ముగ్గురు ఎమ్మెల్యేలకు డీసీసీ బాధ్యతలు..

పార్టీ అధిష్టానం నియమించిన డీసీసీ కమిటిల్లో ముగ్గురు ఎమ్మెల్యేలకు కూడా బాధ్యతలు అప్పగించారు. ఆత్రం సక్కు (కొమురంభీం ఆసిఫాబాద్), వనమా వెంకటేశ్వరరావు (భద్రాద్రి కొత్తగూడెం), పైలట్ రోహిత్‌రెడ్డి (వికారాబాద్)కు నియమించారు.

పాత వారిలో ఐదుగురికి మళ్లీ ఛాన్స్..

పాత 10 జిల్లాలకు జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులుగా విధులు నిర్వహించిన వారిలో ఐదుగురికి మళ్లీ అవకాశం ఇచ్చారు. కటకం మృత్యుంజయ (కరీంనగర్), బూడిద బిక్షమయ్యగౌడ్ (యాదాద్రి- భువనగిరి), ఒబేదుల్లా కొత్వాల్ (మహబూబ్‌నగర్), అంజన్‌కుమార్ యాదవ్ (గ్రేటర్ హైదరాబాద్), నాయిని రాజేందర్‌రెడ్డి (వరంగల్ అర్బన్ అండ్ రూరల్)కి డీసీసీ బాధ్యతలు అప్పగించారు. అయితే ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి సునీతాలక్ష్మారెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ కు చెందిన మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, తాహెర్‌బిన్‌కు నూతన డీసీసీలో చోటు ఇవ్వలేదు. ఇక రంగారెడ్డికి డీసీసీగా ఉన్న క్యామ మల్లేశ్ కాంగ్రెస్‌ను వీడగా.. ఖమ్మం డీసీసీ అధ్యక్షుడు అయిత సత్యం ఇటీవలనే మృతి చెందారు.

ఎమ్మెల్యేల సతీమణులకు డీసీసీ బాధ్యతలు..

ఇద్దరు ఎమ్మెల్యేల సతీమణులకు కూడా డీసీసీ బాధ్యతలు అప్పగించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి సతీమణి నిర్మాలాగౌడ్‌కు సంగారెడ్డి డీసీసీ బాధ్యతలు అప్పగించారు. ఇకపోతే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సతీమణి గండ్ర జ్యోతికి భూపాలపల్లి డీసీసీగా, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు సతీమణి మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటి బాధ్యతలను పార్టీ అధిష్టానం అప్పగించింది.

వీరే డీసీసీ అధ్యక్షులు

1)	బార్గవ్ దేశ్‌పాండే	అదిలాబాద్
2)	కొక్కిరాల సురేఖ	మంచిర్యాల్
3)	రామారావు పటేల్	నిర్మల్
4)	అత్రం సక్కు	కొమ్రంబీమ్ అసిఫాబాద్
5)	కటకం మృత్యంజయ్	కరీంగనర్
6)	అడ్లూరి లక్ష్మణ్‌కుమార్	జగిత్యాల
7)	ఈర్ల కొమురయ్య	పెద్దపల్లి
8)	ఎన్. సత్యనారాయణగౌడ్	రాజన్న సిరిసిల్ల
9)	మానాల మోహన్‌రెడ్డి	నిజామాబాద్
10)	కేశ వేణు	నిజామాబాద్ పట్టణం
11)	కెలాష్ శ్రీనివాస్‌రావు	కామారెడ్డి
12)	నాయిని రాజేందర్‌రెడ్డి	వరంగల్ అర్బర్ అండ్ రూరల్
13)	కేదారి శ్రీనివాసరావు	వరంగల్ సిటి
14)	గండ్ర జ్యోతి -	భూపాలపల్లి
15)	జంగా రాఘువరెడ్డి	జనగామ
16)	నిర్మాలాగౌడ్	- సంగారెడ్డి
17)	తిరుపతిరెడ్డి	మెదక్
18)	తూంకుంట నర్సారెడ్డి	సిద్దిపేట
19)	పి. రోహిత్‌రెడ్డి	వికారాబాద్
20)	కూన శ్రీశైలంగౌడ్	మేడ్చల్- మల్కాజ్‌గిరి
21)	చల్లా నర్సింహారెడ్డి	రంగారెడ్డి
22)	ఒబేదుల్లా కొత్వాల్	మహబూబ్‌నగర్
23)	శంకర్ ప్రసాద్	వనపర్తి
24)	పటేల్ ప్రభాకర్‌రెడ్డి	జోగులాంబ గద్వాల్
25)	సహెచ్ వంశీ కృష్ణ	నాగర్ కర్నూల్
26)	చెవిటి వెంకన్న యాదవ్	సూర్యాపేట
27)	బూడిద బిక్షమయ్యగౌడ్	యాదాద్రి- భువనగిరి
28)	జె. భరత్ చంద్రారెడ్డి	మహబూబాబాద్
29)	శంకర్‌నాయక్	నల్లగొండ
30)	వనమా వెంకటేశ్వర్‌రావు	భద్రాద్రి- కొత్తగూడెం
31)	పువ్వాడ దుర్గా ప్రసాద్	ఖమ్మం

నగర కాంగ్రెస్ అధ్యక్షులు

1) జావేద్ - ఖమ్మం సిటి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్ దీపక్ చౌదరీ
2) ఎం. అంజన్‌కుమార్ యాదవ్ - గ్రేటర్ హైదరాబాద్

సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్
నబ్రూయాత్ సత్యమప్రియం, ప్రియంచ నాన్యతం బ్రూయాత్
ఆంధ్రప్రభ
శుక్రవారం 8 ఫిబ్రవరి 2019

లింగ వివక్ష ఎక్కడా ఉండకూడదు


కేరళలో శబరిమల ఆలయాన్ని సందర్శించేందుకు అన్ని వయసుల మహిళలనూ అనుమతిస్తామంటూ ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు సుప్రీంకోర్టుకు తెలియజేసినందువల్ల ఈ వివాదానికి ఇంతటితో తెరపడాలి. ఆలయాల ప్రవేశంలో లింగ వివక్ష ఉండరాదన్న అంశంపై మహిళా సంఘాలు పోరాడి విజయం సాధిం చాయి. అన్ని వయసుల మహిళలను శబరిమల ఆలయంలో ప్రవేశం కల్పించాలని గత సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు ఆదేశించింది. దానిపై మహిళా సంఘాలు ఆగ్రహాన్ని వ్యక్తం చేయడమే కాకుండా, ఆందోళనలు నిర్వహించాయి. కేరళలోనే కాకుండా, ఢిల్లీ, తదితర ప్రధాన నగరాల్లో ప్రగతిశీల మహిళా సంఘాలు ప్రదర్శనలూ, ర్యాలీలు నిర్వహించాయి. శబరిమల ఆలయంలో పది నుంచి ఏభై ఏళ్ళ లోపు మహిళల ప్రవేశం నిషేధం ఎంతో కాలంగా అమలులో ఉంది. అయితే, ఎవరూ పట్టించుకోలేదు. భూమాత బ్రిగడ్ అనేసంస్థతరపున లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతున్న తృప్తిదేశాయ్ మహారాష్ట్రలోని హాజీ అలీ మసీదులోనూ, శనిసింగణాపూర్, నాసిక్ త్రయింబకేశ్వరంలోనూ మహిళల ప్రవేశం కోసం పోరాడి చివరికి విజయం సాధించారు. ఆమె ప్రభావంతో కేరళలో కూడా మహిళలు శబరి మల ఆలయంలో ప్రవేశం కోసం పట్టుపట్టారు. నిజానికి ఇది ఆచారాలు, సంప్రదాయాలకు సంబంధించిన అంశం. దురదృష్టవశాత్తు కేరళలో అధికారంలో ఉన్న మార్క్సిస్టు ఫ్రంట్ ప్రభుత్వమే ఇలాంటి ఉద్యమాలను ప్రోత్సహిస్తోందన్న అనుమానాన్ని పరివార్ సంస్థలు ప్రజల్లో రేకెత్తించాయి. శబరిమల ఆలయం పవిత్రతను కాపాడాలంటూ ఈ సంస్థలు ఆందోళనలను నిర్వహించడం, అవి హింసకు దారితీయడంతో ప్రభుత్వం శాంతిభద్రతల అంశంగా పరిగణిం చింది. మత పరమైన, సంప్రదాయాలు, ఆచారాల పరమైన అంశాలలో రాజకీయ నాయకులు జోక్యం చేసుకోవడం వల్లనే చినికి చినికి గాలివాన చందంగా పరిస్థితులు దారి తప్పు తున్నాయి. కేరళలో సనాతన సంప్రదాయాన్ని పాటించేవారు అన్ని మతాల్లోనూ ఉన్నారు. అన్ని మతాల్లోనూ సంప్రదాయాలూ, ఆచారాలు శతాబ్దాలుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని ఉల్లంఘించడానికి మనమెవరమన్న వీరి వాదం తార్కికంగా ఉన్నప్పటికీ, ఆధునిక సమాజంలో ఇలాంటి సంప్రదాయాలు చెల్లవని లౌకిక వాదులు వాదిస్తున్నారు. ఇరువర్గాల ప్రతినిధులను కూర్చోబెట్టి రాజీ కుదిర్చే ప్రయత్నం జరగలేదు. కేరళ ప్రభుత్వమే ఈ ఆందోళనలను ప్రోత్సహిస్తోందని ప్రత్యర్థి వర్గంవారు అంటున్నారు. ఎన్నికల్లో ప్రయోజనం పొందడానికే పరివార్ అనుకూల వర్గాలు దీనిపై ఆందోళన సాగిస్తున్నాయని వామపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే, సనాతన మత సంప్రదాయాలకు శతాబ్దాలుగా నెలవుగా ఉన్న కేరళలో లౌకిక వ్యవస్థ చెక్కు చెదరకపోవడానికి కారణం మాజీ ముఖ్యమంత్రి, మార్క్సిస్టు నాయకుడు నంబూద్రిపాద్, ఎకె గోపాలన్ వంటి మేధావులే కారణం. శబరిమలలో సంక్రాంతి నాడు కనిపించే మకర జ్యోతి విషయంలో కూడా ట్రావెన్‌కోర్ దేవస్థానం వాస్తవ పరిస్థితిని సుప్రీంకోర్టుకు తెలియజేసింది. మకర జ్యోతి మీద వాస్తవాలను దేవస్థానం వారు తెలియజేసిన తర్వాత శబరిమల సందర్శించే భక్తుల సంఖ్య తగ్గలేదు, సరికదా మరింత పెరిగింది. అందువల్ల ఇప్పుడు మహిళలను ఆలయంలోకి అనుమతించడం వల్ల అపవిత్రమై పోతుందన్నదీ అనుమానమే. ఆలయాల్లో శుచి, శుభ్రత పాటించాలన్న నియమాల గురించి పురుషుల కన్నా మహిళలకు ఎక్కువ స్పృహ ఉంది.

ఏయే రోజులలో మహిళలు ఆలయాన్ని సందర్శిస్తే అపవిత్రం అవుతుందని అనుమానిస్తున్నారో ఆయా రోజులలో మహిళలే స్వచ్ఛందంగా ఆలయాలకు వెళ్ళనే వెళ్ళరు. తిరుమలతో సహా ప్రసిద్ధ ఆలయాలను ఆ నియమాలకు లోబడే మహిళలు సందర్శిస్తారు. దేవుళ్ళకు మొక్కులు తీర్చడంలో, పర్వదినాల్లో ఉపవాసాలు, జాగరణలు పాటించడంలో ఆడవారు ఎక్కువ నిజాయితీతో నియమాలనూ, ఆచారాలను పాటిస్తారు.అపచారం చేస్తే బెడిసి కొడుతుందేమోనన్న బెదురు మహిళల్లోనే ఎక్కువ ఉంది.

చరిత్రలో ఈరోజు

విద్యా దార్శనికుడు!

దేశమే నా ఇల్లు, దేశ ప్రజలు నా కుటుంబమని ఎలుగెత్తి చాటిన భారతదేశ మూడవ రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఫిబ్రవరి, 8, 1897న నేటి తెలంగాణాలోని హైదరాబాద్‌లో జన్మించారు. జాకీర్ కుటుంబం తరువాత యూపీలోని ఫరూఖాబాద్ జిల్లాకు వలస వెళ్లింది. ఇటావాలో ఇస్లామియా స్కూళ్లో విద్యాభ్యాసం చేసిన జాకీర్ ఎమ్ఎ చదువుతున్నప్పుడు ఖిలాఫత్ ఉద్యమంలో పాల్గొనడానికి కాలేజీ చదువులకు స్వస్తి



చెప్పారు. 1920లో కొంతమంది విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఆలీఘర్‌లో నేషనల్ ముస్లిం యూనివర్శిటీ స్థాపించారు. బెర్లిన్‌లో తత్వశాస్త్రంలో పీహెచ్‌డీ చేస్తూ గాలిబ్ జీవితగాథ, కవితా సంగ్రహాలను క్రోడీకరించారు. స్వాతంత్ర్యోద్యంలో పాల్గొంటూ, మౌలిక విద్యా ప్రచారానికి తన జీవితం అంకితం చేశారు. వ్యక్తిగత సంపదను విద్యావ్యాప్తికి ధారపోసిన దార్శనికుడు డాక్టర్ జాకీర్ హుస్సేన్. 1937లోనే జాతీయ విజ్ఞాన విధానాన్ని రూపొందించిన జాకీర్.. పని ఆధారిత విద్యకు ప్రాధాన్యత ఇచ్చారు. ఉపాధి కల్పించే విధంగా విద్యా విధానం ఉండాలని బోధించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆలీఘర్ ముస్లిం యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్‌గా సేవలందించారు. 1956లో రాజ్యసభకి నామినేట్ అయిన జాకీర్ హుస్సేన్, 1957లో బీహార్ గవర్నర్‌గా వెళ్లారు. 1967లో భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. మే, 13, 1967న భారత రాష్ట్రపతి పదవి అలంకరించారు. అతి తక్కువ కాలం రాష్ట్రపతి పదవిలో ఉన్న జాకీర్ హుస్సేన్ 1969, మే 3వ తేదీన మృతి చెందారు. రాష్ట్రపతి పదవిలో ఉండగా మృతి చెందిన తొలి నేత కూడా జాకీర్ హుస్సేన్ కావడం విశేషం. ఆయన జీవిత కాలంలోనే అంటే 1963లో కేంద్ర ప్రభుత్వం దేశంలో అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నతో సముచితంగా సత్కరించింది. ఆధునిక భారతదేశ నిర్మాణం విద్యతోనే సాధ్యమవుతుందన్న గొప్ప స్వాప్నికుడు డాక్టర్ జాకీర్ హుస్సేన్. దేశ పౌరులు విద్యావంతులు కావడం ద్వారానే స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశాభివృద్ధిలో విద్యనే ఇరుసుగా పని చేస్తుందని విశిష్ట విద్యావేత్త జాకీర్ హుస్సేన్.

నగరాన్ని ముంచేసింది!


ఆస్ట్రేలియాలో రెండో అతి పెద్ద నగరం మెల్‌బోర్న్‌ను దుమ్ము, ధూళి తుపాను ముంచేసింది. 8, ఫిబ్రవరి, 1983న మెల్‌బోర్న్ వాసులకు పట్ట పగలే చీకటి అయింది. ఆవాళ మంగళవారం.. ఉదయం విక్టోరియా ప్రాంతం వెంబడి అత్యంత పొడిగా ఉన్న చలిగాలుల ప్రభంజనం మొదలైంది. ఆ గాలులు నేలపై ఉన్న ధూళీ దుమ్మును



పోగేశాయి. పదకొండు గంటల సమయానికి ఆకాశంలో పెద్ద ధూళి మేఘాలు తయారయ్యాయి. ఇవి మెల్‌బోర్న్ వైపుగా ప్రయాణించడం మొదలు పెట్టాయి. దీంతో మెల్‌బోర్న్‌లో మధ్యాహ్నం 2.35 నిమిషాలకు ఉష్ణోగ్రతలు 43.2 సెల్సియస్ డిగ్రీలకు అమాంతంగా పెరిగిపోయాయి. ఫిబ్రవరి నెలలో అదే అత్యంత అధిక ఉష్ణోగ్రత. ఆ తరువాత అత్యంత నాటకీయ ఫక్కీలో ఒక అతిపెద్ద ఎర్రటి మేఘం మెల్‌బోర్న్ నగరాన్ని కమ్మేసింది. సరిగ్గా మూడు గంటల సమయానికి నగరాన్ని ధూళి, దుమ్ము తుపాను నగరాన్ని తాకింది. వెంటనే ఉష్ణోగ్రతలు కూడా అమాంతంగా పడిపోయాయి. పెనుగాలులకు చెట్లు కూకటి వేళ్లతో సహా కూలిపోయాయి. ఇళ్లు గాల్లోకి ఎగిరాయి. వంద మీటర్ల ఆవల ఏముందో తెలీకుండా పోయింది. ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్తంభించి పోయింది. ఇది ఇంతవరకే అనుకుంటే.. సాయంత్రం నాలుగింటికి పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. గాలుల వేగం తగ్గిన తరువాత అసలు నరకం మొదలైంది. 320 మీటర్ల ఎత్తున్న ధూళి మేఘం మెల్‌బోర్న్ నగరాన్ని కమ్మేసింది. విక్టోరియ వంటి ప్రాంతాల్లో ఈ మేఘం వేల మీటర్ల ఎత్తున్నట్లు గుర్తించారు. ఈ ధూళి మేఘం మెల్బ్‌బోర్న్ నగరంపై దాదాపు వెయ్యి టన్నుల దుమ్మును కుమ్మరించింది. పగలు కాస్తా కటిక చీకటిగా మారిపోయింది. ధూళి తుపాను సృష్టించిన విధ్వంసం నుంచి కోలుకోవడానికి మెల్‌బోర్న్ నగరానికి పది సంవత్సరాలు పట్టింది. వేల కోట్ల రూపాయలు వ్యయం చేశారు. మరో వారం తరువాత ఇలాంటి తుపాను కారణంగానే తీవ్రమైన ప్రాణ, ఆస్థి నష్టం జరిగింది.

సాహితీ జ్యోతిష్కుడు!


కథలు, నవలల్లో రాసేవి జరుగుతాయా, ఛస్తాయా? అని అనుకుంటాం. ఎవరైనా జరిగేవాటినే నవలలుగా రాస్తే ఎలా ఉంటుంది? అనేక శాస్త్రీయ ఆవిష్కరణలను తన నవలల ద్వారా ఊహించిన ప్రపంచ తొలి సైన్స్ ఫిక్షన్ రచయిత జూల్స్ వెర్న్ 8, ఫిబ్రవరి, 1828న జన్మించారు.



ఫ్రాన్స్‌లోని నాంటెస్ తీరంలో జన్మించిన వెర్న్ తండ్రి బాటలో న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించారు. అయితే ఆ వృత్తిపై వెగటుతో మ్యాగజైన్లకు, నాటకాలకు రాయడానికి రచయితగా అవతారమెత్తారు. సైన్సు అంతగా అభివృద్ధి చెందని ఆ రోజుల్లోనే ఎన్నో అనూహ్యమైన సైన్స్ ఫిక్షన్ నవలలు రచించారు. భూ గర్భంలోకి ప్రయాణం, ట్వంటీ థౌజెండ్స్ లీగ్స్ అండర్ సీ, ఎనభై రోజుల్లో భూ ప్రయాణం వంటి నవలలు ఆ తరువాత రానున్న కాలంలోని శాస్త్రీయ ఆవిష్కరణలకు సాహితీ జోస్యంలా పనిచేశాయి. సాహిత్యంలోనే సబ్ మెరైన్ సృష్టించిన జూల్స్ వెర్న్ మరెన్నో శాస్త్రీయ ఆవిష్కరణలను ఊహించారు. జూల్స్ వెర్న్ నవలలు ప్రపంచవ్యాప్తంగా అనేక భాషల్లోకి అనువాదమయ్యాయి. విలియమ్ షేక్‌స్పియర్ తరువాత ప్రపంచ సాహిత్యంలో అత్యధిక భాషల్లో జూల్స్ వెర్న్ నవలలు అనువాదం కావడం విశేషం.

వికెట్ల బెండు తీశాడు..

టీమిండియాకి ఎంత గొప్పదనం, ఎంత చరిత్ర ఉందో అంతే గొప్పదనం, చరిత్ర కపిల్ ఆటకున్నాయి. 16, అక్టోబర్, 1978న ఫైసలాబాద్‌లో ఇండియా వర్సెస్ పాకిస్తాన్ టెస్ట్ మ్యాచ్‌లో అరంగేట్రం చేసిన కపిల్‌దేవ్ తరువాత వెనక్కి తిరిగి చూసుకోలేదు. మూడు ఫోర్లు, ఆరు వికెట్లుగా మిగిలిన క్రికెట్ జీవితం గడిచి పోయింది. 28వ యేటనే మూడు వందల టెస్ట్ మ్యాచ్ వికెట్లు తీసిన ఘనత కూడా కపిల్‌దేవ్‌దే. 1994లో రిచర్డ్ హార్డీల పేరు మీద ఉన్న 431 టెస్ట్ వికెట్ల రికార్డును 30, జనవరిన సమయం చేశారు. సరిగ్గా చరిత్రలో ఈ రోజున అంటే 8, ఫిబ్రవరి, 1994న టెస్ట్ క్రికెట్‌లో 432 వికెట్లు తీసిన ప్రపంచ రికార్డును తన పేరు మీద నమోదు చేసుకున్నారు. 6, జనవరి, 1959న జన్మించిన కపిల్‌దేవ్



1983లో భారత్‌కి క్రికెట్ వరల్డ్ కప్ అందించారు. టెస్ట్ మ్యాచుల్లో కపిల్‌దేవ్ తీసిన వికెట్ల రికార్డు రెండు వేల సంవత్సరం వరకు ఆయన పేరుమీదనే కొనసాగడం విశేషం. టెస్ట్ మ్యాచుల్లో నాలుగు వందలకు పైగా వికెట్లు తీసిన, అయిదు వేల పరుగులు చేసిన ఒకే ఒక క్రికెటర్‌గా చరిత్ర సృష్టించారు. చండీగఢ్‌లో కలప వ్యాపారి రామ్‌లాల్ నిఖంజ్, రాజ్ కుమారి దంపతులకు జన్మించిన కపిల్ కుటుంబం దేశ విభజన తరువాత పాకిస్థాన్ నుంచి చండీగఢ్‌కు వలస వచ్చారు. సునీల్ గవాస్కర్‌కి విశ్రాంతి ఇవ్వడంతో శ్రీలంక టూర్‌కి టీమిండియా కెప్టెన్‌గా కపిల్ వ్యవహరించారు. ఆ తరువాత వెస్టిండీస్ టూర్ నుంచి పూర్తికాలపు కెప్టెన్‌గా కపిల్ బాధ్యతలు నిర్వహించారు. ఆనాటి వెస్టిండీస్ టూర్‌తో భారతీయ క్రికెటర్లలో విశ్వాసం పెరిగింది. దీంతో 1983లో జరిగిన వరల్డ్ క్రికెట్ కప్ పోటీల్లో వెస్టిండీస్‌పై భారత ఆటగాళ్లు చెలరేగి ఆడారు. దేశానికి తొలిసారి ప్రపంచ కప్ తీసుకొచ్చారు.

లెఫ్ట్ పోరు.. మమత హైజాక్!

పశ్చిమ బెంగాల్ రాజకీయ రంగ స్థలం మీద పావులు కదుపుతున్న తీరు బహు ఆసక్తికరం. ప్రస్తుతం అక్కడ రాజకీయ సునామీకి కారణమైన శారదా చిట్ ఫండ్ స్కామ్‌ని మొదటగా బయట పెట్టింది మార్క్సిస్టు నాయకులు. దాన్ని అందుకున్నది కమలనాథులు... ఇప్పుడు ఎదురు పోరాటం చేస్తున్నది ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. ఈ త్రికోణపు రాజకీయ నాటకంలో మరి మార్క్సిస్టు పార్టీ ఎక్కడ? ఇదొక విచిత్రమైతే, మార్క్సిస్టు పార్టీ పరిస్థితి మరీ విచిత్రం.!

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పోరాటాలకు ట్రేడ్ మార్క్‌గా ముద్రపడిన వామపక్షాలు ఇంత దయనీయ స్థితిలో ఎన్నడూలేవు. ముఖ్యంగా వామపక్షాల కంచు కోట అయిన పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుతం సంభవిస్తున్న పరిణామాలు పరిశీలిస్తే వామపక్షాలు ఎక్కడున్నాయనే ప్రశ్న తలెత్తుతుంది. బెంగాల్‌లో మూడు దశాబ్దాలు పైగా నిరాఘాటంగా అధికారంలో కొనసాగిన మార్క్సిస్టు పార్టీ ఫ్రంట్ జాడ ఎక్కడా కనిపించడం లేదు. ఆ ఫ్రంట్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఒకసారి బీజేపీతోనూ, మరోసారి మావోయిస్టులతోనూ లోపాయికారీ ఒప్పం దాలు చేసుకున్న తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వామపక్షాల ఆందోళనా కార్యక్రమాలను హైజాక్ చేసినట్టుగా కనిపిస్తోంది. రాష్ట్రంలో అడుగు పెట్టడానికి వీలులేని రీతిలో బీజేపీని తెరవెనుకకు నెట్టింది వామపక్షాలే. బెంగాల్‌లో మితవాద పార్టీలు మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా ఎంతో పేరున్న పారిశ్రామిక, కార్పొరేట్ దిగ్గజాలు కూడా బెంగాల్‌లో పరిశ్రమలు, వాణిజ్య సంస్థలను నెలకొల్పేందుకు వెనకాడేవారు.

వామపక్షాల కూటమికి ఇప్పటికీ నేతృత్వం వహిస్తున్న మార్క్సిస్టు పార్టీకి ఉన్న బలం అంతా బెంగాల్ లోనే., దేశంలో తొలి కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిన కేరళలో వామపక్షాలకు బలమున్నా, నిరాఘాటంగా ఏనాడూ అధికారంలో లేవు, అక్కడి సాంప్రదాయం ప్రకారం కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజాస్వామ్య కూటమి, వామపక్ష కూటములు వంతుల వారీగా అధికారంలోకి రావడం పరిపాటి. ప్రస్తు తం వామపక్ష కూటమి అధికారంలో ఉంది. త్రిపురలో కూడా మూడు దశాబ్దాలు పైగా మార్క్సిస్టు ఫ్రంట్ ప్రభుత్వం నృపేన్ చక్రవర్తి, మాణిక్ సర్కార్ నేతృత్వాల్లో కొనసాగింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో మార్క్సిస్టు ఫ్రంట్‌ను గద్దె దించిన బీజేపీ తదుపరి లక్ష్యంగా బెంగాల్‌ని ఎంచుకుంది. బీజేపీని నిలువరించడానికి మార్క్సిస్టులు సంసిద్ధం కావల్సి ఉండగా, ఆ అవకాశాన్ని మమతా బెనర్జీ చేజిక్కించుకున్నారు. బీజేపీ నేతృత్వంలోని కూటమిలో గతంలో భాగస్వామి అయిన మమతా బెనర్జీ ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీపై వ్యక్తిగత వైరం కారణంగానే కేంద్రంపై పోరాటం సాగిస్తున్నారు. నిజానికి ఆమెకు సిద్ధాంతాల పట్టింపులు లేవు. తన నాయ కత్వంలో తృణమూల్ కాంగ్రెస్ అధికారంలో కొనసాగడమే ఆమెకు కావల్సింది. ఆ పార్టీలో ద్వితీయ శ్రేణి నాయకులెవరూ పెద్దగా ప్రాచుర్యం ఉన్నవారు కారు. సాధారణంగా ప్రాంతీయ పార్టీలలో కనిపించేధోరణి తృణమూల్ కాంగ్రెస్ లోనూ ప్రస్ఫుట మవుతోంది.

మార్క్సిస్టు పార్టీ వాణి వినిపించకపోవడానికి, ఆ పార్టీ శ్రేణుల్లో స్తబ్దత ఏర్పడటానికి రాష్ట్రంలో పార్టీని ఏకతాటిపై నడిపించే ధీటైన నాయకులు లేకపోవడమే, మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య అధికారంలో కొనసాగినప్పుడు చేసిన ప్రయో గాలు పార్టీని ప్రజలకు దూరం చేశాయన్న వాదన ఉంది.

కిషాన్‌గంజ్: బీహార్‌లోని కిషాన్‌గంజ్ జిల్లాలో దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది. తండ్రి కళ్ల ముందే కూతురిపై సామూహిక అత్యాచారం జరిగింది. తండ్రిని చెట్టుకు కట్టేసిన దుండగులు ఈ దారుణానికి పాల్పడ్డారు. మంచినీళ్లు కావాలంటూ తలుపుకొట్టిన దుండగులు ఇంట్లోకి బల వంతంగా ప్రవేశించారు. అనంతరం కూతురు, ఆమె తండ్రిని బలవంతంగా బయటకు ఈడ్చుకెళ్లారు. గ్రామ శివార్లలోకి తీసుకెళ్లారు. తండ్రిని బాగా కొట్టారు. అనంతరం అతడిని చెట్టుకు కట్టేసి కూతురిపై అత్యాచారానికి పాల్పడ్డారని సీనియర్ పోలీసు అధికారి అశిష్ కుమార్ వెల్లడించారు. ఈ ఘటన ఫిబ్రవరి 4న జరిగింది. తండ్రిని తీవ్రంగా కొట్టి గాయ పర్చారు. మొత్తం ఆరుగురు నిందితులు కలిసి ఈ దారు ణాని కి పాల్పడ్డారు. నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశాం. ఒకరిని అదుపు లోకి తీసుకున్నాం. మిగతావారి కోసం గాలిస్తున్నామని వెల్లడించారు. ఈ సమస్యను స్థానిక పం చాయితీ ఒప్పం దం ద్వారా పరిష్కరించుకోవాలని తండ్రికూతుళ్లను స్థానికులు ప్రభా వితం చేశారు. కానీ ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చిందని అధికారి తెలిపారు. కేసుపై దర్యాప్తు ప్రారంభించామని, నిందితుల కోసం గాలిస్తున్నామని ఆయన వెల్లడించారు.

ఇది పెళ్లిళ్ల మాసం!

(మొదటిపేజీ తరువాయి)

చాలామంది ఇళ్ళదగ్గరే లేదా కాలనీ, బస్తీల్లోని సామాజిక భవనాల్లో పెళ్ళిళ్ళు నిర్వహించుకునేందుకు సిద్ధమవుతున్నారు. పాఠశాలలు, ఖాళీస్థలాలపై ఆధారపడుతున్నారు. ఇక మరికొందరు ఆలయాల్లో వివాహాలు జరిపేందుకు సిద్ధమవుతున్నారు.

పురోహితులకు డిమాండ్

ఫిబ్రవరిలో పెళ్ళిళ్లు, ఒడుగు, ఉపనయనాలు, గృహప్రవేశాలు ఉండడంతో పురోహితులకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ఒక పురోహితుడు ఒకేరోజు రెండు,మూడు పెళ్ళిళ్లు చేయాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ఇక క్యాటరింగ్ ఏజెన్సీలకూ డిమాండ్ పెరిగింది. సన్నాయి మేళాలు, భాజాభజంత్రీలు, డిజెలకు గిరాకీ అదిరిపోయేలా ఉంది. పెళ్ళిపందిరి, వంట సామాగ్రి, విద్యుత్ దీపాలు, కల్యాణమండపాల అలంకరణ తదితర కాంట్రాక్టర్లకు చేతినిండా పని దొరకనుంది.

మేనకాతో మినీ అంగన్‌వాడీల భేటీ

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : మినీ అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తానని, త్వరలోనే తీపి కబురు వింటారని కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి మేనకా గాంధీ హామీ ఇచ్చారు. తెలంగాణాలోని వివిధ ప్రాంతాలకు చెందిన మినీ అంగన్‌వాడీల వర్కర్లు కేంద్ర మంత్రిని కలిసి తమ ఇబ్బందులను వివరించారు. అంగన్‌వాడీ టీచర్లతో సమానంగా తమకు వేతనాలు, సెలవులు ఇవ్వాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్లతో సమానంగా పని చేస్తున్నా, జీతాల దగ్గరకు వచ్చేసరికి తమ కు తీవ్ర అన్యాయం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ టీచర్లకు నెలకు రూ. 10,500 జీతం ఇస్తుంటే, తమకు మాత్రం ఆయాలతో సమానంగా రూ. 6 వేల రూపాయలు ఇస్తున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తమకు కూడా 15 రోజుల పాటు ఎండా కాలం సెలవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలపై మేనకా గాంధీ సానుకూలంగా స్పందించా రని తెలంగాణా రాష్ట్ర మినీ అంగన్‌వాడీ టీచర్ల సంఘం అధ్యక్షురాలు వరలక్ష్మి మీడియాకు వెల్లడించారు.

వరంగల్ ఆర్డీఓ ఆఫీసు ఆస్తులు జప్తు

హన్మకొండ, ప్రభన్యూస్ : వరంగల్ జిల్లా, జఫర్‌గడ్ మండలానికి చెందిన వెంకట్ రెడ్డి అనే రైతు ఫిర్యాదు మేరకు వరంగల్ అర్బన్ ఆర్డీఓ కార్యాలయ చరాస్తులను జప్తు చేయాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు నజరత్ సిబ్బంది వరంగల్ ఆర్డీవో కార్యాలయ చరాస్తులను జప్తు చేయడానికి గురువారం ఆర్డీఓ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకున్నారు. 2018 మార్చి నెలలో వరంగల్ రెండవ సీనియర్ సివిల్ జడ్జి సత్యనారాయణ ఇచ్చిన ఆదేశాలను అమలు పరిచేందుకు న్యాయస్థాన సిబ్బంది అధికారులకు వారెంట్స్ అందించి ఆస్తులను జప్తు చేస్తామని హెచ్చరించారు. వాస్తవానికి జఫర్‌గడ్ మండలంలోని వెంకట్ రెడ్డి అనే రైతు 2001వ సంవత్సరంలో స్థానికంగా ప్రజా అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఎస్సారెస్పీ రిజర్వాయర్‌కు తన స్థలాన్ని భూ సేకరణ అధికారికి అధికారికంగా స్వాధీనం చేశారు. భూ సేకరణ అధికారులు గ్రామంలోని అందరికి నష్టపరిహారం చెల్లించి కొంత మంది రైతులకు నష్ట పరిహారం చెల్లించడంతో విఫలమయ్యారు. సుమారు 10 సంవత్సరాలు అధికారుల చుట్టు తిరిగిన రైతు 2011లోవరంగల్ రెండవ సీనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. 2017లో బాధితుడికి 27 లక్షల 75 వేల 164 రూపాయలు చెల్లించాలని తీర్పునిచ్చారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా సదరు మొత్తాన్ని బాధిత రైతులకు చెల్లించలేకపోయారు. అనంతరం భూ నిర్వాసితులు డబ్బులు చెల్లించని కారణంగా కోర్టు ధిక్కరణ నేరంగా పరిగణించి తిరిగి న్యాయస్థానంలో ఎగ్జిక్యూటీవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఆర్డీఓ కార్యాలయంలోని చరాస్తులను జప్తు చేయాలని ఆదేశాలను జారీ చేశారు. అందులో పేర్కొన్న ఆస్తుల వివరాలు... ఈ క్రింది విధంగా ఉన్నాయి...బొలేర వాహనం ఏపి 36ఏఏ 6034, 250 కుర్చిలు, అల్మారాలు, 20 కంప్యూటర్లు, ప్రింటర్లు, 20 స్టీల్ అల్మారాలు పైన పేర్కొన్న ఆస్తులను జప్తు చేయడానికి న్యాయశాక సిబ్బంది ఉపక్రమించడంతో సమాచారం అందుకన్న వరంగల్ అర్బన్ కలెక్టర్ బాధితులతో సంప్రదింపులు జరిపి వారం రోజుల్లోగా సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమనిగింది.


కేసులు ఎత్తివేయాలంటూ ఒకరి ఆత్మహత్య

స్టేషన్‌ఘనపూర్, ప్రభన్యూస్ : తనపై కేసులు ఎత్తివేయాలని లేకుంటే ఆత్మహత్య చేసుకుంటానని పోలీసులను బెదిరించిన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జనగామ జిల్లా, చిల్పూరు మండలం వెంకటాద్రి పేట గ్రామంలో గురువారం జరిగింది. శివరాత్రి బాలరాజు(36) తన మొదటి భార్య అనిత గతంలో ఆత్మ హత్య చేసుకుంది. రెండవ భార్య రజిత కుమారుడు నిరంజన్‌లు కూడా బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈక్రమంలో బాలరాజు ఆరునెలలు జైలుశిక్ష అనుభవించి జనవరి 31న స్వగ్రామానికి తిరిగి వచ్చారు. అటు భార్య, కుమారుడు లేక ఇటు ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెందాడు. తనపై ఉన్న కేసులు ఎత్తివేయాలంటూ లేకుంటే ఆత్మహత్య చేసుకుంటానని పోలీసులను బెదిరించి గ్రామంలోని దేవాదుల వాటర్‌ట్యాంకుపైకి ఎక్కి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని సీఐ రాజిరెడ్డి, ఎస్సై శ్రీనివాస్‌లు తెలిపారు. శవపంచనామా జరిపి పోస్టుమార్టంకై వరంగల్ ఎంజీఎంకు తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో బోల్తాపడి ఒకరి మృతి

కోస్గి ప్రభన్యూస్ : దైవకార్యాన్ని చేసేందుకై సామాగ్రితో వెళ్తు ఆటో బోల్తాపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా, కోస్గి మండల పరిధిలో గురువారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని బిజ్జారం గ్రామానికి చెందిన గడ్డమీది వెంకటయ్య దౌల్తాబాద్ మండలంలోని ఈర్లపల్లి గ్రామంలోని దర్గా దగ్గర కందురును చేయడానికి ఆటోలో సామాగ్రితో వెళ్తున్నారు. ఈ క్రమంలో ముస్రిఫా గ్రామ శివారులోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో ఆటో అదుపు తప్పి బోల్తాపడింది. అందులో ప్రయాణిస్తున్న అనంతయ్య అక్కడిక్కడే మృతి చెందాడు. వీరితో పాటు అనంతయ్య, వెంకటయ్య, గోవింద్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని కోస్గి ఆస్పత్రిక తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెగురైన వైద్యం కోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని కొడంగల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపారు.

ప్రముఖ వ్యాపారి ఆత్మహత్య



వికారాబాద్, ప్రభన్యూస్: తాండూరుకు చెందిన ప్రముఖ వ్యాపారి ఆనంద్‌రావు దివాటే గురువారం తన నివాసంలో ఆత్మ హత్యకు పాల్పడ్డారు. 'తన చావుపై ఎవరిని అనుమానించవద్దు' అంటూ సూసైడ్‌నోట్ రాసి పెట్టారు. 'భార్య చాలా మంచిది.. పిల్లలు అద్బుతం.. నా చావుకు ఎవరూ బాధ్యులు కాదు.. భార్యను అనుమానించరాదు.. తమ్ముడు శ్రీనివాస్‌కు ఇబ్బంది కలిగిస్తున్నందుకు క్షమించాలి' అని సూసైడ్‌నోట్‌లో పేర్కొన్నారు. కర్నూలు జిల్లా, ఆదోని ప్రాంతానికి చెందిన ఆనంద్‌రావు దివాటే రెండు దశాబ్దాల క్రితం వికారాబాద్ జిల్లా, తాండూరుకు వలస వచ్చారు. ప్రస్తుతం ఆయన ధారూర్ వద్ద ఉన్న ఆశాపుర పరిశ్రమలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు.ఈ పరిశ్రమను ఇటీవల మూసివేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పరిశ్రమను తెరవడంతో కార్మికులు తీవ్ర ఆందోళన చేసి మేనేజర్ ఆనంద్‌రావుపై చేయి చేసుకున్నారు. లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్‌గా కూడా ఆనంద్‌రావు పనిచేస్తున్నారు. తాండూరులోని ఒకఫైనాన్స్‌తో పాటు మొబైల్ షాప్ షోరూంలో, ధారూర్ వద్ద ఒకపెట్రోల్ బంక్‌లో భాగస్వామిగా ఉన్నారు. తాండూరు శివారులోని కోకట్ రోడ్డు మార్గంలో పాలిష్ యూనిట్ కూడా ఉన్నట్లు సమా చారం.తిరుపతిలో సేవ చేసుకునేందుకు భార్య నాలుగు రోజుల క్రితం తిరుపతి వెళ్లారు. కుమారుడు సిర్సిలో.. కుమార్తె హైదరాబాద్‌లో చదువుతున్నారు. నాలుగు రోజులుగా ఇంట్లో ఆనంద్‌రావు ఒక్కరే ఉంటున్నారు. బుధవారం రాత్రి 10 గంటల వరకు కూడా తాండూరులోని ఫైనాన్స్‌లో స్నేహితులతో గడిపారు. నిత్యం అందరితో సరదాగా ఉండే ఆనంద్‌రావు ఐదు రోజులుగా ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడడం లేదని తెలుస్తోంది. సూసైడ్‌నోట్ పై తన మొబైల్ ఫోన్‌ను పెట్టి మరో గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నారు. పరిశ్రమ పనిమీద గురువారం ఆనంద్‌రావు హైదరాబాద్‌కు వెళ్లాల్సి ఉండడంతో తోటి ఉద్యోగులు ఉదయం ఆదర్శనగర్‌లోని ఆయన ఇంటికి వచ్చారు. కాలింగ్ బెల్ ఎంత కొట్టినా తెరవకపోవడం.. ప్రధాన ద్వారంను తెరిచి ఉండడం.. కేవలం ఇసుప గ్రిల్స్ మాత్రమే వేసి ఉండడంతో తోటి ఉద్యోగులు గట్టిగా ఇసుప గ్రిల్స్‌ను తోసి ఇంట్లోకి వెళ్లి చూడగా ఆనంద్‌రావు ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించారు. విషయాన్ని తాండూరు పట్టణ పోలీసులకు తెలియజేశారు. పట్టణ సిఐ ప్రతాపలింగం అక్కడికి చేరుకొని సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకొని మృతదేహాన్ని తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. భార్య,సోదరుడికి సమాచారం అందించారు. ఆశాపుర పరిశ్రమలో ఆర్థిక వ్యవహారాలు. కార్మికుల సమస్యల కారణంగానే దివాటే ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది.

ఐఏఎస్, ఐపీఎస్‌ల భారీ బదలీలకు రంగం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

కీలక శాఖలకు చెందిన శాఖాధిపతులు, కార్య దర్శులు, దీర్ఘకాలంగా ఒకే శాఖలో ఉన్న ఐఏఎస్‌లను బదలీ చేయాలని ప్రభుత్వం నిశ్చితాభిప్రాయానికి వచ్చింది. ఎన్నికల అనంతరం రెండోసారి ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సీఎం కేసీఆర్ సీనియర్ అధికారులు నలుగురిని బదలీ చేసింది. సీఎంవోలో శాంతికుమారి మినహా మిగతా వారిని కొనసాగిం చింది. జనార్ధన్‌రెడ్డి, గౌతమ్, సురేంద్ర మోహన్‌లను బదలీ చేసి వారికి పోస్టింగ్‌లను ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో భారీగా బదలీలు చేపట్టి అప్రాధాన్య పోస్టుల్లో ఉన్నవారిని ప్రాధాన్యతా స్థానాలకు, పంచా యతీరాజ్, ఇరిగేషన్, విద్యాశాఖ, సీసీఎల్ఏ వంటి శాఖలకు ఇంచార్జీల స్థానంలో సీనియర్లతో భర్తీచేయా లని ప్రభుత్వం కసరత్తు పూర్తిచేసింది. మంత్రివర్గ ఏర్పాటుతో సంబంధం లేకుండా అంతర్గత బదలీలతోపాటు, కీలక శాఖలకు సీనియర్ అధికారుల నియామకం చేయాలని తాజాగా నిర్ణయించింది. తద్వారా పాలనను గాడిలోపెట్టేందుకు వీలైనంత తొందర్లో సీనియర్ ఐఏఎస్ అధికారులకు కొత్త బాధ్యతలు కట్టబెట్టడమే మంచిదని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. రాష్ట్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన తెరాస అధినేత కేసీఆర్, తనదైన పరిపాలనా బృందం కూర్పు దిశగా వ్యూహం రచిస్తున్నారు.

ముఖ్యమంత్రి కార్యాలయంలోని కార్యదర్శులు, స్పెషల్ సీఎస్‌లను యథాతథంగా కొనసాగిస్తూనే కీలకశాఖలకు నమ్మకమైనవారిని నియమించాలని కేసీఆర్ భావిస్తున్నారు. అప్పుడే ఫెడరల్ ఫ్రంట్‌పై దృష్టి సారించేందుకు సమయం చిక్కుతుందని ఆయన ఆలోచనగా ఉన్నట్లు తెలిసింది. కీలకమైన ఆర్థిక, రెవెన్యూ, సీసీఎల్ఏ, ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖల్లో సమూల మార్పులకు కసరత్తు పూర్తయింది. సీసీఎల్ఏగా అధర్‌సిన్హాను, ఆర్థికశాఖకు మరో సీనియర్ అధికారిని నియమించేందుకు అవకాశాలు న్నాయని తెలుస్తోంది.

వాణిజ్య పన్నులు, ఆబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి సోమేష్‌కుమార్‌కు కూడా స్థానచలనం కల్గనుంది. ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో కొందరు కలెక్టర్లపై వచ్చిన ఫిర్యాదులను, వారి పనితీరును పరిశీలించిన ప్రభుత్వం భారీగా కలెక్టర్లను బదలీ చేయనుంది. వీరిలో కొందరిని మార్చ డంతోపాటు, మరికొందరు సమర్ధులను కమిషనర్లుగా పదోన్న తులను కల్పిం చేందుకు యోచిస్తోంది. సాగునీటి పారుదల శాఖకు సీనియర్ అధికారిని ముఖ్య కార్యదర్శిగా నియమించేం దుకు సీఎం ఇప్పటికే కొందరి పేర్లను పరిశీలించారు. ప్రణాళికాశాఖకు, ఐ అండ్ పీఆర్‌కు కూడా ఒకరిద్దరి పేర్లను పరిగణ లోకి తీసుకున్నా రని తెలిసింది.

ఇంచార్జీలు, రాబడి శాఖలే కీలకం...

ఇప్పటికే కీలకశాఖలకు పోస్టింగ్‌లపై దాదాపు కసరత్తు పూర్తి చేసిన ప్రభుత్వం ఇన్‌చార్జీలున్న శాఖలను, రాబడి శాఖలను ప్రత్యేకంగా పరిశీలిస్తోంది. రాష్ట్రంలోని అనేక కీలక శాఖల్లో ఇంచార్జీలే బాస్‌లుగా కొనసాగుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి ప్రధాన రాబడి శాఖలు ఇన్‌చార్జీల పాలనలోనే ఉన్నాయి. ఒక్కో శాఖలో రెగ్యులర్ బాధ్యతలకు తోడు ఇన్‌చార్జీ బాధ్యతలతో అధికారులకు భారం పెరుగు తుండగా, పథకాల అమలు, పర్యవేక్షణ, సత్వర నిర్ణ యాల్లో తీవ్రమైన జాప్యం జరుగుతోంది. అనేక కీలక నిర్ణయాల్లో వెనువెంటనే పాలనాపరమైన నిర్ణయాలు రాకపోవడంతో ఇబ్బందులు పెరుగుతున్నాయి.

ఇంకా ఐఏఎస్‌ల కొరతే...

రాష్ట్రానికి 208 పోస్టుల మంజూరుకాగా, ఇప్పటివరకు 151 మందినే కేంద్రం కేటాయించింది. ఇంకా 57 మంది అధికారుల కొరత ఉంది. కొత్తగా 21 జిల్లాలు ఏర్పడగా, గురువారం మరో రెండు జిల్లా లకు ఫైనల్ నోటిఫికేషన్‌కు రంగం సిద్ధమైంది. కాగా ఈ ఏడాది మరో ఆరుగురు ఐఏఎస్‌లు పదవీ విరమణ చేయనున్నారు. 2014 రాష్ట్ర ఆవి ర్భావం సమయంలో 163 పోస్టులు తెలంగాణకు ఉండగా, 2016లో 208కి పెంచారు. అయితే తీవ్ర కొరత నేపథ్యంలో రాష్ట్రంలోని 31 జిల్లా ల్లోనూ జాయింట్ కలెక్టర్లుగా ఐఏఎస్ యేతర అధికారులను నియ మించారు. నిబంధనల మేరకైతే ఐఏఎస్‌లే జాయింట్ కలెక్టర్లు గా ప్రతీ జిల్లా లో నియమించి అదనపు జిల్లా మెజిస్ట్రేట్ హోదాలో బాధ్యతలు నిర్వహిం చాలి. కానీ అధికారుల కొరతతో నాన్ ఐఏఎస్‌లను జేసీలుగా నియమించి నెట్టుకొస్తున్నారు.

ఆర్సిలర్ మిట్టల్ లాభం రూ.1.19 బి.డాలర్లు


క్యూ4లో 16శాతం వృద్ధి

లండన్ : ఉక్కు దిగ్గజం ఆర్సిలర్‌మిట్టల్ డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికం నికరలాభంలో 15.53 శాతం వృద్ధితో రూ.1.19 బిలియన్ డాలర్లు ఆర్జించింది. అమ్మకాలు పెరగడంతో పాటు ఇతర కారణాల వల్ల మంచి లాభాలను మూటగట్టుకోగలిగింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నికరలాభం1.03 బిలియన్ డాలర్లు ఆర్జించినట్లు కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. కాగా కంపెనీ ఆర్థికసంవత్సరాన్ని జనవరి నుంచి డిసెంబర్‌కు పాటిస్తోంది. 2018 ఆర్థిక సంవత్సరానికి చూస్తే నికరలాభం 5.1 బిలియన్ డాలర్లుగా తేలింది. క్రితం ఏడాది ఇదే కాలంలో నికరలాభం 4.6 బిలియన్ డాలర్లని కంపెనీ వెల్లడించింది. అమ్మకాల విషయానికి వస్తే 18.32 బిలియన్ డాలర్లకు ఎగబాకగా..క్రితం ఏడది ఇదే త్రైమాసికంలో 17.71 బిలియన్ డాలర్లని వెల్లడించింది.

డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో అనుకోకుండా 29 మిలియన్ డాలర్ల లబ్ధి సమకూరిందని.. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఎలాంటి లబ్ధి లభించలేదని ప్రకటనలో వివరించింది. ఫలితాలపై కంపెనీ చైర్మన్ సీఈవో లక్ష్మి ఎన్ మిట్టల్ స్పందిస్తూ.. 2018 సంవత్సరం బాగా కలిసొచ్చిందన్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి బ్యాలెన్స్‌షీట్‌ను బలోపేతం చేయడంతో పాటు రేటింగ్ ఏజెన్సీలు కూడా పెట్టుబడులకు తమ కంపెనీ అనుకూలమని రేటింగ్ ఇచ్చినట్లు మిట్టల్ తెలిపారు.

వడ్డీ రేట్లు... 0.25% తగ్గాయ్

- గృహ, వాహన రుణాలు చౌక
- నెలవారి ఈఎంఐలు తగ్గుముఖం
- ఎలక్షన్ మార్క్ కోత



ముంబై : సుమారు 18 నెలల తర్వాత రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లు (రెపో)రేటును గురువారం నాడు 0.25 శాతం తగ్గించింది. కొత్త గర్నవర్ శక్తికాంతదాస్ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటి సమావేశంలో వడ్డీరేట్లు తగ్గించడం గమనార్హం. ప్రస్తుతం వడ్డీరేట్లు తగ్గించడంతో గృహ, వాహనాలతో పాటు ఇతర రుణాలు చౌక అవుతాయి.

0.25 శాతం వడ్డీరేటులో కోత

ఆర్‌బీఐ ఆరుగురు సభ్యుల ద్రవ్యపరపతి విధాన కమిటీ 0.25 శాతం వడ్డీరేటులో కోత విధిస్తూ తీర్మానం చేసింది. దీనికి ఆర్‌బీఐ చెబుతున్న కారణం ప్రస్తుతం ద్రవ్యోల్బణం అత్యంత కనిష్ఠానికి దిగివచ్చింది. సమీప భవిష్యత్తులో పెరిగే అవకాశాల్లేవని నిర్ణయించింది. మొత్తం ఆరుగురు సభ్యులు వాటిలో దాస్ కూడా వడ్డీరేట్లు తగ్గించేవైపు మొగ్గుచూపారు. కేవలం ఇద్దరు వారిలో విరాల్ ఆచార్య మాత్రం వడ్డీరేట్ల తగ్గింపునకు మొగ్గుచూపలేదు.

డిసెంబర్ చివరి నాటికి ద్రవ్యోల్బణం 18 నెలల కనిష్ఠానికి 2.19 శాతానికి దిగివచ్చింది. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ నాటికి 3.2 నుంచి 3.4 శాతం మధ్యలో ఉందని.. ఆర్‌బీఐ అంచనా కంటే కూడా తక్కువగా ఉందని.. కాబట్టి వృద్ధిరేటును దృష్టిలో ఉంచుకొని వడ్డీరేట్లు తగ్గించడమే భావ్యమని ఆర్‌బీఐ నిర్ణయించింది. భవిష్యత్తులో మరిన్ని వడ్డీరేట్లతో కోతలు ఉండవచ్చునన్న సంకేతాలు ఇచ్చింది.

రెపోరేటుతో పాటు రివర్స్‌రేపో రేటును కూడా 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించింది. (రెపోరేటు అంటే వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి తీసుకొనే రుణాలపై చెల్లించేవడ్డీ.. రివర్స్ రేపో అంటే వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ వద్ద ఉంచేనగదుపై చెల్లించే వడ్డీ).

ఈ ఏడాది వేసవిలో లోకసభకు ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం కూడా వృద్ధిరేటును బలోపేతం చేసేందుకు అందుబాటులో ఉన్న అన్నీ అవకాశాలను పక్కాగా వినియోగించుకుంటోంది. ప్రస్తుతం దేశ ఆర్థికవ్యవస్థ మందగమనంలో కొట్టుమిట్టాడుతోంది. ఎన్నికలకు పెద్దగా సమయంలేదు. ఈ పరిమితి కాలంలోనే వడ్డీరేట్లను తగ్గించి ఓటర్లను ఆకర్షించడానికి ప్రభుత్వం ఆర్‌బీఐపై ఒత్తిడి పెంచి దారితెచ్చుకుందన్న ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవలి మధ్యంతర బడ్జెట్‌లో రైతులను, మధ్యతరగతిని ప్రసన్నం చేసుకునేందుకు రూ.75వేల కోట్ల తాయిలాలను మోడీ సర్కార్ ప్రకటించింది.

రిజర్వుబ్యాంకు వడ్డీరేటును 25 శాతం తగ్గించి 6.5 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గించడంతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, చిన్న వ్యాపారులకు సరసమైన వడ్డీకి రుణాలు లభ్యమవుతాయని, గృహాలు కొనుగోలు చేయాలనే వారికి రుణాలు తక్కువ వడ్డీకి లభిస్తాయని వడ్డీరేట్లు తగ్గడంతో ఉద్యోగావకాశాలు పుంజుకుంటాయని ఆర్థిక మంత్రి పీయూష్‌గోయల్ ట్వీట్ చేశారు. చివరగా ఆర్‌బీఐ ఆగస్టు 2018న కీలక వడ్డీరేటును 0.25 శాతం పెంచింది.

నిపుణుల విశ్లేషణ

కొత్త గవర్నర్ శక్తికాంతదాస్ వచ్చి రావడంతోనే వడ్డీరేట్లతో కోత విధించడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఆయన రాకతో సెంట్రల్ బ్యాంకు వృద్ధిరేటును పరుగులు పెట్టించాలని చూస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తాజా పరిణామాలను గమనిస్తే.. రాబోయే రోజుల్లో మరిన్ని వడ్డీరేట్లలోకోత ఉండవచ్చునని అలాగే ద్రవ్యోల్బణం పెరిగే అవకాశాలు తక్కువగా ఉండవచ్చుననే అభిప్రాయడంతో వడ్డీరేట్లతో కోత విధించారని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఒక ప్రకటనలో తెలిపింది. రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్‌కూడా ఆర్‌బీఐ గతంలో మాదిరిగా యథాతథ స్థితి స్థానం పంథాను మార్చి వృద్ధిరేటుపై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోందని వ్యాఖ్యానించింది. అలాగే బ్యాంకు గతంలో మాదిరిగా 'క్యాలిబ్రేటెడ్ టైటినింగ్' నుంచి న్యూట్రల్‌కు మారడం స్వాగతించదగ్గ పరిణామమని తెలిపింది. (క్యాలిబ్రేటెడ్ టైటినింగ్...ఉర్జిత్ పటేల్ గవర్నర్‌గా ఉన్నప్పుడు .. ప్రతిసారి వడ్డీరేట్లు తగ్గించమని... అలా అని ప్రతిసారి వడ్డీరేట్లు పెంచుతామని కాదు) అని చెప్పారు.

అయితే ఈ సమావేశంలో క్యాలిబ్రేటెడ్ నుంచిన్యూట్రల్‌కు మారడాన్ని ఆర్థికవేత్తలు కూడా స్వాగతిస్తున్నారు. వడ్డీరేట్ల కోతలో రుణాలకు డిమాండ్ పెరగుతుందని, దీంతో వృద్ధిరేటు జోరందుకుంటుందని విదేశీ బ్రోకరేజి సంస్థ బ్యాంకు ఆఫ్ అమెరికా మెర్రిల్లించ్ ఒక నోట్‌లో పేర్కొంది. ఏప్రిల్ 4వ తేదీన జరిగే పరపతి సమీక్షలో మరోసారి వడ్డీరేట్లతో కోత ఉంటుందని అభిప్రాయపడింది. తాజాగా వడ్డీరేట్లు తగ్గించడంతో దాని ప్రభావం స్టాక్ మార్కెట్లపై అనుకూల ప్రభావం పడి జోరందుకుంటుందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు.

రియల్ దూకుడు

వడ్డీరేట్లు తగ్గించడంతో రియల్టీ రంగం పుంజుకుంటుందని, అదే సమయంలో నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు.. హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీల చేతిలో పెద్దమొత్తంలో నగదు లభ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని రియల్టీ కన్సెల్టెంట్లు అభిప్రాయపడుతున్నారు. క్రెడాయ్ జాతీయ అధ్యక్షుడు జాక్సెషా సంతోషం వ్యక్తం చేశారు. వినియోగదారుడుకి ఈఎంఐ భారం తగ్గుతుందని, గృహాలకు డిమాండ్ పెరుగుతుందన్నారు. అనెరాక్ చైర్మన్ అనుజుపూరి స్పందిస్తూ.. దీర్ఘకాలం తర్వాత వడ్డీరేట్లు తగ్గించారని, బడ్జెట్‌లో రియల్‌రంగానికి కొన్ని రాయితీలు ప్రకటించారని, తాజా వడ్డీరేట్లు తగ్గించడం డబుల్‌ధమాకా అన్నారు. ఏడాది కాలం నుంచి గృహరుణాలు 5 నుంచి 7 శాతం వరకు పెరిగాయని.. దీనికి కారణం ఆర్‌బీఐ రెపోరేట్లను పెంచడమే కారణమని పూరి అన్నారు. జెఎల్‌ఎల్ సీఈవో రమేశ్ నాయర్ స్పందిస్తూ.. సెంటి మెంట్ మెరుగుపడి గృహాలకు డి మాండ్ పెరగుతుందని, ఇప్పుడిప్పుడు హౌసింగ్ మార్కెట్ పుంజు కుంటోందని.. దీంతోమరింత జోరందుకునే అవకాశాలున్నా యన్నారు.

ముఖ్యాంశాలు

- ☆ రెపోరేటులో 0.25 శాతం తగ్గించి 6.25 శాతానికి
- ☆ రివర్స్‌రేపోరేటు 6 శాతానికి .. బ్యాంకు రేటు 6.5 శాతం
- ☆ నగదు నిల్వల నిష్పత్తి 4 శాతం
- ☆ మార్చి చివరి నాటికి ద్రవ్యోల్బణం 2.8 శాతానికి
- ☆ ఈ ఆర్థిక సంవత్సరం జీడీపీ 7.5 శాతం, వచ్చే ఆర్థిక సంవత్సరం వృద్ధిరేటు అంచనా 7.4 శాతం,
- ☆ ఏప్రిల్ -సెప్టెంబర్‌లో వృద్ధిరేటు 7.2 నుంచి 7.4 శాతం, 2019-20 క్యూ3లో 7.5 శాతం
- ☆ ముడిచమురు ధరలు నిలకడగా లేవు. అగ్రరాజ్యాల వాణిజ్య యుద్ధంతో గ్లోబల్ వృద్ధిరేటుపై ప్రభావం
- ☆ వృద్ధిరేటు పెంచుకునేందుకు బడ్జెట్‌లో పన్ను రాయితీలు
- ☆ విదేశీ సంస్థాగత మదుపరులకు స్టాక్ మార్కెట్లో పెట్టుబడులపై నిబంధనలు సడలింపు
- ☆ ఆరుగురు సభ్యుల ఎంపీసీ బృందంలో నలుగురు అనుకూలం ఇద్దరు వ్యతిరేకం

నగదు కొరతతో ఇబ్బందిపడరాదు : ఆర్‌బీఐ

రిజర్వుబ్యాంకు గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే శక్తికాంతదాస్ అందరిని ఆశ్చర్యపరుస్తూ కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించారు. నగదు కొరతతో ఏ రంగం ఇబ్బంది పడరాదని ఆయన అన్నారు. ద్రవ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంటామని, నగదు కొరత లేకుండా చూస్తామన్నారు. డిప్యూటీ గవర్నర్ విరాల్ ఆచార్య వ్యవస్థలో నగదుకొరత లేకుండా ఉండేందుకు ఒపెన్ మార్కెట్ ఆపరేషన్ (ఓఎంఓ) ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2.36 లక్షల కోట్లు సమకూర్చు తామన్నారు. ప్రస్తుతం వ్యవస్థలో నగదు కొరత లేదని.. ఆచా ర్య గుర్తు చేశారు. ఒపెన్ మార్కెట్ ఆపరేషన్‌ను ఎప్పుడూ నిలిపివేస్తారని దాస్‌ను ప్రశ్నించగా.. పరిస్థితులను బట్టి నిర్ణ యిస్తామన్నారు. ప్రతి నెల... ప్రతిపక్షం రోజులు కాకుండా ప్రతి రోజు ద్రవ్యపరస్థితిని సమీక్షిస్తున్నామని దాస్ వివరించారు.

ప్రభుత్వానికి చెల్లించాల్సిన మధ్యంతర డివిడెండ్ గురించి సెంట్రల్ బ్యాంకు పరిశీలించి నిర్ణయం తీసుకుంటుందని దాస్ అన్నారు.

జీడీపీ అంచనా 7.4 శాతం

వచ్చే ఆర్థిక సంవత్సరం జీడీపీ వృద్ధిరేటు 7.4 శాతంగా ఆర్‌బీఐ అంచనా వేసింది. కేంద్ర గణాంకాల కార్యాలయం మాత్రం ఈ ఆర్థిక సంవత్సరం 7.2 శాతంగా అంచనా వేసింది. వృద్ధిరేటు జోరందుకుంటే బ్యాంకుల్లో రుణాల డిమాండ్ పెరుగుతుంది. గ్లోబల్ డిమాండ్ మందగమనం వల్ల దాని ప్రభావం వృద్ధిరేటుపై పడుతుందని ఆర్‌బీఐ విడుదల చేసిన డాక్యుమెంట్లో పేర్కొంది. వృద్ధిరేటు పెరగడానికి ప్రధాన కారణం బ్యాంకు రుణాల డిమాండ్ పెరుగుతుందని, అలాగే వాణిజ్య బ్యాంకులు బలోపేతం కావడంతో బ్యాంకులు ఉదారంగా అన్నీ రంగాలకు రుణాలు ఇవ్వగలుగుతాయని ఎంపీసీ పేర్కొంది.

క్యూ3 ఫలితాలు

Cadila Healthcare Limited

క్యాడిలా హెల్త్‌కేర్ లాభం రూ.511కోట్లు

క్యూ3లో 6శాతం క్షీణత

న్యూఢిల్లీ : క్యాడిలా హెల్త్‌కేర్ డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికం నికరలాభంలో ఆరు శాతం క్షీణించి రూ.510.7 కోట్లకు దిగివచ్చింది. దీనికి ప్రధాన కారణం కంపెనీ వ్యయం పెరిగిపోవడమేనని ఒక ప్రకటనలో వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నికరలాభం రూ.543.3 కోట్లు ఆర్జించినట్లు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. రెవెన్యూ విషయానికి వస్తే రూ.3,608.9 కోట్లకు ఎగబాకగా.. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.3285.6 కోట్లని పేర్కొంది. బీఎస్‌ఈలో దీని షేరు 1.46 శాతం లాభపడి రూ.323 వద్ద ముగిసింది.

అదానీ ఎంటర్ ప్రైజెస్ లాభంలో 72శాతం పతనం

క్యూ3లో రూ.80 కోట్లు

న్యూఢిల్లీ : అదానీ ఎంటర్‌ప్రైజెస్ డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఏకీకృత నికరలాభంలో ఏకంగా 72 శాతం క్షీణించి రూ.80.09 కోట్లకు దిగివచ్చింది. కంపెనీకి వ్యయ భారం పెరిగిపోవడంతో దాని ప్రభావం లాభాలపై కనిపించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నికరలాభం రూ.286.97 కోట్లని బీఎస్‌ఈకి సమాచారం అందించింది. కంపెనీ ఆదాయం మాత్రం పెరిగి రూ.10,548.14 కోట్లకు ఎగబాకగా.. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.9,465.55 కోట్లని తెలిపింది. అయితే కంపెనీ వ్యయం మాత్రం ఏకంగా రూ.10,443.76 కోట్లకు చేరగా.. క్రితం ఏడాది ఇదేత్రైమాసికంలో రూ.9,241.61 కోట్లని వెల్లడించింది. ఫలితాలపై చైర్మన్ గౌతమ్ అదానీ మాట్లాడుతూ.. ఈ ఏడాది రెండు కొత్త రంగాల్లో ఎంట్రీ ఇచ్చామని.. ఒకటి పెట్రోకెమికల్ రెండోది టెక్నాలజీ అని చెప్పారు. మేకిన్ ఇండియాకు ప్రభుత్వం పెద్దపీట వేయడంతో తాము ఈ రంగంలో ప్రవేశించి వాటాదారులకు సంపద సమకూర్చిపెడతామని అన్నారు.

పీఅండ్‌జీ హైజిన్ లాభం రూ.124కోట్లు

క్యూ3లో 5శాతం క్షీణత

న్యూఢిల్లీ : ఎఫ్‌ఎంసీజీ దిగ్గజం ప్రాక్టర్ అండ్ గేంబల్ హైజిన్ అండ్ హెల్త్‌కేర్ లిమిటెడ్ డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికం లాభంలో 5.42 శాతం క్షీణించి రూ.124.12 కోట్లకు దిగివచ్చింది. క్రితం ఏడాది ఇదేత్రైమాసికంలో రూ.131.24 కోట్లు ఆర్జించినట్లు బీఎస్‌ఈకి సమాచారం అందించింది. డిసెంబర్ త్రైమాసికంలో ఆదాయం రూ.829.73 కోట్లకు ఎగబాకగా.. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.711.25 కోట్లని .. ఆదాయంలో 16.65 శాతం వృద్ధి కనిపించిందని తెలిపింది. లాభాలు తగ్గడానికి ప్రధాన కారణం ఖర్చులు పెరిగిపోవడంతో పాటు బ్రాండ్‌ను బలోపేతం చేయడానికి పెద్దమొత్తంలో పెట్టుబడులు పెట్టాల్సి వచ్చిందని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మధుసూదన్ గోపాలన్ వివరించారు. కాగా రూ.10 విలువ చేసే షేరుపై మధ్యంతర డివిడెండ్‌ను రూ.40గా బోర్డు ప్రకటించింది.

ఎంఆర్‌ఎఫ్ లాభంలో 18శాతం ఆవిరి

క్యూ3లో రూ.279 కోట్లు

న్యూఢిల్లీ : టైర్ల దిగ్గజం ఎంఆర్‌ఎఫ్ డిసెంబర్‌తో ముగిసి త్రైమాసికం నికరలాభంలో 18 శాతం క్షీణించి రూ.279.26 కోట్లకు దిగివచ్చింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.340.51 కోట్లు ఆర్జించింది. కంపెనీ నష్టాలను చవిచూడ్డానికి ప్రధాన కారణం వ్యయం పెరిగిపోవడమేనని బీఎస్‌ఈకి సమాచారం అందించింది. రెవన్యూ విషయానికి వస్తే క్యూ3లో రూ.4,033.76 కోట్లకు ఎగబాకగా.. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.3,798.82 కోట్లని ఒక ప్రకటనలో తెలిపింది. గురువారం నాడు జరిగిన బోర్డు సమావేశంలో మధ్యంతర డివిడెండ్‌ను షేరుపై రూ.3గా ప్రకటించింది. బీఎస్‌ఈలో దీని షేరు 0.24 శాతం క్షీణించి రూ.59,910.05 వద్ద ట్రేడ్ అయ్యింది.

హోండా స్పెషల్ ఎడిషన్ కార్లు

- అమేజ్,డబ్లూఆర్-వీ, జాజ్



న్యూఢిల్లీ : హోండాకార్స్ ఇండియా గురువారం నాడు స్పెషల్ ఎడిషన్ కార్లను మార్కెట్లో విడుదల చేసింది. బాగా ప్రసిద్ధి చెందిన అమేజ్, జాజ్, డబ్ల్యుఆర్-వీ మోడల్స్ వీటిలో కలిసి ఉన్నాయి. ఈ మూడు రకాల కొత్త మోడల్స్ ఎక్సిటీరియర్‌తో పాటు ఇంటీరియర్ (బయటి భాగంతో పాటు కారులోపలి భాగంలో) యుటిలిటి ఫీచర్లను అందుబాటులోకి తెచ్చినట్లు కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ కార్ల ధరల విషయానికి వస్తే హోండా అమేజ్ ఎక్సిక్లూజివ్ ఎడిషన్ ధర రూ.7.86 లక్షల నుంచి రూ.8.96 లక్షలు .. పెట్రోల్‌తో పాటు డీజెల్ వెరియెంట్లు కలిపి ఉన్నాయి. హోండా -వీ ఎక్సిక్లూజివ్ ఎడిషన్ ధర రూ.9.34 లక్షల నుంచి రూ.10.47 లక్షలు.. హోండా జాజ్ ఎక్స్‌క్లూజివ్ ఎడిషన్ విషయానికి వస్తే పెట్రోల్ సీవీటి పవర్‌ట్రెయిన్ ధర రూ.9.22 లక్షలు (అన్నీ ఎక్స్‌షోరూం న్యూఢిల్లీ) ధరలే. కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, డైరెక్టర్ (సేల్స్ అండ్ మార్కెటింగ్) రాజేష్ గోయల్ మాట్లాడుతూ.. కొత్తగా మార్కెట్లో విడుదల చేసిన స్పెషల్ ఎడిషన్ మోడల్స్ కార్లు కస్టమర్లను బాగా ఆకర్షిస్తాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

లంబోర్గిని హూరాకేన్ ఈవో ధర రూ.3.73 కోట్లు



న్యూఢిల్లీ : ఇటాలియన్ సూపర్ స్పోర్ట్ కార్ల తయారీ కంపెనీ లాంబోర్గిని గురువారం నాడు హురాకేన్ ఈవోను దేశీయ మార్కెట్లో విడుదల చేసింది. దీని ధర రూ.3.73 కోట్లు (ఎక్స్ షోరూం)గా నిర్ణయించింది. కంపెనీ గత ఏడాది లగ్జరీ ఎస్‌యూవీ ఉర్స్‌ను మార్కెట్లో విడుదల చేసింది. కొత్త మోడల్‌కారుతో భారతీయ మార్కెట్లో కొత్త రకం కస్టమర్లను ఆకర్షిస్తుందని పేర్కొంది.

గతేడాది సూపర్ లగ్జరీ విభాగంలో తాము మార్కెట్ లీడర్లమని, ఈ ఏడాది ఆ స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటామని లాంబోర్గిని ఇండియా హెడ్ శరత్ అగర్వాల్ ధీమాను వ్యక్తం చేశారు.

ఆటోమోబిలి లాంబోర్గిని సీఈవో ఏపీఏసీ రిజియన్‌కు చెందిన మాట్టాఈయో ఓర్టెన్జీ.. మాట్లాడుతూ.. ఈవో ను గ్లోబల్ లాంచింగ్‌ను ముందుగా బెహ్రేన్‌లో విడుదల చేసిన తర్వాత భారత్‌లోనే విడుదల చేస్తున్నామన్నారు. దీన్ని బట్టి చూస్తే భారత్ మార్కెట్‌కు తాము ఎంతప్రాధాన్యం ఇస్తున్నామో తెలుస్తోందన్నారు. తమకు భారత్ అత్యంత కీలకమార్కెట్ అని ఆయన వివరించారు. లాంబోర్గినికి టాప్ 10 గ్లోబల్ మార్కెట్ల విషయానికి వస్తే.. అమెరికా, జపాన్, బ్రిటన్, గ్రేటర్‌చైనా, జర్మనీ, కెనెడా, మిడిల్‌ఈస్ట్ (మధ్యప్రాచ్యదేశాలు) ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, మోరాకో, ఇటలీలని ఆయన వివరించారు. భారత్ మార్కెట్లో తమ బ్రాండ్‌కార్లకు క్రమంగా డిమాండ్ పెరుగుతోందన్నారు. మెట్రోనగరాల నుంచి టైర్1, టైర్-2 నగరాలకు డిమాండ్ విస్తరిస్తోందన్నారు. తమ ప్రొడక్టు మహిళలు బాగా ఆకర్షిస్తోందన్నారు. భారత్ మొత్తం కస్టమర్లలో 5 శాతం మహిళా కస్టమర్లున్నారన్నారు.

అమ్మకాల విషయానికి వస్తే 2017లో 26 యూనిట్లు విక్రయిస్తే.. గత ఏడాది 45 యూనిట్లు విక్రయించింది. ప్రపంచవ్యాప్తంగా లాంబోర్గిని మొత్తం 5,750 యూనిట్లు విక్రయించింది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో 2017లో 1,000 యూనిట్లు విక్రయిస్తే.. గతేడాది 1,301 యూనిట్లు విక్రయించింది. హూరాకేర్ ఈవో ఆర్డర్లు తీసుకోవడం ప్రారంభించింది. డెలివరీకి ఆరు నెలల సమయం పడుతుందని అగర్వాల్ తెలిపారు.


సమస్యల పరిష్కారమే సీసీఐ ధ్యేయం



హైదరాబాద్, ఆంధ్రప్రభ : సుప్రీంకోర్టు ఇటీవల జిల్లా వినియోగదారుల ఫోరం ఒక సంవత్సరంలో లో 500 కేసులను దాఖలు చేయకపోతే ఫోరం కార్యాలయాన్ని అక్కడి నుంచి తరలిస్తామని ఆదేశించిదని , ఆ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని సీసీఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అనంత శర్మ అన్నారు. గురువారం గోవాలో ఏర్పాటు చేసిన వినియోగదారుల రక్షణ చట్టం - 2018 రాజ్యసభలో ఆమోదింపచేసేందుకు ఏర్పాటు చేసిన సెమినార్ ఆయన పాల్గొని మాట్లాడారు. అధ్యక్షత వహించిన చదలవాడ హరిబాబు మాట్లాడుతూ పార్లమెంట్‌లో వినియోగదారుల రక్షణ చట్టం - 2018 బిల్లును ప్రధాన మంత్రి మోడీ ప్రవేశపెట్టి ఆమోదింప చేసినందుకు ఈ సమావేశం కృతజ్ఞత తెలుపుతుందన్నారు. ఈ సమావేశంలోనే రాజ్యసభలో ఆమోదింపచేయాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్, ముంబయి, తెలంగాణ, ఏపీ, ఒడిశా, తమిళనాడు, కర్నాటక, అహ్మదాబాద్ ప్రాంతాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

లాభాల స్వీకరణ

- మార్కెట్ ఫ్లాట్
- వడ్డీరేట్ల కోత మంత్రం పనిచేయలేదు
- బ్యాంకు షేర్లలో ఒడిదుడుకులు




ముంబై : స్టాక్ మార్కెట్లలో గురువారం ట్రేడింగ్ మొదలైన తర్వాత లాభాలతో దూసుకుపోయి.. అటు తర్వాత అంటే మార్కెట్ ముగిసే నాటికి ఫ్లాట్‌గా ముగిసింది. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు పాల్పడ్డారు. కాగా రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా అందరిని ఆశ్చర్యపరుస్తూ వడ్డీ రేట్లలో 0.25 శాతం కోత విధించినా.. మార్కెట్లు మాత్రం ముందుకు సాగలేదు. బీఎస్‌ఈ సెన్సెక్స్ సుమారు 200 పాయింట్ల వరకు లాభపడి చివరకు 4.14 పాయింట్లు నష్టపోయి 36,971.09 వద్ద , నిఫ్టీ 6.95 పాయింట్లు లాభపడి 11,069.40 వద్ద ముగిసింది. ఇక అసలు విషయానికి వస్తే ఆర్‌బీఐ ద్రవ్యపరపతి సమీక్షలో కీలక వడ్డీరేట్లు లేదా రెపోరేటును 0.25 శాతం తగ్గించి 6.25 శాతానికి సవరించింది. ఆర్‌బీఐ వాదన ఏమిటంటే ప్రస్తుతం ద్రవ్యోల్బణం అత్యంతకనిష్ఠానికి దిగివచ్చింది. సమీప భవిష్యత్తులో పెరిగే అవకాశాలు తక్కువగా ఉన్నాయనే వాదన వినిపిస్తోంది. తాజా ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వడ్డీరేట్లు తగ్గించడంతో గృహ, ఆటోతో పాటు ఇతర రుణాలు తగ్గముఖం పడతాయి.

మార్కెట్ విశ్లేషకుల అంచనా ప్రకారం .. ఇన్వెస్టర్లు దాదాపు ఆర్‌బీఐ వడ్డీరేట్ల కోత వైపే మొగ్గుచూపుతుందని భావించారని.. షేర్లు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు కొనుగోలు చేసిన ఇన్వెస్టర్లు ప్రస్తుతం లాభాలను స్వీకరించారని చెబుతున్నారు. మొత్తానికి వడ్డీరేట్లలో కోత విధించడం వల్ల మార్కెట్లు అనుకూలంగా స్పందిస్తాయని, ప్రస్తుతం ఆర్‌బీఐ ద్రవ్యోల్బణం అదుపు చేస్తూనే.. అదే సమయంలో వృద్ధి రేటు పెంచుకొనేలా గట్టి చర్యలు తీసుకుంటోందని మార్కెట్ పండితులు అభిప్రాయపడుతున్నారు. వచ్చే మూడు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయి. ప్రస్తుతం వడ్డీరేట్లు తగ్గించడం మార్కెట్లకు అనుకూలమైన పరిణామమని చెబుతున్నారు.

బీఎస్‌ఈలో అత్యధికంగా లాభపడిన షేర్లలో సన్‌ఫార్మా అగ్రస్థానంలో ఉంది. దీని షేరు 4.48 శాతం పెరిగింది. తర్వాతి స్థానం బజాజ్‌ఆటో, టాటామోటార్స్, కోల్ ఇండియా, హీరోమోటోకార్ప్, మారుతి, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు 3.01 శాతం వరకు లాభపడ్డాయి. దీనికి వ్యతిరేకంగా రిల్, పవర్‌గ్రిడ్, హెచ్‌డీఎఫ్‌సీ, ఎల్‌అండ్‌టి, ఇండస్‌ఇండ్ బ్యాంకు, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫైనాన్స్ 1.50 శాతం వరకు నష్టపోయాయి. విదేశీ సంస్థాగత మదుపరులు బుధవారం నాడు రూ.694.97 కోట్ల షేర్లు కొనుగోలు చేస్తే.. దేశీయసంస్థాగత మదుపరులు రూ.525.26 కోట్ల షేర్లు కొనుగోలు చేశారని స్టాక్ మార్కెట్ గణాంకాలు తెలియజేస్తున్నాయి. గ్లోబల్ మార్కెట్లో మిశ్రమ స్పందన కనిపించింది.

టాటా మోటార్స్ నష్టం రూ.26,961 కోట్లు



న్యూఢిల్లీ : టాటామోటార్స్ డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఏకీకృత నికరనష్టం ఏకంగా రూ.26,960.8 కోట్ల నష్టాన్ని చవిచూసింది. టాటామోటార్స్‌కు చెందిన బ్రిటిష్ అనుబంధ సంస్థ జాగ్వార్ ల్యాండ్‌రోవర్ (జెఎల్‌ఆర్) ఫలితాలు పెద్దగా ప్రోత్సహాకరంగా లేకపోవడంతో దాని ప్రభావం టాటామోటార్స్ ఫలితాలపై కనిపించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నికరలాభం రూ.1,214.6 కోట్లు ఆర్జించింది. జెఎల్‌ఆర్ ప్రభావం వల్ల రూ.27,838 కోట్ల నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. రెవెన్యూ విషయానికి వస్తే 4.36 శాతం పెరిగి రూ.77,582.71 కోట్లకు ఎగబాకగా.. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.74,337.7 కోట్లని బీఎస్‌ఈకి సమాచారం అందించింది.

స్టాండ్ ఎలోన్ ప్రాతిపదికన చూస్తే టాటామోటార్స్ నికరలాభం రూ.617.62 కోట్లకు ఎగబాకగా.. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.211.59 కోట్లని తెలిపింది. స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన చూస్తే ఆదాయం రూ.16,477.07 కోట్లకు ఎగబాకగా.. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.16,186.15 కోట్లని తెలిపింది. అయితే జెఎల్‌ఆర్ రెవెన్యూ మాత్రం 1 శాతం క్షీణించి 6.2 బిలియన్ డాలర్లకు దిగివచ్చింది. కంపెనీ ఫలితాలపై టాటాగ్రూపు చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ.. దేశీయంగా వ్యాపారం బలంగా ఉందని మంచి ఫలితాలను సాధించామని అన్నారు. కంపెనీని గాడిలో పెట్టడానికి టెర్న్ ఏరౌండ్ 2.0 వ్యూహం ప్రకారం కొత్త ప్రొడక్టును విడుదల చేస్తూ నిలకడగా కంపెనీని వృద్ధి బాటపట్టిస్తామని ఆయన వివరించారు. జెఎల్‌ఆర్ విషయానికి వస్తే మార్కెట్ పరిస్థితులు సక్రమంగా లేవని, ముఖ్యంగా చైనాలో పలు సవాళ్లను ఎదుర్కొవాల్సి వస్తోందని చంద్రశేఖరన్ అన్నారు. కంపెనీని గాడిలో పెట్టడానికి వ్యయ నియంత్రణ పాటిస్తున్నామని, రాబోయే రోజుల్లో మంచి ఫలితాలను సాధిస్తామన్న ధీమాను వ్యక్తం చేశారు. బీఎస్‌ఈలో దీని షేరు 2.64 శాతం పెరిగి రూ.182.90 వద్ద ముగిసింది.

శ్యాంసంగ్ అమ్మకాల్లో బిగ్‌సీ రికార్డ్



హైదరాబాద్ : మొబైల్ రిటైల్ విక్రయాల్లో నెంబర్ వన్ స్థానంలో ఉన్న బిగ్‌సీ .. శ్యాంసంగ్ మొబైల్ విక్రయాల్లో దేశంలోనే మూడవ స్థానానికి ఎగబాకింది. ఈ సందర్భంగా శ్యాంసంగ్ ఎలక్ట్రానిక్స్ సౌత్ వెస్ట్ ఏషియా ప్రెసిడెంట్, సీఈవో హెచ్ సీ హాంగ్ బిగ్‌సీని స్టోర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా బిగ్‌సీ వ్యవ్యస్థాపకుడు, సీఎండీ ఎం బాలుచౌదరిని ఆయన అభినందించారు. శ్యాంసంగ్ విడుదల చేసిన ప్రతి మొబైల్‌ను గత 16 సంవత్సరాల నుంచి తెలుగు రాష్ట్రాల్లో విక్రయిస్తూ వస్తోంది. శ్యాంసంగ్ సహకారం వల్లే అమ్మకాల లక్ష్యాన్ని సాధించామని చౌదరి అన్నారు. ఈ సమావేశంలో శ్యాంసంగ్ సిబ్బందితోపాటు బిగ్‌సీ డైరెక్టర్లు వై స్వప్నకుమార్, జి. బాలాజీరెడ్డి, కైలాష్ లఖ్యాని పాల్గొన్నారు.


రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌తో సమావేశమైన తెలంగాణ ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి


గవర్నర్ నరసింహన్‌తో సమావేశమైన దక్షిణమధ్య రైల్వే జీఎం గజానన మాల్యా



డ్రగ్స్ సరఫరా చేస్తే ఉరి!

కొలంబో : 2020 కల్లా డ్రగ్స్ రహిత దేశంగా మార్చేందుకు శ్రీలంక ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. మాదక ద్రవ్యాలు సరఫరా చేసే వారికి మరణ శిక్ష విధించనున్నట్లు శ్రీలంక అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేనా ప్రకటించారు. యాంటీ నార్కొటిక్ డ్రైవ్‌లో భాగంగా డ్రగ్స్ నేరగాళ్లకు ఇదే సరైన శిక్ష అని పార్లమెంట్‌లో సిరిసేనా తెల్చి చెప్పారు. అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన చేసిన ప్రతిపాదనకు ముక్త కంఠంతో అంగీకరించినట్టు శ్రీలంక న్యాయ శాఖ మంత్రి తలత అటుకోరలే పార్లమెంట్‌కు తెలియజేశారు. అక్టోబర్ 12 నుంచి జనవరి వరకు ఐదుగురు మాదక ద్రవ్యాల నేరగాళ్ల పేర్లను అధ్యక్షుడు తమకు పంపినట్టు మంత్రి వివరించారు. మరణ శిక్ష అనేది శ్రీలంకలో చట్టపరమైన అంశం. 1976 నుంచి దీన్ని అమలు చేస్తున్నారు. ఈ చట్టంలో శ్రీలంక ప్రభుత్వం ఎలాంటి మినహాయింపులు ఇవ్వడం లేదు.




ఆమే చేసింది

- వ్యూహం పన్నింది ఆమే.. అమలు చేసింది వేరొకరు
- దర్యాప్తు పారదర్శకంగా జరగాలి : జయరాం సతీమణి పద్మశ్రీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: నా భర్త హత్యకు శిఖా చౌదరే ప్లాన్ చేసివుంటుంది. ఆమె పాత్ర లేకుంటే తన భర్త చనిపోయేవాడు కాదు. మేనమామ చనిపోయాడని తెలిసిన వెంటనే ఆమె నందిగామ ఎందుకు వెళ్లలేదు? నేరుగా మా ఇంటికి వచ్చి పత్రాలు ఎందుకు తీసుకెళ్లారు? ఇదంతా చూస్తే కచ్చితంగా హత్యలో ఆమె కుట్ర నిజమని తెలుస్తోంది. జగ్గయ్యపేటలో ఆమె పేరున భూమి ఉందనడం వాస్తవం కాదు. శిఖా చౌదరి వ్యవహారం చూసి, ఐదేళ్లకిందటే నేను భయపడ్డాను. నా భర్తకు ఈమె వల్ల ప్రమాదం ఉందని అనిపించింది. రాకేశ్ రెడ్డి ఎవరో నాకు తెలీదు. మా కంపెనీల్లో ఆమెను అనివార్యంగా డైరెక్టర్‌గా పెట్టారు. శిఖా చౌదరికి చెక్ పవర్ ఉంది. నా భర్తకు రాకేశ్‌రెడ్డి రూ.4.5 కోట్లు ఇచ్చారనడంలోవాస్తవం లేదు. నేను అమెరికాలో ఉండటం మా దురదృష్టం. ఆ సమయంలో చాలా అవకతవకలు జరిగాయి. కంపెనీ లావాదేవీలను వైండప్ చేసి..గతమంతా మరిచి.. సంతోషంగా ఉందామని జయరాం చెప్పేవాడు. ఇంతలోనే ఈ దారుణం జరిగింది. పేద అమ్మాయి నుంచి బీఎండబ్ల్యూ స్థాయికి శిఖా చౌదరి ఎలా ఎదిగిందో మీడియా నిగ్గుతేల్చాలి. విలాసాల కోసం.. అలవాటు పడింది. డబ్బుకోసం శిఖా దేనికైనా తెగించేతత్వం ప్రియుడితో కలిసి శిఖ దారుణానికి పాల్పడింది.

ప్లాన్ ఒకరిది... అమలు చేసింది ఇంకొకరు..

మా మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవు. అన్యోన్యంగా ఉండేవాళ్లం. బోర్డు మీటింగుల కోసం గత నెల మూడో తేదీన ఇక్కడికి వచ్చారు. ఎంత బిజీగా ఉన్నా రోజూ ఫోన్‌చేసి మాట్లాడేవారు. అన్ని విషయాలు నాతో పంచుకునేవారు. మొదట ప్రమాదానికి గురయ్యాడని సమాచారం వచ్చింది. ఆ తర్వాత చనిపోయాడని అమెరికాలో ఉన్నప్పుడే తెలిసింది. కానీ ఇక్కడికి వచ్చాక హత్య అని తేలింది. శిఖా చౌదరి హత్యకు ప్లాన్ చేసింది. ఇంకొకరు అమలు చేశారు. కాబట్టి ఇద్దరిని శిక్షించాలి. శిఖ అమాయకురాలంటే నేను నమ్మను. ఇలాం టి అమ్మాయిని నేను ఎక్కడా చూడలెదు. నా భర్త స్త్రీలో లు డంటూ ఆరోపణలు చేయ డం సరికాదు. మహిళలతో ఆయనకు సంబంధం ఉం దం టుం టే బాధేస్తోం ది. బం ధువుల కోసం ఆయన ఎంతో చేశారు. చి వ రకు ం తివ సంస్కా రా లకు ఎవరూ దగ్గరికి రాలేదు. కేసు దర్యాప్తు టీవీ సీరియల్‌ను తలపించింది. జయరాం హత్యపై అనుమానాలను పోలీసలు నివృత్తి చేయా లి. హత్య హైదరాబాద్‌లో జరిగితే మృత దే హం ఏపీకి ఎందుక ు తీసుకెళ్లారు అని పద్మశ్రీ ప్రశ్నించారు.



ప్రముఖ ఎన్నారై, ఎక్స్‌ప్రెస్ టీవీ అధినేత జయరాం హత్య కేసు దర్యాప్తును ఏపీ పోలీసులు పూర్తిచేశారు. చివరకు శిఖాచౌదరి ప్రియుడిని హంతకుడిగా తేల్చారు. శిఖాచౌదరి ప్రమేయం లేదని నివేదికిచ్చారు. కానీ, ఈదర్యాప్తును జయరాం సతీమణి పద్మశ్రీ విశ్వసించడం లేదు. తన భర్త మరణించిన తర్వాత జరిగిన సంఘటనల పరంపరను ప్రస్తావిస్తూ, ఆమె అనేక సందేహాలు వ్యక్తం చేస్తోంది. పథకం ప్రకారమే తన భర్తను హత్యచేశారని, ఇందులో శిఖా చౌదరి హస్తం కచ్చితంగా ఉండేవుంటదని ఆమె బలంగా నమ్ముతున్నారు. ఈ క్రమంలో గురువారం పద్మశ్రీ మీడియా ముందుకు వచ్చారు. తమ వైవాహిక జీవితం, వ్యాపారాలు, కుటుంబ నేపథ్యం, తమ కుటుంబంలో శిఖాపాత్ర వంటి అనేక అంశాలను వివరించారు. హత్య తర్వాతి పరిణామాలను వెల్లడించారు. ఈ కేసులో నిష్పాక్షిక దర్యాప్తు అవసరమని పేర్కొన్నారు. కాగా, పద్మశ్రీ ఆరోపణలపై శిఖా చౌదరి స్పందించారు. తనకే పాపం తెలీదని, తనపై నిందలు మోపడాన్ని తోసిపుచ్చారు.

ఆయన చాలా మంచివారు..

జయరాం మంచి విజన్ ఉన్న వ్యక్తిగా పద్మశ్రీ గుర్తు చేసుకున్నారు. 30 ఏళ్ల తమ దాంపత్య జీవితంలో శిఖాచౌదరిని కంపెనీలకు దూరంగా ఉంచాలని తాను గొడవ పడిన సందర్భం మినహా ఏనాడు తమ మధ్య ఇబ్బందులు లేవన్నారు. తనను అప్యాయంగా పద్మ అంటూ జయరాం పిలిచేవారని ఆమె గుర్తు చేసుకున్నారు. పిల్లలను బాగా చదివించాలనే కోరిక ఆయనకు ఉండేదన్నారు. తమ కూతురుకు మంచి యూనివర్సిటీలో సీటు వచ్చిందన్నారు. కానీ, తండ్రి చనిపోయిన విషయం తెలిసి పిల్లలిద్దరూ కూడా తట్టుకోలేకపోతున్నారని చెప్పారు.



నాకేం తెలీదు


- జయరాం హత్యతో నాకెలాంటి సంబంధం లేదు
- అనవసరంగా నన్ను ఇరికించారు
- పోలీసుల విచారణకు సహకరిస్తా..
- రాకేష్‌రెడ్డిని కలిసి 9 నెలలైంది: శిఖా చౌదరి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : నన్ను కేసులో ఇరికించడానికి ప్రయత్నా లు జరుగు తున్నా యి. ఒకవేళ అదే జరిగితే న్యాయపోరాటం చేస్తాను. ఈ కేసులో నన్ను కేంద్ర బిందు వుగా మార్చడం శోచనీ యమన్నారు. జయరాం హత్య కేసులో నా ప్రమే యం లేనే లేదు. మొదటి నుంచీ నేను ఇదే విషయాన్ని చెబు తున్నాను. 2017లో నాకు రాకేష్‌రెడ్డి పరి చయం అయ్యాడు. టెట్రాన్ కంపెనీలో కొన్ని సమస్యలు వచ్చాయి. దీనిని పరిష్క రించా లని మా మయ్య సూచిం చారు. దీనిపై ప్రభుత్వం.. ఇతరుల సహాయంతో సమస్య ను పరిష్కరించే ప్రయత్నం చేశాను. సెటిల్‌మెంట్ విష యంలో చెక్కులు ఇచ్చారు కానీ డబ్బులు ఇవ్వలేక పోయా రు. సెటిల్‌మెంట్ విషయంలో రాకేశ్‌రెడ్డి సహకారం అందించాడు. తొమ్మిది నెలల నుండి రాకేష్‌ను నేను కలవలేదు. అతడు అబద్దాలు చెబుతాడు.. రాకేశ్ గురించి అప్పట్లోనే జయరాంకు చెప్పాను. అతనికి నన్ను పెళ్లి చేసుకున ఉద్దేశం ఉందేమో కానీ, నాకు ఆ ఉద్దేశం లేదు. రాకేశ్‌కు, మామయ్యకు పరిచయం ఉన్నట్లు నాకు నిజంగా తెలీదు.

ప్రాజెక్టు వర్క్ పేపర్ల కోసమే వాళ్లింటికి వెళ్లా..

జనవరి 29వ తేదీ ప్రాజెక్టు వర్క్‌కు సంబంధించి జయరాం మా ఇంటిక వచ్చారు. అదే రోజు నా డ్రైవర్ జయరాంను ఇంటికి తీసుకెళ్లాడు. మర్నాడు ఫోన్ చేసి రూ.4 కోట్ల రూపాయలు అప్పు చేశాను.. చాలా ఒత్తిడి ఉంది. కోటి రూపాయలు కావాలి అని జయరాం కోరారు. 31న డబ్బు కోసం మళ్లీ ఫోన్ చేశారు. జయరాంకు సంబంధించిన ఆస్తులేవీ తన పేరున లేవని శిఖాచౌదరి స్పష్టం చేసింది. జయరాం తనకొక ప్రాజెక్టు వర్క్ చెప్పారని, ఆయన మరణానంతరం ఆ ప్రాజెక్టు వర్క్ పేపర్లను తీసుకెళ్లడానికి మాత్రమే జయరాం ఇంటికి వెళ్లానని తెలిపింది. భర్త చనిపోయే బాధలో పద్మశ్రీ ఉంటే.. మీడియా కథనాలతో ఆమె మనసు నొచ్చుకుని ఉండొచ్చు. ఈ కేసుతో ఎలాంటి సంబంధం లేదు. అయినా దర్యాప్తులో తెలంగాణ పోలీసులకు సహ కరిస్తాను. జయరాం హత్య కేసుతో నా పరువు.. కుటుంబం పరువుపోయింది. అన్ని విధాలుగా నష్టపోయాను. కబాలి సినిమా డైరెక్టర్ కేపీ చౌదరి నాకు అన్నయ్య అని శిఖా చౌదరి పేర్కొంది.

కేసు హైదరాబాద్‌కు బదిలీ



జయరాం చౌదరి హత్య కేసు ఏపీ పోలీసుల నుంచి తెలంగాణ పోలీసులకు బదిలీ అయ్యింది. కేసు బదిలీ అయిన నేపథ్యంలో హైదరాబాద్ సీపీ కార్యాలయంలో ఉన్నతాధికారులు సమీక్ష చేపట్టారు. ఈ కేసు విషయంలో ఎలా ముందుకెళ్లాలి? ఎవర్ని విచారించాలి? అనే విషయాలపై ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించారు. ఇదే సందర్భంలో సీపీ అంజనీకుమార్ మాట్లాడుతూ కృష్ణాజిల్లా ఎస్పీ నుంచి జయరామ్ హత్య కేసు డైరీని అందుకున్నాని స్పష్టం చేశారు. ఈ కేసులో ఇప్పటికే లభించిన సాక్ష్యా ధారాల ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. 360 డిగ్రీలో ఈ కేసు దర్యాప్తు సాగుతుందన్నారు.

కేసు దర్యాప్తు అధికారిగా బంజారాహిల్స్ ఏసీపీ శ్రీనివాస్

కేసు దర్యాప్తు అధికారిగా బంజారాహిల్స్ ఏసీపీ శ్రీనివాస్‌ను నియమించామని సీపీ అంజనీకుమార్ చెప్పారు. పద్మశ్రీ ఫిర్యాదు ఆధారంగా స్టేట్‌మెంట్ రికార్డు చేసి కొత్త కేసు రిజిస్టర్ చేసి.. అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడతామన్నారు. 360 డిగ్రీస్‌తో కేసు దర్యాప్తు కొనసాగుతుందన్నారు. పద్మశ్రీ ఫిర్యాదులో ఉన్నవారందర్నీ విచారిస్తామన్నారు.

ఆబ్కారీ శాఖకు రూ.34 కోట్లు మంజూరు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఎక్సైజ్ శాఖలోని హెచ్‌పీఎఫ్‌ఎస్ ప్రాజెక్టుకు రూ. 34కోట్ల 55 లక్షల నిధులను మంజూరీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎక్సైజ్ శాఖకు ట్రాక్ అండ్ ట్రేస్ ప్రాజెక్టు అందిస్తోన్న ప్రాజెక్టు కంపెనీకి ఈ మేరకు 2018-19 ఆర్థిక ఏడాదికి రూ. 34కోట్ల 55లక్షల 42 వేల మొత్తానికి పరిపాలనా అనుమతులను మంజూరీ చేసింది.

చేనేత సహకార సంఘాల పర్సన్‌ఇన్‌చార్జీల కొనసాగింపు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ప్రాథమిక చేనేత సహకార సంఘాల్లో ప్రస్తుతం ఉన్న పర్సన్ ఇంచార్జీలను మరో నెలలపాటు కొనసాగిస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పర్సన్ ఇంచార్జీలను ఆగష్టు 10వరకు కొనసాగిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ కో ఆపరేటివ్ చట్టం 1964 సెక్షన్ 32(7) ప్రకారం ఆరు నెలలపాటు కొనసాగింపునిస్తునిస్తూ జీవో 39ని వ్యవసాయ, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి సి పార్థసారథి జారీ చేశారు.

కొత్తగా మరో రెండు రెవెన్యూ డివిజన్లు

- కోరుట్ల, నాగర్ కర్నూలు ఏర్పాటుకు ముసాయిదా నోటిఫికేషన్
- అభ్యంతరాలకు 30 రోజుల గడువు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో మరో రెండు రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గురువారం జగిత్యాల జిల్లాలో కోరుట్ల, నాగర్ కర్నూలు జిల్లాలో కొల్లాపూర్ రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. మూడు మండలాలతో కోరుట్ల, నాలుగు మండలాలతో కొల్లాపూర్ రెవెన్యూ డివిజన్లను ప్రతిపాదించింది. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు కొత్త డివిజన్లకు నోటిఫికేషన్ జారీ చేసింది ప్రభుత్వం. ఈ మేరకు రెండు రెవెన్యూ డివిజన్లకు వేర్వేరుగా ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది. కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్ మండలాలతో కోరుట్ల డివిజన్, కొల్లాపూర్, పెంటవెల్లి, పెద్ద కొత్తపల్లి, కోడేరు మండలాలతో కోరుట్ల డివిజన్‌ను డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌లో ప్రతిపాదించారు. ప్రజలనుంచి 30 రోజుల్లో అభ్యంతరాలు, సూచనలు కోరుతూ ఈ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. 30 రోజుల్లో కలెక్టర్‌కు తమ విజ్ఞప్తులు, సూచనలు, అభ్యంతరాలు లిఖితపూర్వకంగా అందజేయాలని సూచించింది. అదేవిధంగా జోగిపేట, ఖానాపూర్, కొల్లాపూర్‌లను నూతన రెవెన్యూ డివిజన్లుగా ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మేరకు భూపాలపల్లి, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్లను రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ రాజేశ్వర్ తివారీ ఆదేశించారు. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారి తెలంగాణ సర్కార్ జిల్లా పునర్వ్యవస్థీకరణను మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. 2016 అక్టోబర్ 11న కొత్తగా 21 జిల్లాల ఏర్పాటుతో తెలంగాణలో 31 జిల్లాలు ఏర్పడ్డాయి. డిసెంబర్ 31న రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులతో ములుగు, నారాయణపేట జిల్లాల ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారు. ప్రతిపాదిత కొత్త మండలాలుగా గట్టుప్పల్, మల్లంపల్లి, చండూరు, మోస్రా, నారాయణరావు పేట, ముదుచింతలపల్లి, ఇనుగుర్తి, మొగిలిగిద్దలను సీసీఎల్ఏ ప్రతిపాదించింది.


మహిళలపై జరుగుతున్న నేరాలను కట్టడి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ డీజీపీకి వినతిపత్రం సమర్పిస్తున్న టీపీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద, మహిళా ప్రతినిధులు

ప్రభుత్వానికి చేరిన ఉపాధ్యాయ సర్వీస్ రూల్ ఫైల్

- ఆర్థికశాఖ దగ్గర దస్త్రం
- సీఎం కేసీఆర్ సంతకం తరువాత ఉత్తర్వులు వెలువడే అవకాశం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ నిబంధనలకు సంబంధించిన ఫైల్ ప్రభుత్వానికి చేరింది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను పాఠశాల విద్య శాఖ ఉన్నత విద్య ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి పంపించగా.. పరిశీలించిన అనంతరం ఆర్థిక శాఖ అనుమతి కోసం పంపించినట్టు సమాచారం. ఆర్థిక శాఖ అనుమతి తరువాత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా ముఖ్యమంత్రికి దస్త్రం చేరనుంది. సీఎం అనుమతి తరువాత పాఠశాల విద్య శాఖ ద్వారా ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.

ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్‌పై రాష్ట్రపతి సవరణ ఉత్తర్వులను కొట్టివేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టు స్టే జారీ చేస్తూ మధ్యం తర ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో ఉపాధ్యాయుల ఏకీకృత నిబంధనల రూపకల్పనకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. అందులో భాగంగానే ఇప్పటికే పాఠశాల విద్య శాఖ నుంచి ప్రతిపాదనలను తెప్పించుకొని ఆర్థికశాఖకు పంపించింది. సర్వీస్ నిబంధనలు ఉంటేనే తద్వారా ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాల్సి ఉంటుంది కాబట్టి సర్వీస్ రూల్స్‌ను రూపొందించే పనిలో ప్రభుత్వం బిజీగా ఉంది.



ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనలకు తుది రూపు రావడానికి అన్ని శాఖల అనుమతులు పొందడానికి కనీసం 15 రోజుల సమయం పడుతుందని ఉపాధ్యాయ సంఘాలు చెబుతు న్నాయి. సర్వీస్ రూల్స్ రూపొందించడం కోసం ఇప్పటికే ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలను కూడా తీసుకున్నారు. వాటితోపాటు గతంలో ఉన్న పంచాయతీరాజ్, ప్రభుత్వ ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనల ఆధారంగా కొత్తగా సర్వీస్ నిబంధనలను రూపొందిస్తున్నారు. సర్వీస్ నిబంధనల రూపకల్పనలో ప్రధానంగా జాతీయ ఉపాధ్యాయ శిక్షణ మండలి రూపొందించిన నిబంధనల మేరకు ఉండేలా రూల్స్‌ను రూపొందించనున్నారు. ఎన్‌సీటీఈ నిబంధనలతోపాటు జీవో నంబర్లు 535, 538 ప్రకారంగా కొత్తసర్వీస్ రూల్స్‌ను రూపొందించనున్నారు. సుప్రీం కోర్టు మధ్యంత ఉత్తర్వులు మార్చి 25 వరకు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ లోపుగానే సర్వీస్ రూల్స్ రూపొందించి తదనుగుణంగా పదోన్నతుల ప్రక్రియను ముగించాల్సి ఉంటుంది. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించడం కోసం పాఠశాల విద్య శాఖ 2017 ఆగస్టులోనే ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి.. వారి నుంచి ప్రతిపాదనలను సైతం స్వీకరించింది.

ఉపాధ్యాయ సంఘాల ప్రతిపా దనల తోపాటు గతంలో ఉన్న సర్వీస్ రూల్స్ ఆధారంగా పాఠశాల విద్య శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభు త్వానికి సమర్పించింది. ప్రస్తుతం కొనసాగుతున్న సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ)పేరును ప్రైమరీ స్కూల్ టీచర్‌గా మార్చే అవకాశం ఉంది. లాంగ్వేజ్ పండిట్ పోస్టులను లాంగ్వేజ్ టీచర్‌గా మార్చే అవకాశం ఉంది. గతంలో జారీ చేసిన జీవో నంబర్‌లు 72, 73, 74లోని పలు అంశాలను యథాతథంగా కొనసాగించే అవకాశం ఉంటుంది. ప్రైమరీ స్కూల్ టీచర్స్, పీఈటీ, లాంగ్వేజ్ టీచర్ల నియామకాన్ని 100 శాతం నేరుగా చేసేలా నిబంధనలు రూపొందిం చనున్నారు. నిబంధనల్లో భాగంగా జిల్లా పోస్టులు ఏవీ, జోనల్ పోస్టులు ఏవీ అనేది స్పష్టం చేయనున్నారు. పదోన్నతుల ద్వారా పొందే పోస్టులు ఏమిటనేది కూడా స్పష్టం చేయనున్నారు. వీటితోపాటు క్లాస్-1, క్లాస్-2, క్లాస్-3, క్లాస్-4 పోస్టులు ఏవనేది కూడా స్పష్టం చేయనున్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించడంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా న్యాయ సలహా కూడా తీసుకోనున్నారు.

జయరాం హత్యకేసులో ఇంకా వీడని చిక్కుముడులెన్నో..!?

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన జయరాం హత్య కేసు తెలంగాణ రాష్ట్రానికి బదిలీ చేయడం ప్రాధాన్యత సంతరించుకున్న అంశం కాగా.. మరోవైపు ఈ కేసులో పలు చిక్కుముడులు ఉన్నాయి. ఈ చిక్కుముడులను నివృత్తి చేసి కేసులో నిజానిజాలను నిగ్గుతేల్చాల్సింది హైదరాబాద్ పోలీసులే. దాదాపు రెండువేల కోట్ల ఆస్తులు కలిగిన జయరాం వద్ద రూ.4.5 కోట్లు లేవా? బడా వ్యాపారులతో సంబంధాలున్నా.. రాకేష్ దగ్గరే ఎందుకు అప్పు తీసుకున్నాడు? అన్నది తేలాల్సి ఉంది. రాకేష్‌తో జయరాంకు పరిచయం ఎలా ఏర్పడింది? రాకేష్ ఆర్థిక పరిస్థితి ఏమిటి? అప్పుకు, హత్యకు లింకేంటి..? అన్న విషయం దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉంది.

పరిచయం లేని మహిళ రమ్మ ంటే ఎలా వెళ్లాడు? అనేది కూడా తేలాల్సి ఉంది. ఆ రూ.6 లక్షలు సమకూర్చింది ఎవరు? డబ్బు తీసుకున్నది ఎవరు? అన్నది వెల్లడవాల్సి ఉంది. గొంతు నులిమి చంపితే తలపై గాయం ఎలా అయింది? అనేది సైతం వెల్లడి కావాల్సి ఉంది. శరీరం నల్లగా మారిందనే ఊహాగానాలు వున్న నేపథ్యంలో ఫోరెన్సిక్ నివేదిక రాకుండానే విషప్రయోగం జరగలదేని పోలీసులు నిర్ధారణ వంటి అంశాలతో పాటు హత్య చేసింది రాకేష్ ఒక్కడే అయితే.. ఏపీ పోలీసులు ఇంకా విచారించాల్సి ఉంద న్నారని, అది ఎవరిని? అన్న అంశంపై సైతం హైదరాబాద్ పోలీసులు దృష్టిసారిం చాల్సి ఉంది. మరోవైపు హత్య జరిగిన ఇంట్లో ఐదుగురు భోజనం చేసిన ఆనవాళ్లు ఉన్నాయని చెబుతున్నారు. రాకేష్, జయరాం కాకుండా మిగిలిన వారు ఎవరు..? అన్న అంశం కూడా తేలాల్సి ఉంది. శిఖాకు జయరాం మరణ వార్తను ఫోన్ చేసి చెప్పింది ఎవరు? అన్నది తేలాల్సి ఉండగా, జయరాం ఇంట్లో ఆస్తి పత్రాలు కోసం వెతికిన శిఖా.. ఆమెతో పాటు వెళ్లిన వ్యక్తి ఎవరు? అన్నది నిగ్గుదేలాల్సి ఉంది. ఆస్తి పత్రాలు మిస్సయ్యాయా..? శిఖాకు జయరాంకు ఆస్తి తగాదాలు ఉన్నాయా..? రాకేష్‌కు ఉన్న సంబంధం ఏమిటి? ఇత్యాది అంశాలకు సమాధానం చిక్కడం లేదు. ఈ సమాధానాలన్నింటికీ హైదరాబాద్ పోలీసులు ముగింపు నిస్తారా? ఒకవేళ అమెరికా పోలీసులు ఎంట్రీ ఇస్తే.. ఈ కేసు ఏ ములుపు తీసుకోనుందో.. వేచి చూడాల్సి ఉంది. కాగా, ఈ కేసులో పద్మశ్రీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానం వున్న ప్రతి ఒక్కరినీ ప్రశ్నించి తీరుతామని, మాపై పద్మశ్రీకిఉన్న నమ్మకాన్ని నిల బెట్టుకుంటామని హైదరాబాద్ పోలీసు కమిషనర్ అంజనీకుమార్ స్పష్టపర్చారు.

రోడ్డు భద్రత సామాజిక బాధ్యత

- రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ టి.కృష్ణప్రసాద్
- రోడ్డు భద్రతా సదస్సులో డ్రైవర్లకు దిశానిర్దేశం



హైదరాబాద్, ఆంధ్రప్రభ : మానవ తప్పిదం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూభద్రతా నిబంధనలను పాటిస్తూ అవగాహనతో డ్రైవింగ్ చేయడం ఉత్తమమని రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్మెన్, డీజీపీ టి. కృష్ణప్రసాద్ అన్నారు. రాష్ట్ర రవాణా శాఖ, టీఎస్‌ఆర్‌టీసీ సంయుక్తంగా గురువారం నిర్వహించిన రోడ్డు భద్రతా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

వాహనాలు నడిపే సమయంలో రోడ్డు భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించినట్లయితే ప్రమాదాల రేటును గణనీయంగా తగ్గుతాయన్నారు. ప్రమాద రహిత ప్రయాణానికి టీఎస్‌ఆర్‌టీసీ ప్రయాణికుల పట్ల ఎంతో నమ్మకాన్ని చూరగొన్నారన్నారు. గత నాలుగేళ్ళలో ప్రమాదాల సంఖ్య తగ్గిందని, అతి వేగ ప్రమాదాలను నివారించేందుకు మన చేతుల్లోనే ఉంటుందని, టీఎస్‌ఆర్‌టీసీ ప్రమాదాల రేటును తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ప్రమాదాలు జరుగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుం టున్నప్పటికీ ఎవరికి వారు వాహనాలను జాగ్రత్తగా నడపా ల్సిన అవసరం ఎంతైనాఉందని టీఎస్ ఆర్‌టీసీ ఇంచార్జ్ ఎండీ సునిల్ శర్మ అన్నారు. నిబంధనల్ని అతిక్రమిస్తూ డ్రైవింగ్ చేయడం మంచిది కాదని, ఓ చిన్న తప్పిదం వల్ల బాధిత కుటుంబాలు అగాధంలోకి నెట్టి వేస్తాయన్న విషయాన్ని డ్రైవర్ సోదరులు మరవరాదన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ వల్ల సంస్థకు పరోక్షంగా ఎంతో లాభం చేకూరు తుం దన్నారు. ఆయా డిపోలలో అధికారులు, కింది స్థాయి సిబ్బంది సమిష్టిగా సంస్థలో ప్రమాదాల రేటును తగ్గించేం దుకు తగిన చర్యలు తీసుకున్నప్పుడే ఆశించిన ఫలితాలు రాగలవన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానా లకు చేర్చడంలో రోడ్డు భద్రతా సూచనల్ని తప్పక పాటిం చాలని సూచించారు. హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనర్ అంజనీకుమార్ మాట్లాడుతూ, ఆర్టీసీలో బ్యాక్‌బోన్ లాం టిదని, తాను పాఠ శాల నుంచి కళాశాల స్థాయి వరకు బస్సు ల్లోనే ప్రయాణం చేశానని, ఢిల్లీలో కూడా ప్రయాణం కోసం బస్సుల్లోనే ప్రయాణించిన రోజుల్ని గుర్తు చేశారు. పోలీసు శాఖలో పని చేసే డ్రైవర్లకు కూడా టీఎస్‌ఆర్ టీసీలో శిక్షణ పొం దే విధంగా క్యాలెండర్ తయారు చేస్తే బాగుం టుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈడీలు పురుషోత్తం, రవాణా శాఖ జాయింట్ కమిషనర్ పాండురం గనాయక్, విజిలెన్స్ కమిషనర్ రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రమాద రహిత డ్రైవర్లకు నగదు పురస్కారాలను అందించారు.





అనుమతి లేకుండా.. జన్మనిచ్చారే!

ముంబై: తన అనుమతి లేకుండానే తల్లిదండ్రులు జన్మనిచ్చారని ఓ యువకుడు తీవ్రంగా బాధపడుతున్నాడు. తల్లిదండ్రులపై కోర్టులో వ్యాజ్యం వేయాలని కూడా ప్రయత్నిస్తున్నాడు. వినడానికి కాస్తంగా ఆశ్చర్యంగా ఉన్నా ఇది అక్షరాలా నిజం. ముంబై వాసి 27 ఏళ్ల రఫాల్ సమ్యూల్ పునరుత్పత్తి వ్యతిరేకి. తల్లిదండ్రులు సహజ సిద్ధంగా పిల్లలకు జన్మనివ్వడం నేరమని అతడి ఉద్దేశం. పునరుత్పత్తి కారణంగా భూమిపై సహజవనరులకు భారమని, అనేక సమస్యలు ఏర్పడుతున్నాయని సమ్యూల్ భావన. తల్లిదండ్రులంటే తనకు ఇష్టమే కానీ వారి సుఖసంతోషాల కోసమే తనను కన్నారని శామ్యూల్ ఫేస్‌బుక్‌లో ఒక పోస్టు పెట్టాడు. నేనెందుకు బాధపడాలి. ఖచ్చితంగా ఎందుకు పనిచేయాలి. ఎవరి సంతోషం కోసమే నువ్వు పుట్టావు అని పోస్టులో పేర్కొన్నాడు. అయితే ఈ పోస్టును ప్రస్తుతం డిలీట్ చేశాడు. ఈ భూమిపై పునరుత్పత్తి అత్యంత అహం భావమైన చర్య అని ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సమ్యూల్ పేర్కొన్నాడు.



పెళ్లి ఖర్చు రూ.18 వేలే!

విశాఖపట్నం: ఈరోజుల్లో పెళ్లిళ్ల దుబారా ఖర్చు బాగా పెరిగిపోయింది. పెళ్లి కొడుకు, పెళ్లి కూతురు తరపు కుటుంబాలు లక్షలాది రూపాయలను ఖర్చుచేస్తున్నాయి. సంపన్నులైతే కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుండడాన్ని చూస్తున్నాం. అయితే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి పట్నాల బసంత్ కుమార్ తన కొడుకు పెళ్లికి కేవలం రూ. 18 వేలను ఖర్చుచేయనున్నారు. ఈ పెళ్లి ఫిబ్రవరి 10న జరగనుంది. పెళ్లికొడుకు, పెళ్లి కూతురు కుటుంబాలు చెరో రూ. 18 వేలు మాత్రమే ఖర్చుచేయాలని నిర్ణయించాయి. ఈ ఖర్చులోనే మధ్యాహ్న భోజనాలను కూడా పెట్టనున్నారు. దీంతో విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషన్‌గా పని చేస్తున్న బసంత్ కుమార్ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ పెళ్లికి గవర్నర్ నరసింహన్ హాజరుకానున్నారు. దంపతులను ఆశీర్వదించనున్నారు. ఇదే అధికారి బసంత్ కుమార్ 2017లో తన కూతురి పెళ్లి కేవలం రూ. 16,100 ఖర్చుతో జరిపించిన సంగతి తెలిసిందే.

మహాకూటమి కాదది.. మహా కల్తీ



ఏ వ్యవస్థలోనూ మేం జోక్యం చేసుకోలేదు

55 ఏళ్లలో జరగని అభివృద్ధిని 55 నెలల్లో చేసి చూపాం

- రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసి ఎమర్జెన్సీ విధించింది కాంగ్రెస్సే
- మహాత్మాగాంధీ కోరిక తీరుస్తున్నా
- పేదవాడికి ఆయుష్మాన్ భారత్ పథకంతో భరోసా ఇచ్చాం
- ప్రపంచ ఆర్థిక పటంలో భారత్‌ను పైకి తెచ్చాం
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో ప్రధాని మోడీ సమాధానం
- రాష్ట్రపతి ప్రసంగానికి లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: విపక్షాలది మహా కూటమి కాదని, అదొక మహా కల్తీ (మహా మిలావట్) అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివర్ణించారు. కల్తీ సర్కార్ ఎలా ఉంటుందో ప్రజలకిప్పటికే తెలుసని, మరోసారి వారికి అవకాశం ఇవ్వరని అన్నారు. మళ్లీ తమ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మహాకూటమితో దేశ ప్రజలకు ఒరిగేదేమీలేదని, కూటమి నేతలు కనీసం ఒకరినొకరు చూసుకునే పరిస్థితి లేదన్నారు. కోల్‌కతా వేదికగా కలిసిన మహా మిలావట్‌ను దేశ ప్రజలు కోరుకోవడం లేదన్నారు. గురువారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ సుదీర్ఘంగా ప్రసంగించారు. తన ప్రభుత్వ విజయాలను వివరిస్తూనే, ప్రతిపక్షాలపై పదునైన విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అహంకారం వల్ల 400 ఎంపీ స్థానాలున్న పార్టీ 40 స్థానాలకు పడిపోయిందన్నారు. అదే రెండు స్థానాలున్న తమ పార్టీ పరిశ్రమతో 282 స్థానాలకు పెరిగిందని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ హయాంలో ఎన్నికైన ప్రభుత్వాలను రద్దుచేశారని, ఎమర్జెన్సీ విధించారని గుర్తు చేశారు. తాము వ్యవస్థలను నాశనం చేస్తున్నామన్న వాదనలో వాస్తవం లేదన్న విషయాన్ని గ్రహించాలని అన్నారు.

దేశంలో కాంగ్రెస్ పార్టీ గత 55 ఏళ్ల పాలనలో చేయలేని అభివృద్ధిని తాము 55 నెలల్లో చేసి చూపించామని అన్నారు. గత యూపీఏ హయాంలో కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. తనను వ్యతిరేకించే క్రమంలో కాంగ్రెస్ పార్టీ దేశానికి నష్టం చేస్తోందని అన్నారు. తాము ఏ వ్యవస్థల్లోనూ జోక్యం చేసుకోలేదే వాటికవే స్వతంత్రంగా పనిచేసుకుంటాన్నాయన్నారు. తమ ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేస్తోందని విపక్షాలు ఆరోపణల్లో నిజంలేదన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ దేశ సైన్యాన్ని, ఎన్నికల సంఘాన్ని, సుప్రీంకోర్టును అగౌరవపరిచేలా వ్యవహరించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన విమర్శలు దొంగే, దొంగ... దొంగ అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. న్యాయవ్యవస్థను భయపెట్టేలా కాంగ్రెస్ పార్టీ వ్యాఖ్యలు చేస్తోందన్నారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనతో తమ ప్రభుత్వ 55 నెలల పాలనను పోల్చి చూడాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ 55 ఏళ్ల కాలంలో అధికారం కోసం పాకులాడితే తాము ఈ 55 నెలలు దేశం కోసం పనిచేశామని అన్నారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌ను బలోపేతం చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం రాఫెల్ యుద్ధ విమానాల డీల్‌పై వివాదాలు సృష్టిస్తోందన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన నీతివంతమైన పాలన అందిస్తున్నామని అన్నారు. దేశ రక్షణకు ప్రాణాలర్పించే సైన్యం కోసం ప్రభుత్వం ఎటువంటి చర్యలకైనా సిద్ధంగా ఉందన్నారు.. సైన్యం యుద్ధ సామర్థ్యం పెంచేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామన్నారు. సైన్యానికి నాణ్యమైన ఆయుధ సంపత్తి అందించామని వివరించారు.

ముప్పయేళ్ల తర్వాత 2014లో పూర్తి మెజారిటీ ప్రభుత్వం వచ్చిందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. అయితే ఇప్పుడు మహా కల్తీ కూటమి మిలావట్ ఏర్పడుతోందని ఎద్దేవా చేశారు. గతంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం 50 సార్లు ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను రద్దుచేసిందని గుర్తు చేశారు. కమీషన్లు లేదని డిఫెన్స్ డీల్ చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు లేదన్నారు. చాచా, మామాలకు లూటీ చేసి ఇచ్చిందని దాంతో వారంతా బినామీ పేర్లతో విదేశాల్లో ఆస్తులు కొనుక్కుంటున్నారని రాబర్ట్ వాద్రానుద్దేశించి పరోక్షంగా అన్నారు. భారత సైన్యానికి కనీస సౌకర్యాలు, ఆయుధాలు కూడా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. పొరుగుదేశాలు తమ సైన్యాన్ని బలోపేతం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టిచుకోకపోవడం నేరం కిందికే వస్తుందని అన్నారు. కామన్వెల్త్ ఆటల్లో ఆటగాళ్లు పతకాల కోసం శ్రమిస్తుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం దోచుకోవడానికి శ్రమించారని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ ముక్త్ భారత్ అనేది మహాత్మాగాంధీ కోరిక అని దానినే తాను సాకారం చేస్తున్నాని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరడమంటే ఆత్మహత్య చేసుకోవడమేనని నాడు డాక్టర్ అంబేద్కర్ అభిప్రాయపడ్డారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో వందశాతం విద్యుద్దీకరణ పూర్తి చేశామని వివరించారు. పదికోట్ల మరుగుదొడ్లను నిర్మించామని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పథకంతో అతి తక్కువ కాలంలోనే 11లక్షల మంది దీని ద్వారా చికిత్స పొందారని చెప్పారు.

పేదవాడికి రోగమొస్తే భయపడాల్సిన పనిలేదని, ఆయుష్మాన్ భారత్ పథకం వారికి భరోసానిచ్చిందని వివరించారు. 55 ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం 12 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఇస్తే, తమ ప్రభుత్వం 55 నెలల్లో 13 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిందని ప్రధానమంత్రి తెలిపారు. వ్యవసాయం, ఆర్థిక, పారిశ్రామిక, విదేశీ పెట్టుబడులు ఇలా అన్ని రంగాల్లో ఊహించనంత ప్రగతిని తమ ప్రభుత్వం సాధించిందని వెల్లడించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వస్థానంలో ఉన్న భారత్‌ను తాము ఆరోస్థానంలో నిలబెట్టామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తొలిసారిగా ఓటువేసే యువత అంతా నూతన భారత్‌ను రూపొందించేందుకు తోడుగా నిలవాలని అభ్యర్థించారు. ప్రధానమంత్రి ప్రసంగం అనంతరం లోక్‌సభ రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి ఆమోదం తెలిపింది.

రాజ్యసభలో ముందుకుసాగని కార్యక్రమాలు

యూనివర్సిటీ నియామకాల్లో 13 పాయింట్స్ రోస్టర్ విధానంపై రాజ్యసభ దద్దరిల్లింది. ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ విపక్ష సభ్యులు సభ కార్యక్రమాలను అడ్డుకున్నారు. గురువారం ఉదయం సభ ప్రారంభం కాగానే సమాజ్‌వాదీ పార్టీ సభ్యులు ఈ అంశాన్నిలేవనత్తారు. దీంతో అంశంపై చర్చకు రాజ్యసభ చైర్మన్ వెంకయ్య నాయుడు అనుమ తించారు.యూనివర్సిటీ నియామకాల్లో 13 పాయింట్స్ రోస్టర్ విధానం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని రాంగోపాల్ యాదవ్ అన్నారు. ఈ విధానం ద్వారా నియామకాలను చేపట్టేందుకు యూనివర్సిటీలు అడ్వర్టైజ్‌మెంట్లు ఇస్తున్నారని సభ ద ష్టికి తెచ్చారు. ఇందులో సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం దక్కలేదన్నారు. ప్రభుత్వం దాఖలు చేసే రివ్యూ పిటీషన్ వల్ల ఉపయోగం లేదన్నారు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేకంగా ఓ బిల్లు తీసుకురావాలని డిమాండ్ చేశారు. అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లపై రాత్రికి రాత్రే బిల్లు తెచ్చిన ప్రభుత్వం ఈ బిల్లు ఎందుకు తేవడం లేదని ప్రశ్నించారు. విపక్ష పార్టీలన్నీ ఈ వాదనక ు మద్దతిచ్చాయి. ఈ అంశంపై కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ సమాధానమిచ్చారు. యూనివర్సిటీల్లో 13 పాయింట్స్ రోస్టర్ విధానాన్ని తమ ప్రభుత్వం తీసుకురాలేదని చెప్పారు. కోర్టు ఉత్తర్వులతో ఇది తయారైందన్నారు. దీని రద్దు చేయాలని తాము రివ్యూ పిటీషన్ కూడా దాఖలు చేశామని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరగొద్దనేది తమ ఉద్దేశమని వివరించారు. అయితే ప్రభుత్వం వాదనతో సంత ప్తి చెందని ఎస్సీ సభ్యులు సభా కార్యక్రమాలను అడ్డుకున్నారు. దాంతో సభా కార్యక్రమాలను శుక్రవారానికి వాయిదా పడ్డాయి.





నితిన్ గడ్కరీకి ఊహించని ప్రశంసలు

కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ పనితీరును యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ప్రశంసించారు. గురువారం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో వరదల వల్ల పాడైన రోడ్ల పునర్మిర్మాణంపై అడిగిన ప్రశ్నలకు గడ్కరీ సమాధానం ఇచ్చారు. పార్టీలతో సంబంధం లేకుండా ఎంపీలందరి నియోజకవర్గాల్లో రోడ్ల పనులు పూర్తి చేశామని తెలిపారు. దీనిపై ఎంపీలంతా ప్రశంసిస్తున్నారని చెప్పారు. దీనికి బీజేపీ ఎంపీలంతా బల్లలు చరిచి అభినందనలను తెలిపారు. గడ్కరీ కృషికి సభ అభినందనలు తెలపాలని మధ్యప్రదేశ్ కు చెందిన బీజేపీ ఎంపీ గణేష్ సింగ్ స్పీకర్ సుమిత్ర మహాజన్‌కు విజ్ఞప్తి చేశారు. దాంతో సభలోనే ఉండి సమాధానాలు వింటున్న యూపీఏ ఛైర్ పర్సన్ సోనియాగాంధీ, గడ్కరీని అభినందిస్తూ బల్లలు చరిచారు. లోక్ సభలో కాంగ్రెస్ పక్ష నేత మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ఎంపీలందరూ బల్లను చరుస్తూ గడ్కరీని అభినందనలు తెలపడం విశేషం. గతంలో తన రాయ్‌బరేలీ తన నియోజకవర్గంలో రహదారుల సమస్యపై సానుకూలంగా స్పందించారని ధన్యవాదాలు తెలుపుతూ గడ్కరీకి సోనియా లేఖ రాశారు. ఇటీవల గడ్కరీచేస్తున్న కామెంట్లను సైతం రాహుల్‌గాంధీ ప్రశంసిస్తుండం గమనార్హం.

వనమంతా జనం

- కిక్కిరిసిన కెస్లాపూర్ గిరిజన దర్బార్
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ నృత్యాలు





ఇంద్రవెల్లి, ప్రభన్యూస్: ఆదివాసుల ఆరాధ్యదైవం నాగోబా జాతరకు జనం భారీగా వచ్చి గురువారం మొక్కులు తీర్చుకున్నారు. భక్తులతో ఎక్కడ చూసిన విపరీతమైన రద్దీ కనిపించింది. ఆదిలాబాద్ నాలుగు జిల్లాల అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొని దర్బార్‌ను విజయవంతం చేశారు. దర్బార్‌లో జడ్పీచైర్మన్ శోభారాణి, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదివాసులనుద్దేశించి మాట్లాడారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన కెస్లాపూర్ నాగోబా జాతర సంప్రదాయ సంస్కృతుల్లో ఎలాంటి తేడా లేకుండా అర్ధరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆదివాసుల అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలను అందించడానికి ముందుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆదివాసుల యువతీ యువకులు చదువుపై ధ్యాస పెట్టి జీవితాల్లో వెలుగు తీసుకురావాలన్నారు. కాగజ్‌నగర్ పేపర్ మిల్లు ప్రారంభించినందుకు మొక్కులు తీర్చుకున్నానని కోనేరు కోనప్ప తెలిపారు. ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుంచి సంప్రదాయ విధి విధానాలను చెదరగొట్టకుండా దర్బార్ నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రపంచానికి గోండి తెలియజేయడానికి హేమన్ డార్ఫ్‌తోపాటు మైకేల్ యార్క్ సేవలను కొనియాడా రు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలోనే 95 ఆదివాసీ మందిరాలకు నిర్మాణానికి అనుమతించిందని, భూ సమస్యలపై ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కరిస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ దివ్యదేవరాజన్ మాట్లాడుతూ ఆదివాసీ గోండి భాష చాలా తీపికరమైందని దీనికై ఈ భాషను నేర్చుకోవడం నా అదృష్టమన్నారు. ఇతర దేశాల్లో సైతం ఆదివాసులపై ఉన్న ప్రేవ ు చాటుకుందన్నారు. ఇప్ప చెట్లలో పెర్సాపేన్ దేవుడు ఉంటాడని ఆదివాసుల నమ్మకాన్ని ఆదివాసులు చెట్టును నాటుతూ వ్యవసాయ పొలాల్లో మొక్కలను కాపాడాలని అన్నారు. ఆదివాసుల ముఖ్యనినాదం జల్ జంగల్ జమీన్‌తో పాటు మరొకటి ఉందని అది విద్య అని అన్నారు. జిల్లా ఎస్పీ విష్ణు ఎస్ వారియర్ మాట్లాడుతూ గోండి భాష జిల్లా పాలనాధికారి ద్వారా నేను సైతం నేర్చుకున్నానని, జిల్లాలోని నేరాలను అధికారుపరిధిలో పరిష్కరించడం జరిగిందని అన్నారు. వెయ్యి మంది ఆదివాసీయువకులకు శిక్షణ ఇచ్చి 800ల మంది ఉత్తీర్ణత పొందడం సంతోషంగా ఉందని అన్నారు. మైకెల్ యార్క్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి రాజ్ గోండ్ సంస్కృతి ఎంతో అధ్యయనించాల్సిందిగా ఉందని అన్నారు. దీనికై ఆన్‌లైన్ సదుపాయం ఉండటం వల్ల ఉచితంగా ఫోటో గ్రాఫిలతో పాటు చరిత్రను తెలుపడం జరుగుతుందని అన్నారు. 1976లో అప్పట్లో ఆసిఫాబాద్ జిల్లాలోని జోడేఘాట్ ప్రాంతంలో పాఠశాలను ప్రారంభించి మేము సహచరులతో ఉపాధ్యాయ ులు ుగా పనిచేశానని అన్నారు.

కలెక్టర్ నోట.. గోండి మాట

ఆదివాసుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ ఎల్లప్పుడు ఆదివాసులతోనే మమేకమవుతారు. అందుకే ఆమెను ఆదివాసులు ఆత్మీయురాలిగా భావిస్తారు. గురువారం నాగోబా దర్బార్‌లో జిల్లా కలెక్టర్ దివ్య గోండి భాషలో అనర్గళంగా మాట్లాడి అడవి బిడ్డల మనసును దోచుకున్నారు. గోండిలోనే ప్రశ్నలు వేస్తూ గోండి భాషలోనే సమాధానాలిస్తూ ఆదివాసుల జీవన ప్రమాణాల్లో మార్పులు తీసుకువచ్చేందుకు చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఆదివాసుల సంస్కృతి చాలా గొప్పదని సంస్కృతిని ప్రతీ ఒక్కరు కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అడవులకు, ఆదివాసులకు అవినాభావ సంబందం ఉందని, అడవులుంటేనే ఆదివాసుల మనుగడ ఉందని అన్నారు. అడవులను కాపాడుకునే బాధ్యత ఆదివాసులదేనని అన్నారు. ఎజెన్సీ ప్రాంతాల్లో పీసా చట్టం అమలు కోసం పీసా కమిటిలను ఏర్పాటు చేస్తామని అన్నారు. పీసా కమిటిలు అడవులను కాపాడే బాధ్యత తీసుకోవాలని అన్నారు. అడవులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అడవుల నరికివేతతో ఇతర ప్రాంతాలకు పారిపోయిన పులులు మళ్లీ ఆదిలాబాద్ అడవుల్లోకి రావాలని అన్నారు. ఆస్థాయిలో అడవులు అభివృద్ధి చేస్తామని అన్నారు.

అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు

దర్బార్ సందర్భంగా పలు శాఖల ద్వారా నిర్వహించిన సంస్కృతికకార్యక్రమాలు అలరించాయి. విద్యార్థుల నృత్యాలు మంత్ర ముగ్దులను చేశాయి. నాటికలు భక్తిపాటల పై చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు వేదికపై ఆడిపాడారు. ఆదివాసీ గిరిజనులు ఆచార వ్యవహారాలు తీవ్ర సంప్రదాయ నాటికలను ప్రదర్శించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై పాటల ద్వారా వివరించారు. ఈనృత్యాలను అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు , ప్రజలు ఎంతో ఆసక్తిగా తిలకించారు.

దరఖాస్తుల స్వీకరణ

నాగోబా జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజాఫిర్యాదుల విభాగంలో ఉమ్మడి జిల్లాల నుంచి దరఖాస్తులతో తరలి వచ్చిన ఆదివాసీ గిరిజనుల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు.

పోటెత్తిన భక్తులు

ప్రజాదర్బార్ , గిరిజన దర్బార్ ఉన్నందున రెండుగంటల ప్రాంతంలో ఆదివాసులతో పాటు గిరిజనేతరులతో జాతర ప్రాంతం కిటకిటలాడింది. జాతరలో భక్తుల సందడితో రద్దీగా మారింది.

ఏపీకిచ్చిన వాగ్దానాలు విస్మరించారు



ఢిల్లీ కంటే మెరుగైన రాజధాని నిర్మిస్తామన్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్‌ను విస్మరించారని టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం బ్యాండ్ ఎయిడ్ బడ్జెట్ ప్రవేశపెట్టిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి జవాబుదారీతనం లేకుండా ప్రవేశపెట్టారని అన్నారు. సంక్షోభంలో ఉన్న రైతులకు రోజుకు 17 రూపాయలిస్తే వారి కష్టాలు ఎలా తీరుతాయని ప్రశ్నించారు. రైతుల ఆదాయాన్ని రెండింతలు చేసేందుకు మరో యాభై ఏళ్లు పడుతుందన్నారు.అయిదేళ్లలో ప్రభుత్వంపది కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నెరవేర్చలేదన్నారు.అయితే ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టిందన్నారు. భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశాన్ని సంకుచితత్వంపై నడిపిస్తున్నారని విమర్శించారు. అంతకుముందు పార్లమెంటు ప్రారంభానికి ముందే ఉదయం టీడీపీ ఎంపీలు గాంధీ విగ్రహం వద్ద ధర్నాకు దిగారు. విభజన చట్టం హామీలు నెరవేర్చాలని నినాదాలు చేశారు.

మన్నవరం ఎన్‌బీపీపీఎల్‌ను తరలించట్లేదు



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : చిత్తూరు జిల్లా, మన్నవరంలోని ఎన్టీపీసీబీ - హెచ్‌ఈఎల్ పవర్ ప్రాజెక్టును గుజరాత్‌కు తరలించే ప్రతిపాదనేదీ లేదని భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి బాబుల్ సుప్రియో గురువారం రాజ్యసభలో ప్రకటించారు. వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన జవాబిచ్చారు. రెండు దశల్లో రూ. 600 కోట్ల పెట్టుబడులతో ఈ సంస్థ వ్యాపార కార్యకలాపాలను విస్తరించాలని 2010లో ప్రణాళికను రూపొందించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. తొలి దశ కింద 1200 కోట్ల రూపాయల పెట్టుబడితో ఈపీసీ ప్రాతిపదికన ప్రాజెక్టులను చేపట్టడంతోపాటు కోల్ హ్యాండ్లింగ్, యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌ల నిర్మాణానికి అవసరమయ్యే పరికరాల తయారీని చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే రెండో దశ కింద 4,800 కోట్ల రూపాయల పెట్టుబడులతో బాయిలర్, టర్బైన్, జెనరేటర్ల (బీటీజీ) తయారీ యూనిట్లను నెలకొల్పాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. మార్చి 2011లో జరిగిన ఎన్‌బీపీపీఎల్ బోర్డు సమావేశంలో దేశంలో నెలకొన్న వ్యాపార అవకాశాలపై సమీక్ష జరిగింది. అప్పటికే దేశంలో బీటీజీ ఎక్విప్‌మెంట్ తయారీ రంగంలోకి అనేక జాయింట్ వెంచర్ కంపెనీలు ప్రవేశించడం వలన తీవ్రపోటీ నెలకొన్నట్లు సమీక్షలో గుర్తించిన యాజమాన్యం తమ వ్యాపార కార్యకలాపాలను తొలిదశకు మాత్రమే పరిమితం చేయాలని నిర్ణయించుకున్నట్లు మంత్రి తెలిపారు. దీనికి తోడు 2011-12 మధ్య కాలంలో దేశీయ పవర్ రంగంలో పెట్టుబడులు గణనీయంగా తగ్గిపోయాయి. ఫలితంగా ఆర్డర్ల సంఖ్య కూడా తగ్గింది. దీంతో ఎన్‌బీపీపీఎల్ తొలి దశ పెట్టుబడులపై తిరిగి దృష్టి సారించవలసిన అవసరం ఏర్పడింది. 2015లో రూపొందించిన ఫీజిబిలిటీ నివేదిక ప్రకారం తొలి దశలో 363.94 కోట్లు మాత్రమే పెట్టాలని నిర్ణయించినట్లు మంత్రి బాబుల్ సుప్రియో వివరించారు. ఎన్‌బీపీపీఎల్‌లో 2018 డిసెంబర్ చివరి నాటికి 130 కోట్లు పెట్టుబడిగా పెట్టినట్లు మంత్రి చెప్పారు.

ఆలిని ముక్కలుముక్కలుగా కోసి..



చెన్నై: తమిళనాడుకు చెందిన సినీ నిర్మాత బాలక్రిష్ణ తన భార్యను హత్య చేశా డు. అనంతరం మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా కోశాడు. శరీర భాగాలను ప్లాస్టిక్ కవర్లలో చుట్టి నగరంలోని పలు చెత్త కుండీలలో పాడేశాడు. మృతదేహానికి సంబంధించిన అవశేషాలను గత నెలలో గుర్తించారు. మృతురాలి శరీరంపై ఉన్న పచ్చబొట్టు ఆధారంగా మృతదేహాన్ని గుర్తించారు. బాలక్రిష్ణ భార్య సంధ్య(37) అని పోలీసులు తేల్చారు. రెండు వారాల క్రితం నిందితుడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. జనవరి 19న ఈ హత్య జరిగింది. మృత దేహంపై ఉన్న రెండు పచ్చబొట్లు, ఓ బంగ్లా గురించి ప్రచారం చేశాం. ఈ ఆనవాళ్లను గుర్తించిన మృతురాలి తల్లి అనుమానం వ్యక్తం చేసింది. తన కూతురికి అనుమానం వ్యక్తం చేసింది. ఈ కోణంలో దర్యాప్తు జరిపిన పోలీ సులకు వాస్తవం తెలిసింది. తానే హత్యకు పాల్పడ్డానని నిందితుడు అంగీ కరించాడు. సంధ్యపై నమ్మకం లేకపోవడంతోనే హత్య చేశానన్నాడు. మిగ తా శరీర భాగాలను ఎక్కడ పడేశాడనే విషయాలను కూడా అధికారులు కనుగొన్నారు. ఇదిలావుండగా మృతురాలు సంధ్య నటి కావాలని కలలు కంది. తూత్తుకుడికి చెందిన వీరిద్దరికీ 2000 సంవత్సరంలో పెళ్లి జరిగింది. నిందితుడు బాలక్రిష్ణకంటే మృతురాలు 14 సంవత్సరాలు చిన్నదని పోలీసులు వెల్లడించారు.

భార్యపై పైశాచికత్వం..



బారెల్లీ: భర్త తండ్రి మావయ్యను పెళ్లి చేసుకోవాలంటూ ఓ మహిళను ఒత్తిడి చేసిన ఘటన ఉత్తరప్రదేశ్‌లోని బారెల్లీలో వెలుగులోకి వచ్చింది. పిల్లలు పుట్టడం లేదనే కారణంగా ఓ భర్త తన భార్యకు 2017లో ట్రిపుల్ తలాక్ చెప్పాడు. కొంతకాలం గడిచిన తర్వాత మనసు మార్చుకోవాలని బాధిత మహిళ కుటుంబ సభ్యులు మాజీ భర్తను కోరారు. మళ్లీ పెళ్లి చేసుకునేందుకు అతడు ఒక నిబంధన విధించాడు. తన తండ్రికి నిఖా హలాల చెప్పాలని డిమాండ్ చేశాడు. అంటే మామయ్యను పెళ్లి చేసుకోవాలన్నాడు. మావయ్యకు నిఖా హలాల చెప్పేందుకు బాధితురాలు తిరస్కరించింది. దీంతో మత్తు మందు ఇచ్చి నిఖా హలాల జరిపించారు. పది రోజులపాటు బాధితురాలిపై అత్యాచారం చేశాడు. అనంతరం నిందితుడు మళ్లీ భర్త పెళ్లి చేసుకునేందుకు వీలుగా విడాకులు ఇచ్చాడు. అయితే భర్త చిన్న సోదరుడిని పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేస్తుండడంతో బాధితురాలి కుటుంబం కోర్టును ఆశ్రయించింది. ఈ విషయాన్ని బాధితురాలి సోదరి అఫిడవిట్‌లో వెల్లడించడంతో కేసు విచారణలో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. 2009లో పెళ్లి జరిగింది. కానీ పిల్లలు పుట్టుకపోవడంతో భర్త, అతడి సోదరులు కూడా నా సోదరిపై చేతులు వేశారు. ఈ కేసుపై ఫిబ్రవరి 15న విచారణ జరగనుంది. బాధితురాలి భర్త, సోదరుడు, తండ్రిపై పలు సెక్షన్ కింద కేసులు నమోదయ్యాయి.

బంగ్లా పోలీసులకు కేంద్రం షాక్!



న్యూఢిల్లీ: పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న పోలీస్ ఉన్నతాధికారులకు కేంద్ర ప్రభుత్వం షాకివ్వనుంది. వారికి ప్రదానం చేసిన మెడల్స్‌ను వెనక్కి తీసుకోవడంతోపాటు, కేంద్ర డిప్యుటేషన్ నుంచి దూరంగా పెట్టాలని నిర్దిష్ట ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. యూనిఫామ్ సర్వీసుల్లో సేవలు అందిస్తున్న అధికారులు ఓ రాజకీయ పార్టీ నిర్వహించే ధర్నాలో పాల్గొనడంపై కేంద్రం తీవ్ర ఆగ్రహంతో ఉంది. ధర్నాలో పాల్గొన్న పోలీస్ బాస్‌ల జాబి తాలో పశ్చిమ బెంగాల్ డీజీపీ వీరేంద్రతో పాటు వినీత్ కమార్ గోయల్ (ఏడీజీ, డైరెక్టర్, సెక్యూరి టీ), అనూజ్ శర్మ (ఏడీజీ లా అండ్ ఆర్డర్), గ్యాన్ వంత్ సింగ్ (సీపీ, విధాన్‌నగర్), సుప్రతిమ్ సర్కార్ (సీపీ) తదితరులున్నారు. ఇదిలావుండగా, వివాదానికి కారణమైన కోల్‌కతా పోలీస్ కమిషనర్ రాజీవ్ కమార్ అఖిల భారత సర్వీసు (ప్రవర్తనావళి) నిబంధనావళిలోని 3(1), 5(1), 7 రూల్స్‌ను ఉల్లంఘించినట్లు కేంద్రం పేర్కొంది. రాజీవ్ కుమార్‌పై చర్యలపై కేంద్రం నుంచి అభ్యర్థన రాలేదని మమత తోసిపుచ్చారు. గతంలో లైంగిక వేధింపుల ఆరోపణ ల నేపథ్యంలో హర్యానా కేడర్ ఐపీఎస్ అధి కారి ఎస్‌పీఎస్ రాథోర్ మెడల్స్‌ను హోంశాఖ వెనక్కి తీసుకుందని ఐపీఎస్ అసోసియేషన్ సభ్యుడొకరు వెల్లడించారు.

హెల్మెట్లతో విలేకరులు



రాయ్‌పూర్: భారతీయ జనతాపార్టీ మీడియా సమావేశంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. సాధారణంగా మైక్‌లు, కెమేరాలతో వెళ్లాల్సిన విలేకరులు, తలకు హెల్మెట్ ధరించి వెళ్లారు. ఇటీవల భాజపా నేతలు ఓ విలేకరిపై దాడిచేసినందుకు నిరసనగా హెల్మెట్లతో వెళ్లినట్లు తెలుస్తోంది. రాయ్‌పూర్‌లో స్థానిక భాజపా నేతలు నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఇటీవల జరిగిన ఘటనకు నిరసనగా హెల్మెట్లు పెట్టుకున్నాం. మళ్లీ మాపై దాడిచేసినా ప్రమాదం జరగకుండా ఉండేందుకే ముందస్తు జాగ్రత్త వహించామని విలేకరులు పేర్కొన్నారు. గతశనివారం ఓ మీడియా సమావేశంలో జర్నలిస్టు సుమన్ పాండేపై కొందరు భాజపా నేతలు దాడి చేశారు. ఈ ఘటనలో అతడి తలకి గాయమైంది. ఈ ఘటనపై విలేకరులు ఆందోళన చేపట్టారు. బాధ్యులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పాండే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దాడికి పాల్పడిన భాజపా నేతలను అరెస్టు చేశారు.

గోశాలలకు రూ.612.6 కోట్లు

లక్నో: యోగీ ఆదిత్యనాథ్ ప్రభుత్వం గురువారం అసెంబ్లీలో 2019-20 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.4.79 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆర్థిక శాఖ మంత్రి రాజేష్ అగర్వాల్ బడ్జెట్‌ను చదివి వినిపించారు. గోశాలల నిర్వహణ కోసం బడ్జెట్‌లో రూ.612.6 కోట్లను కేటాయించారు. మరిన్ని గోశాలలు నిర్మించేందుకు యోగీ సర్కార్ ఆమోద ముద్ర వేసింది. పలు జిల్లాల్లో రైతులు పంట నష్టం పోయారు. స్కూళ్లు, వైద్యశాలలు శిథిలావస్థకు చేరుకోవడంతో వారికి ఊరటనిచ్చేలా బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో గోశాలలు నిర్మించేందుకు రూ.247.60 కోట్లు కేటాయించినట్టు ఆర్థిక శాఖ మంత్రి రాజేష్ అగర్వాల్ ప్రకటించారు. పట్టణ ప్రాంతాల్లో కన్హా గోశాల పేరుతో పథకం తీసుకొచ్చి రూ.200 కోట్లు కేటాయించడం జరిగింది.



కాంగ్రెస్, సీపీఐ ఆఫర్ నిజమే

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయబోతున్నట్లు వస్తున్న కథనాలను సుప్రీం మాజీ సీజే కురియన్ జోసెఫ్ కొట్టిపారేశారు. ప్రస్తుతానికైతే కేరళ నుంచి పోటీచేసే ఉద్దేశం తనకు లేదని స్పష్టం చేశారు. సీపీఐ (ఎం) నాయకత్వంలోని ఎల్‌డీఎఫ్, కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ తనకు ఎంపీ టిక్కెట్ ఆఫర్ చేసిన మాట నిజమే. నాలుగు స్థానాల్లో ఎక్కడైనా పోటీ చేయొచ్చని ఛాయిస్ ఆప్షన్ కూడా ఇచ్చాయి. కొట్టాయం, ఎర్నాకుళం, త్రిస్సూర్, చాలకుడి నియోజకవర్గాలను ఆఫర్ చేశాయి. అయితే ఎన్నికల బరిలోకి దిగే ఉద్దేశం నాకు లేదని వారికి స్పష్టంగా చెప్పానని కురియన్ వెల్లడించారు. గతేడాది నవంబర్‌లో పదవీ విరమణ పొందిన కురియన్, తిరిగి ఢిల్లీకి వెళ్లి న్యాయవృత్తిలోనే సేవలు అందిస్తానని, ఆర్బిట్రేషన్, మెడిటేషన్, కాన్సిలియేషన్, లీగల్ ఒపీయన్ వ్యాపకాలతో గడుపుతానని ఇదివరకే చెప్పారు. వివాదాస్పదుడిగా, సమర్థుడిగా గుర్తింపు పొందిన కురియన్‌ను తమ పార్టీ తరఫున పోటీకి నిలబెట్టడం ద్వారా సెక్యులర్ ఇమేజీతో మోడీని ఎదుర్కోవచ్చని ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ భావించాయి.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

10 మంది మావోలు మృతి



(మొదటిపేజీ తరువాయి)

ముమ్మర కూంబింగ్ నిర్వహిస్తుండగా ఇంద్రావతి నది సమీపంలోని అబూజ్‌మడ్ ప్రాంతంలో డీఆర్‌జీ , ఎస్‌టీఎఫ్ సిబ్బందిపై మావోయిస్టులు ఒక్కసారిగా కాల్పులు జరిపారు. దీంతో భద్రతా దళాలు ఎదురుకాల్పులు జరిపి పది మంది మావోయిస్టులను మట్టుపెట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కాల్పులు కొనసాగుతూనే ఉన్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ దళాలు స్వయం గా పాల్గొని ఎన్‌కౌంటర్‌లో పై చేయి సాధించారు. ముందుగా మావోలకు సంబంధించిన సమాచారం అందడంతో సాయుధ బలగాలు రంగంలోకి దిగి మావోలపై ఒక్కసారిగా విరుచుకు పడ్డారు. ఇదిలా ఉండగా ఈ ఎన్‌కౌంటర్‌లో సుమారు 10 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు బీజాపూర్ ఎస్‌పి మోహిత్‌గార్గ్ ధృవీకరించారు. సంఘటనా స్థలంలో 11 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి తెలియజేశారు. దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో బీజాపూర్ ఎన్‌కౌంటర్ మృతుల వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడి కాలేదు. శుక్రవారం నాటికి పోలీసు ఉన్నతాధికారులు తిరిగి వచ్చి ఎన్‌కౌంటర్ వివరాలను తెలియజేసే అవకాశం ఉంది. తాజా ఎన్‌కౌంటర్‌తో ఏవోబీలో కూడా సాయుధ బలగాలు అప్రమత్తమయ్యాయి. చెక్‌పోస్టులు, సమస్యాత్మక ప్రాంతాల్లో కూంబింగ్‌లను ముమ్మరం చేశాయి.

ప్రియాంకకు తోడుగా రాహుల్

లక్నో: తూర్పు ఉత్తరప్రదేశ్ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి హోదాలో ప్రియాంక గాంధీ చేపట్టనున్న తొలి పర్యటనకు కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ తోడు గా వెళ్లనున్నారు. ఫిబ్రవరి 11 నుంచి 14 వరకూ ఉత్తరప్రదేశ్‌లో ప్రియాంక పర్యటన కార్యక్రమం ఉం ది. తొలుత లక్నోలో రోడ్‌షో నిర్వహించి, అనంతరం పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఆమె భేటీ అవుతా రు. ప్రస్తుతం ఆమె పరిధిలో ఉన్న 40 లోక్‌సభ స్థానాల్లో భాజపా కంచుకోటలుగా చెప్పు కొనే స్థానాలున్నాయి. వాటిలో ప్రధాని నరేంద్రమోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఎంపీగా పనిచేసిన గోరఖ్‌పూర్ సీట్లు కీలకమైనవి. ఉత్తరప్రదేశ్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, జ్యోతిరాదిత్య సింధియాతో ఆమె మంగళవారమే చర్చలు జరిపారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్రంలో ఓ వైపు ప్రియాంకతో, మరోవైపు యువతను ఆకర్షించగలిగే సమర్థత ఉన్న నాయకుడు జ్యోతిరాదిత్య సింధియాతో ప్రచారం పార్టీకి లాభిస్తుందని భావిస్తున్నారు.



న్యూఢిల్లీ: కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శుల సమావేశంలో ప్రియాంక, జ్యోతిరాదిత్య



రైతులకు ఆర్బీఐ వరం

• ఎలాంటి పూచీకత్తు లేకుండానే రూ. 1.6 లక్షల వరకు రుణాలు • రూ. 60 వేల మేరకు పరిమితి పెంపు • సన్న, చిన్నకారు రైతులకు లబ్ధి

ముంబై: ఎన్నికల వేళ రైతులపై వరాల వాన కురుస్తోంది. మొన్నటికి మొన్న మధ్యంతర బడ్జెట్‌లో కేంద్రం రూ. 6000 వేల గ్రాంటును ప్రకటించగా, తాజాగా భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్‌బీఐ) అన్నదాతపై మరింత కరుణ చూపింది. గురువారం ఆర్‌బీఐ ప్రకటించిన పరపతి సమీక్షలో రైతులకు మరో కానుక అందించింది. ఎలాంటి పూచీకత్తు అవసరం లేకుండానే రూ.1.6 లక్షల వరకు వ్యవసాయ రుణాలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఇప్పటి వరకు లక్ష రూపాయలుగా ఉన్న ఈ రుణపరిమితిని, రూ.1.6 లక్షలకు పెంచుతున్నట్లు వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆరో ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను కేంద్ర బ్యాంకు ప్రకటించింది. హామీ రహిత వ్యవసాయ రుణాల పరిమితిని రూ. లక్ష వరకు పెంచుతూ 2010లో ఆర్‌బీఐ నిర్ణయం తీసుకుంది.ఈ సందర్భంగా వ్యవసాయ రుణాల అంశాన్ని ప్రస్తావించింది. 'ద్రవ్యోల్బణం, పెరుగుతున్న పెట్టుబడి వ్యయాలను దృష్టిలో పెట్టుకుని ఎటువంటి హామీ లేకుండా ఇచ్చే వ్యవసాయ రుణాల పరిమితిని రూ.1.6లక్షల వరకు పెంచుతున్నాం. చిన్న, సన్నకారు రైతులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. రెగ్యులేటరీ పాలసీ నిర్ణయాల అమలు చేయాలని త్వరలోనే అన్ని బ్యాంకులకు ఆదేశాలు జారీ చేస్తామని చెప్పింది. ఇటీవలి సంవత్సరాల్లో వ్యవసాయ రుణాల వృద్ధిరేటు పెరుగుతూ వస్తోంది. ఈ క్రమంలో వ్యవసాయ రుణాలకు సంబంధించి, కవరేజీ పరిధి వంటి విషయాల్లో ప్రాంతీయ అసమానతలు ఉన్నాయి. వీటికితోడు మూలధన సమీకరణలో దీర్ఘకాల వ్యవసాయ రుణాల సమస్యలు కూడా పరిష్కరించాల్సి ఉందని ఆర్‌బీఐ అభిప్రాయపడింది. ఇందుకోసం అంతర్గత కార్యాచరణ బృందాన్ని (ఐడబ్ల్యూజీ) ఏర్పాటు చేస్తున్నామని, నిర్దిష్ట పరిష్కారాలు, విధానపరమైన మార్గదర్శకా లను ఐడబ్ల్యూజీ సూచిస్తుందని ఆర్‌బీఐ పేర్కొంది.

మోడీ జీ.. చర్చకు సిద్ధమా?

జాతీయ భద్రత, రాఫెల్ ఒప్పందంపై రాహుల్ సవాల్



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మరోసారి ఎదురుదాడికి దిగారు. జాతీయ భద్రత, రాఫెల్ జెట్ ఫైటర్ల ఒప్పం దంపై దమ్ముంటే ఐదు నిముషాలు తనతో చర్చకు రావాలంటూ సవాల్ విసిరారు. గురువారం పార్టీ జాతీ య మైనార్టీ విభాగం సమావేశంలో పాల్గొన్న సంద ర్భంగా ఆయన ఈ మేరకు సవాల్ విసిరారు. మోడీ జీ.. మీకు 56 అంగుళాల ఛాతీ ఉందని చెప్పారు కదా.. నేను ఛాలెంజ్ చేస్తున్నా నాతో ముఖాముఖి చర్చకు వస్తావా? ఇదే నా సవాల్. బీజేపీని, మోడీని బహిరంగ వేదికపై చర్చకు రావాలని ఛాలెంజ్ చేస్తున్నాను. కానీ ఆయన భయపడుతున్నారు. ఆయన ధైర్యం లేనివ్యక్తి. ఐదేళ్లు ప్రధానిపై పోరాటం చేసిన తర్వాత నాకిప్పుడు ఈ విషయం తెలిసింది అని రాహుల్ పేర్కొన్నారు. దాంతో సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు చప్పట్లు మోగిం చారు. వేదికపైనున్న నేతలు లేచినిల్చుని రాహుల్‌వైపు అభినందన పూర్వకంగా చూశారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా, ఆర్‌ఎస్‌ఎస్‌ను కాంగ్రెస్ పార్టీ ఓడిస్తుంది. దేశంలో భాజపా ద్వేషాన్ని వ్యాప్తి చేస్తోంది. ప్రధాని మోడీ ముఖంలో భయం కనపడుతోంది. దేశంలోని ప్రజలను విభజిస్తూ పరిపాలన కొనసాగించలేమని ఆయన ఇప్పుడే తెలుసుకుంటున్నారు. దేశంలోని వ్యవస్థలు ఏదో ఒక పార్టీకి చెందినవి కాదు.. అవి దేశానికి చెందినవి. వాటిని రక్షించడం మన బాధ్యత.. కాంగ్రెస్‌తో సహా అన్ని పార్టీల బాధ్యత ఇది. దేశం కన్నా తామే గొప్ప అని భాజపా భావిస్తోంది. తమ కంటే దేశమే గొప్ప అని మరో మూడు నెలల్లో వారికి తెలుస్తుంది అని రాహుల్ స్పష్టంచేశారు. గతంలోనూ ప్రధానికి రాహుల్ ఇదేవిధమైన సవాల్ విసిరారు. రాఫెల్ డీల్‌పై చర్చకు రావాలని డిమాండ్ చేశారు. కాపలాదారే దొంగ అంటూ ప్రధాన మంత్రిపై నేరుగా ఎదురుదాడి చేశారు. 'దేశ భద్రత విషయంలో నాతో చర్చిం చేందుకు ప్రధాని కనీసం 5 నిమిషా లు ఓ వేదికపై ఉంచండి. ఆయన అక్కడ ఉండలేక పారిపోతా రు. డోక్లాంలోకి చైనా తమ ఆర్మీని పంపిం ది. కానీ, మోడీ చైనా ముందు చేతులు కట్టుకుని నిల్చున్నారు. ఆయన తో వాదించడా నికి ఎవరైనా ముందుకువస్తే అక్కడి నుంచి వెళ్లిపోతా రు. మేము మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌ల్లో ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని తొలగించి రాజ్యాంగబద్ధ వ్యవస్థలను నెలకొల్పుతున్నాం. కనీస ఆదాయ పథకం పై హామీ ఇస్తున్నాం. తద్వారా దేశంలో ఏమూలన ఉన్నా ప్రతిఒక్క పేదకు నేరుగా బ్యాంకు ఖాతాలోకి నగదు జమ అవుతుంది. ఏ ఒక్కరు ఆకలితో ఉండ కూడదన్నదే కాంగ్రెస్ లక్ష్యం' అని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

తలాక్ బిల్లు రద్దు చేస్తాం

వచ్చే ఎన్నికల్లో యూపీఏ అధికారంలోకి వస్తే ట్రిపుల్ తలాక్ బిల్లును ఉపసంహరిస్తామని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు సుష్మితాదేవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లు ముస్లిం మహి ళలకు సాధికారత కల్పించకపోగా, పురుషులను శిక్షించేదిగా ఉందని పేర్కొన్నారు. అధ్యక్షుడు రాహు ల్ గాంధీ సమక్షంలోనే ఆమె ఈ విధమైన కామెంట్ చేశారు. 2019 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గురువారం ఏఐసీసీ ముస్లిం మైనారిటీ సమావేశం లో ఆమె తలాక్ బిల్లును ప్రధానంగా ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, తలాక్‌ను ఉపసంహరిస్తామని నేను మీకు హామీ ఇస్తున్నాను. ముస్లింలను వేధించేందుకు ఈ బిల్లు మోడీకి మరో ఆయుధమని విమర్శించారు. ముస్లిం పురుషులను వేధించేందుకు, జైళ్లలో పెట్టేందుకే ఉద్దేశపూర్వకంగా ట్రిపుల్ తలాక్‌ను తీసుకొచ్చారని ఆరోపించారు. ముస్లిం మహిళల వివాహ హక్కుల పరిరక్షణ పేరుతో తీసుకొచ్చిన ఈ బిల్లును శీతాకాల సమావేశాల్లో లోక్‌సభ ఆమోదించగా, రాజ్యసభ ఆక్షేపించింది. వివాదాస్పద నిబంధనలున్నందున బిల్లును సెలక్ట్ కమిటీకి పంపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. దాంతో జనవరిలో కేంద్రం మళ్లీ ఆర్డినెన్స్‌కు తీసుకొచ్చింది. సుష్మితాదేవ్ కామెంట్‌పై బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని విమర్శించారు.

భండారీతో బంధమేంటి?


• లండన్‌లో ఆస్తులు ఎలా వచ్చాయి? • రాబర్ట్ వాద్రాకు ఈడీ ప్రశ్నల పరంపర • ఆరు గంటలపాటు కొనసాగిన విచారణ • అడగ్గానే కొన్ని పత్రాలందజేసిన వాద్రా • బికనీర్ కుంభకోణంలో 12న జైపూర్‌లో ఈడీ విచారణ



న్యూఢిల్లీ: యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ అల్లుడు, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ భర్త రాబర్ట్ వాద్రా రెండో రోజు గురువారం కూడా ఢిల్లీలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. విదేశాల్లో అక్రమాస్తులు, ఆర్థిక నేరాలకు సంబంధించిన ఆరోపణలపై వాద్రా బుధవారం తొలి సారి ఈడీ విచారణకు హాజరైన విషయం తెలిసిందే. బుధవారం సుమారు ఐదున్నర గంటల పాటు వాద్రాను అధికారులు ప్రశ్నించారు. గురువారం ఉదయం తన ఎస్‌యూవీ వాహనంలో ఉదయం 11.25 నిమిషాలకు ఈడీ కార్యాలయానికి చేరుకున్న వాద్రాపై అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు. సుమారు 6 గంటల పాటు వాద్రాను విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. లండన్‌లోని ఆయన ఆస్తులపై ప్రధానంగా విచారించినట్టు తెలుస్తున్నది. అదేవిధంగా పరారీలో ఉన్న డిఫెన్స్ డీలర్ సంజయ్ భండారీతో సంబంధాలపై కూ డా ఈడీ ఆరా తీసినట్టు సమాచారం. మనీ లాండరింగ్‌కు సంబంధించిన కొన్ని పత్రాలు ఈడీ అధికారులు అడగ్గా.. కొన్నింటిని వాద్రా అందజేశారు. మరికొన్ని పత్రాలు అందినవెంటనే ఇవ్వడానికి వాద్రా సమ్మతించినట్టు తెలిపారు. వాద్రా చేరుకున్న గంట తరువాత అతని తరఫు న్యాయవాదులు ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. 2 గంటల విచారణ తరువాత మధ్యాహ్న భోజనానికి వెళ్లారు. ఆ తరువాత మళ్లీ గంట పాటు విచారణ జరిపారు. తన క్లయింట్ ఈడీకి అన్ని విధాలుగా సహరిస్తున్నారని వాద్రా తరపు న్యాయవాది కేటీఎస్ తులసీ విలేకరులకు వివరించారు. సెక్షన్ 50 ప్రకారం రెండు రోజుల పాటు జరిపిన విచారణను ఈడీ రికార్డు చేసింది.

లండన్‌లోని 12, బ్రైన్‌స్టన్ స్క్వేర్‌లో 1.9 మిలియన్ పౌండ్లు (సుమారు రూ.17.62 కోట్లు)తో భవనం కొనుగోలులో అవకతవకలకు పాల్పడ్డారం టూ వాద్రాపై ఈడీ మనీలాండరింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అక్రమా స్తుల వ్యవహారంలో వాద్రా ఓ దర్యాప్తు సంస్థ ఎదుట విచారణకు హాజరుకావడం ఇదే తొలిసారి. విదేశాల్లో తనకు ఎలాంటి అక్రమాస్తులు లేవని, రాజకీయ కుట్రతోనే ఇదంతా జరుగుతోందని వాద్రా చెప్పుకొచ్చారు. రాజకీయ ప్రయోజనాల కోసం వెంటాడి వేధిస్తున్నారంటూ విమర్శించారు. ఫిబ్రవరి 2న కేసులో ఆయన ముందస్తు బెయిల్‌కు దరఖాస్తు చేసుకోగా ఢిల్లీ హైకోర్టు అంగీకరించింది. ఫిబ్రవరి 16 వరకు అరెస్టు చేయరాదని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈడీ ఎదుట మాత్రం వ్యక్తిగతంగా హాజరుకావాలని కోర్టు వాద్రాకు సూచించింది. దీంతో బుధవారం, గురువారం విచారణకు హాజరయ్యారు. ఈడీ జాయింట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్‌తో పాటు మరో ఐదు గురు అధికారులు వాద్రాను విచారించినట్టు తెలుస్తున్నది. రాజస్థాన్ బికనీర్ భూ కుంభకోణం విషయంలో ఫిబ్రవరి 12న జైపూర్ ఈడీ అధికారుల ఎదుట హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది.

కార్తీ హాజరు



మాజీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పి.చిదంబరం కుమా రుడు కార్తీ చిదంబరం జాంనగర్‌లోని ఈడీ కార్యాలయానికి ఉదయం 11 గంటలకు చేరుకున్నాడు. ఐఎన్‌ఎక్స్ మీడి యా కేసు వ్యవహారంలో 6 గంటల పాటు కార్తీని ఈడీ అధికారులు ప్రశ్నించారు. సాయంత్రం 6 గంటల సమయంలో ఈడీ కార్యాలయం నుంచి బయటికి వచ్చాడు. మధ్యాహ్న సమయంలో సుమారు గంట పాటు లంచ్ బ్రేక్ తీసుకున్నట్టు ఈడీ అధికారులు తెలిపారు. మళ్లీ విచారణకు పిలిచే అవకాశాలు ఉన్నాయి. గతేడాది ఇండియా, విదేశాల్లో కార్తీకి సంబంధించిన రూ.54 కోట్ల విలువైన ఆస్తులు ఈడీ అటాచ్ చేసుకుంది. గతేడాది ఫిబ్రవరి 28న కార్తీని సీబీఐ అరెస్టు చేసింది. మాజీ కేంద్ర మంత్రి చిదంబరంను కూడా ప్రశ్నించే అవకాశాలు ఉన్నాయి. ఐఎన్‌ఎక్స్ మీడియా కేసు వ్యవహారంలో కార్తీ చిదంబరం హాజరైనట్టు అధికారులు చెబుతున్నారు. మనీ లాండ రింగ్ యాక్ట్ కింద కార్తీపై ఈడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కార్తీ చిదంబరం స్టేట్‌మెంట్‌ను విచారణ అధికారి రికార్డు చేశారు.

కోర్టు తీర్పుతో చెలగాటమా?

• మిమ్మల్ని దేవుడే కాపాడాలి • సీబీఐ అధికారి నాగేశ్వరరావుకు సుప్రీం సమన్లు • 12న కోర్టుకు హాజరుకావాలని ఆదేశం • కేంద్రం, బీహార్ ప్రభుత్వాలకూ వార్నింగ్



న్యూఢిల్లీ: కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) మాజీ తాత్కాలిక చీఫ్ నాగేశ్వరరావుపై సర్వోన్నత ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కరణ చర్యలపై మండిపడింది. ఈనెల 12వ తేదీన న్యాయస్థానం ముం దు హాజరవ్వాలని సమన్లు జారీచేసింది. బీహార్ ప్రభుత్వ వసతి గృహాల్లో బాలలపై అత్యాచార వేధింపుల కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ జేడీ ఏకే శర్మను అర్ధాంతరంగా బది లీ చేయడంపై నాగేశ్వరరావుకు సుప్రీం అక్షింతలు వేసింది. జనవరి 17న శర్మను సీఆర్‌పీఎఫ్‌కు బదిలీ చేయడాన్ని కోర్టు ధిక్కరణగా పేర్కొంది. ఈ బదిలీకి పాల్పడిన అధికారుల పేర్లు ఇవ్వాలంటూ సీజే గొగొయ్ నేతృ త్వంలోని జస్టిస్ దీపక్ గుప్త, జస్టిస్ సంజీవ్‌ఖన్నాతో కూడిన బెంచ్, సీబీఐ డైరెక్టర్ రిషికుమార్‌ను కోరింది. ఈ కేసును బీహార్ నుంచి సాకేత్ జిల్లా కోర్టుకు మార్చండి.. ఆరు నెలల్లోగా విచారణను ముగించి నివేదికివ్వండి అని ఆదేశించింది. ఈ విషయాన్ని మేము చాలా తీవ్రంగా పరిగణిస్తున్నాం. మీరు సుప్రీం కోర్టు తీర్పుతో ఆటలాడారు. ఇక మిమ్మల్ని ఆ దేవుడే కాపాడాలి. మేము స్పష్టంగా పేర్కొన్నప్పటికీ దర్యాప్తు అధికారిని బదిలీ చేయడమేమిటి. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. సీబీఐ జేడీ ఏ కే శర్మను బదిలీ చేయడంపై కేంద్ర ప్రభుత్వా న్ని కూడా జస్టిస్ రంజన్ గొగోయ్ వదిలిపెట్టలేదు. ''శర్మను బదిలీ చేయరాదని సుప్రీంకోర్టు చెప్తూ ఉంటే, ఆయనను ఏ విధంగా బదిలీ చేస్తారు? తాము విధించిన నిషేధంపై అవగాహన ఉందా? లేదా? అనే అంశాన్ని గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తెలియజేయాలని అధికారులను బదిలీ చేసే కమిటీని ఆదేశించింది. ఈ దర్యాప్తు సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరుగుతోంది. అలోక్‌వర్మ-ఆస్థానా వివాదం నేపథ్యంలో, తాత్కాలిక చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన నాగేశ్వరరావు.. దర్యాప్తు అధికా రి శర్మను రాత్రికిరాత్రి బదిలీ చేయడంపై సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించింది.

రంజీ చాంపియన్ విదర్భ

వరుసగా రెండోసారి టైటిల్ సొంతం



ఫైనల్లో సౌరాష్ట్రపై 78 పరుగుల తేడాతో విజయం

ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ సారస్వతే



రంజీ చాంపియన్‌గా విదర్భ జట్టు వరుసగా రెండోసారి గెలిచి సత్తా చాటింది. విదర్భ గత ఏడాది విజేతగా నిలిచినప్పుడు ఆ జట్టు గెలుపు గాలివాటమని విమర్శలు వెల్లువెత్తాయి. కాని విదర్భ అవేమీ పట్టించుకోకుండా ఈ ఏడాది మళ్లీ ఫైనల్‌కు చేరి సౌరాష్ట్రను ఓడించి విజయం సాధించి, తమది అషామాషీ జట్టు కాదని నిరూపించింది. గ్రూప్‌స్థాయి పోటీల్లో టాప్‌లో నిలిచి నాకౌట్‌కు చేరిన విదర్భ క్వార్టర్ ఫైనల్స్‌లో ఉత్తర ఖండ్‌ను, సెమీఫైనల్లో కేరళను ఓడించింది.

నాగ్‌పూర్: విదర్భ రంజీ ట్రోఫీ విజేతగా నిలిచింది. విదర్భ ఈ ట్రోఫీని గెలుపొందడం వరుసగా రెండోసారి. గురువారం ముగిసిన ఫైనల్లో విదర్భ 78 పరుగుల తేడాతో సౌరాష్ట్రను ఓడించి ట్రోఫీని సొంతం చేసుకుంది. సౌరాష్ట్ర 206 పరుగులను ఛేదిస్తూ.. 127 పరుగులకే కుప్పకూలింది. ఓవర్ నైట్ స్కోరు 58/5తో చివరిరోజు బ్యాటింగ్ కొనసాగించిన సౌరాష్ట్ర గెలుపుకోసం 148 పరుగులను చేయాల్సుంది. సౌరాష్ట్ర బ్యాట్స్‌మెన్‌ను విదర్భ బౌలర్లు బెంబేలెత్తించారు. 23 పరుగులతో తన బ్యాటింగ్‌ను కొనసాగించిన విశ్వరాజ్ జడేజా 52 పరుగులు చేసి ఔట్‌కాగా, మరో ఓవర్ నైట్ బ్యాట్స్‌మెన్ కమలేష్ మక్వానా 14 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. తొలి గంటపాటు వీరిద్దరూ బాగా ఆడారు. అనంతరం వీరిద్దరి భాగస్వామ్యానికి తెరపడింది. దీనితో సౌరాష్ట్ర ఓటమి ఖాయమైంది. మిగతా బ్యాట్స్‌మెన్‌లో ధర్మేంద్ర జడేజా 17 పరుగులు మినహా ఎవరూ రాణించలేకపోయారు. విదర్భ స్పిన్నర్ ఆదిత్య సారస్వతె గురువారం పడిన ఐదు వికెట్లలో మూడింటిని తన ఖాతాలో వేసుకున్నాడు. మొత్తంగా రెండో ఇన్నింగ్స్‌లో సారస్వతె 59 పరుగులకు 6 వికెట్లు పడగొట్టి సౌరాష్ట్ర ఓటమిలో కీలక భూమిక పోషించాడు. వాకరే 3 వికెట్లు ఉమేష్ యాదవ్ ఒక వికెట్ దక్కించుకున్నారు. సారస్వతే రెండు ఇన్నింగ్స్‌లో మొత్తం 11/57 వికెట్లు తన ఖాతాలో వేసుకుని ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును సొంతం చేసుకున్నాడు. ఒక ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లో 10 లేదా అంత కంటే ఎక్కువ వికెట్లు దక్కించుకోవడం సారస్వతేకు ఇదే ప్రథమం. సారస్వతే బౌలింగ్‌లోనే కాక బ్యాటింగ్‌లో కీలక పరుగులు చేసి స్టార్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. విదర్భ రెండో ఇన్నింగ్స్‌లో సారస్వతే 49 పరుగులు చేసి ప్రత్యర్థి జట్టుకు 206 పరుగుల లక్ష్యాన్నివ్వడంలో కీలక పాత్ర పోషించాడు. సౌరాష్ట్ర రెండో ఇన్నింగ్స్ 58.4 ఓవర్లలో 127 పరుగుల వద్ద ముగిసింది. వరుసగా రెండు సార్లు ట్రోఫీ సాధించిన జట్లలో విదర్భ ఆరోది. గతంలో ముంబై, మహారాష్ట్ర, కర్నాటక, రాజస్థాన్, ఢిల్లీలు వరుసగా రెండు సార్లు టైటిల్స్ సాధించాయి. సౌరాష్ట్ర 2012-13, 2015-16 టోర్నీలో ముంబై చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచింది. తాజాగా విదర్భ చేతిలో ఓడి మూడోసారి రన్నరప్‌గా నిలిచింది.

గాలివాటం గెలుపు కాదని తేలింది: కోచ్ చంద్రకాంత్



గత ఏడాది విదర్భ జట్టు రంజీ ట్రోఫీని గెలిచినప్పుడు అది గాలివాటం గెలుపు అని విమర్శకులు అన్నారు. ఏ జట్టైనా సత్తా ఉంటేనే రాణిస్తుంది. ఈ ఏడాది మళ్లీ ట్రోఫీ సాధించి.. గత విజయం గాలివాటం కాదని నిరూపించాము. డిఫెండింగ్ చాంపియన్‌గా మేము ఒత్తిడిని ఎదుర్కొన్నప్పటికి.. దాన్ని అధిగమించి విజయాన్ని సాధించాము అని పండిత్ మ్యాచ్ అనంతరం వ్యాఖ్యానించాడు. సౌరాష్ట్ర స్టార్ బ్యాట్స్‌మన్ చటేశ్వర్ పుజారా ఫైనల్లో విఫలంకావడం కూడా ఆ జట్టు విజయావకాశాలకు గండి కొట్టింది.అయితే విదర్భ స్టార్ బ్యాట్స్ మన్ వసీం జాఫర్ కూడా విఫలమయినప్పటికి.. ఆ జట్టుఆ లోపాన్ని అధిగమించి గెలుపును అందుకుంది.

స్కోరు బోర్డు:

విదర్భ తొలి ఇన్నింగ్స్: 312, రెండో ఇన్నింగ్స్ 200

సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్: 307

రెండో ఇన్నింగ్స్: హార్విక్ దేసాయ్ సి అండ్ బి సారస్వతే 8, స్నెల్ పటేల్ (సి) వసీం జాఫర్ (బి) సారస్వతే 12, విశ్వరాజ్ జడేజా ఎల్బీడబ్ల్యు (బి) సారస్వతే 52, చటేశ్వర్ పుజారా ఎల్బీడబ్ల్యు (బి) సారస్వతే 0, అర్పిత్ వాస్వాదా (సి) అక్షయ్ వాడ్కర్ (బి) ఉమేష్ 5, షెల్డన్ జాక్సన్ (బి) వాఖరే 7, కమలేష్ మాక్‌వానా (బి) సారస్వతే 14, ప్రేరక్ మంకడ్ ఎల్బీడబ్ల్యు (బి) వాకరే 2, ధర్మేంద్రసింహ్ జడేజా (సి) సారస్వతే, (బి) వాఖరే 17, జయదేవ్ ఉనాద్కత్ ఎల్బీడబ్ల్యు (బి) సారస్వతే 7, చేతన్ సకారియా నాటౌట్ 2 ఎక్స్‌ట్రాలు 1 మొత్తం 127 ఆలౌట్ (58.4 ఓవర్లు).

బౌలింగ్: అదిత్య సారస్వతే 24-6-59-6, ఉమేష్ యాదవ్ 10-1-31-1, అక్షయ్ వాఖరే 22.4-6-37-3, అక్షయ్ కార్నేవర్ 2-2-0-0

ఈ విజయం విదర్భ సత్తాకు నిదర్శనం: ఉమేష్



ఇప్పటివరకు విదర్భ జట్టు అంటే ప్రజలకు తెలియదు. ఈ విజయంతో విదర్భ సంగతి అం దరికి తెలిసింది. వరుసగా రెండు టైటిళ్లు సాధిం చడం జట్టు పరంగా పెద్ద ముందడుగు. జట్టు సమష్టిగా రాణించింది అని ఉమేష్ అన్నాడు.

వరుసగా రెండు టైటిళ్లు సొంతమవుతాయనుకోలేదు: వసీం జాఫర్



నేను వరుసగా రెండుసార్లు టైటిళ్లు సాధిస్తా నని అనుకోలేదు. ఇప్పటివరకు నేను 10 ఫైనల్స్ ఆడాను. ఇందులో 8 ఫైనల్స్ ముంబై తరపున ఆడాను. అని వెటరన్ క్రికెటర్ వసీం జాఫర్ అన్నాడు.

గెలుపు కంటే ఆటే ముఖ్యం

సైబరాబాద్ స్పోర్ట్స్ మీట్‌లో పీవీ సింధు



హైదరాబాద్, ఆంధ్రప్రభ: క్రీడల్లో గెలుపు కంటే పాల్గొనడం ముఖ్యమని ప్రముఖ బాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ. సింధు అంది. క్రీడల్లోనైనా, వృత్తిలోనైనా కష్టపడితేనే ఫలితం దక్కుతుందని బ్యాడ్మింటన్ స్టార్ తెలిపింది. గురువారం పరేడ్ గ్రౌండ్‌లో సైబరాబాద్ యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ -2019 ముగింపు వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిలుగా సింధు, తెలంగాణ రాష్ట్ర ఎడిజిపి (లా అండ్ ఆర్డర్స్) జితేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింధు మాట్లాడుతూ.. స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు సెల్యూట్ చేయాలన్నారు. జాతీయస్థాయిలో పతకాలను సాధించాలని ఆమె పోలీసులకు సలహా ఇచ్చారు. అనంతరం ఎడిజిపి జితేందర్ మాట్లాడుతూ.. పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం తీరిక లేకుండా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. పోలీసులు వ్యాయామాన్ని నిత్య జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. సైబరాబాద్‌లో మూడేళ్ల విరామం అనంతరం స్పోర్ట్స్ మీట్ నిర్వహించేందుకు చొరవ చూపించిన సైబరాబాద్ సీపీ సజ్జనార్‌ను అభినందించారు. ఇకనుంచి ప్రతీ సంవత్సరం స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహించాలని సూచించారు. ఈ క్రీడా ముగింపు వేడుకల్లో మాదాపూర్ డిసిపి వెంకటేశ్వరరావు సహా ఐపీఎస్ అధికారులు విజయ్‌కుమార్, ప్రకాశ్‌రెడ్డి, పద్మజా, అనసూయ, జానకి షర్మిలా తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

భారత్‌లో పర్యటనకు ఆసీస్ జట్టు

మిచెల్ మార్ష్, సిడిల్, స్టార్క్‌లు పర్యటనకు దూరం

మెల్‌బోర్న్: భారత్‌లో పర్యటించనున్న ఆస్ట్రేలియా జట్టును క్రికెట్ ఆస్ట్రేలియా(సీఏ) గురువారం ప్రకటించింది. ఫిబ్రవరి 24నుంచి ప్రారంభం కానున్న ఈ పర్యటనలో ఆస్ట్రేలియా ఐదు వన్డేలు, రెండు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. గాయం కారణంగా ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్ ఈ పర్యటనకు దూరమయ్యాడు. కాగా, ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్, పేసర్ పీటర్ సిడిల్‌లను సెలెక్టర్లు పక్కన పెట్టారు. గత నెలలో ఆస్ట్రేలియాలో.. భారత్‌తో సిరీసుల్లో పాల్గొన్న 11 మంది ఆటగాళ్లు పర్యటనకు ఎంపిక చేసిన 16మందిలో ఉన్నారు. ఈ పర్యటనలో భారత్ వన్డే సిరీస్‌ను 2-1తో గెలుచుకుంది. టెస్ట్ సిరీస్‌ను కూడా కైవసం చేసుకుని ఆస్ట్రేలియా గడ్డపై తొలిసారిగా చారిత్రాత్మక విజయాన్ని అందుకుంది. అయితే మూడు మ్యాచుల టీ20 సిరీస్ 1-1తో డ్రాగా ముగించింది. స్టార్క్ ఇటీవల కాన్‌బెర్రాలో శ్రీలంకతో జరిగిన రెండో టెస్ట్ చివరి రోజున గాయపడ్డాడు. స్కానింగ్‌లో స్టార్క్ కండరాల్లో చీలిక కన్పించింది. అతను చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది, అతను భారత పర్యటనకు అందుబాబులో ఉండడు. మార్చిలో యూఏఈలో పాకిస్తాన్‌తో ఆడే వన్డే సిరీస్ వరకు స్టార్క్ అందుబాటులోకి వస్తాడని.. అని జాతీయ సెలెక్టర్ ట్రేవొర్ హాన్స్ ఒక ప్రకటన చేశాడు. సీనియర్ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ కూడా గాయం కారణంగా భారత పర్యటనకు దూరమయ్యాడు. ఆరోన్ ఫించ్ టీ20, వన్డే జట్లకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఫిబ్రవరి 24న తొలి టీ20కి వైజాగ్ ఆతిథ్యమివ్వనుండగా, రెండో టీ20 27న బెంగళూరులో జరుగనుంది. వన్డే సిరీస్‌లో భాగంగా తొలి వన్డే మార్చి 2న హైదరాబాద్‌లో, రెండో వన్డే మార్చి 5న నాగపూర్‌లో, మూడో వన్డే మార్చి 8న రాంచిలో, నాలుగో వన్డే మార్చి 10న మొహాలీలో, ఐదో వన్డే మార్చి 13న ఢిల్లీలో జరుగనుంది.

జట్టు:టీ20/వన్డే: ఆరోన్ ఫించ్(కెప్టెన్), పాట్ కమిన్స్, అలెక్స్ కేరీ, జాసన్ బెహ్రెన్‌డార్ఫ్, నాథన్ కోల్టెర్-నైల్, పీటర్ హాండ్స్‌కోంబ్, ఉస్మాన్ ఖవాజా, నాథన్ లియాన్, షువాన్ మార్ష్, గ్లెన్ మాక్స్‌వెల్, జే రిచర్డ్‌సన్, కేన్ రిచర్డ్‌సన్, డిఆర్సీ షార్ట్, మార్కస్ స్టొయినెస్, ఆస్టన్ టర్నర్, ఆడం జంపా.

రోహిత్ సేనకు డూ ఆర్ డై



- నేడు న్యూజిలాండ్‌తో రెండో టీ20
- గెలిస్తే సిరీస్ ఆశలు సజీవం

ఆక్‌లాండ్: న్యూజిలాండ్‌తో తొలి టీ20లో ఓటమి పొందిన టీమిండియా నేడు ఈడెన్ పార్క్‌లో ఆడనున్న రెండో టీ20లో తప్పకుండా పుంజుకోవాల్సిన అవసరముంది. ఈ మ్యాచ్ గెలవకుం టే మూడు మ్యాచుల సిరీస్ కివీస్ కైవసం అవుతుంది. ఈ నేపథ్యంలో టీమిండియా సిరీస్‌పై ఆశలను సజీవం గా ఉంచుకోవాలంటే నేటి మ్యాచ్‌లో గెలుపు తప్పనిసరి. తొలి మ్యాచ్‌లో పేలవమైన ఆటతీరుతో ఓటమి పొంది న రోహిత్ సేనకు ఈ మ్యాచ్ డూ ఆర్ డైగా మారింది. బ్యాటింగ్‌లోను, బౌలింగ్‌లోను ఘోరంగా విఫలమైన భారత్ తప్పులను పునరావృతం చేయ కుండా గెలుస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు. భారత బౌలర్లలో కీలక బౌలర్ భువనేశ్వర్ కుమార్‌తో పాటు, హార్దిక్ పాండ్యా, ఖలీల్ అహ్మద్‌లు ఓవర్‌కు 12 పరుగులను ఇచ్చారు. నేటి మ్యాచ్‌లో ఖలీల్ స్థానంలో సిద్దార్థ్ కౌల్ లేదా మహ్మద్ సిరాజ్ బరిలోకి దిగే అవకాశముంది. స్పిన్నర్లు కృణాల్ పాండ్యా, యజువేంద్ర చాహల్ పరవాలే దనిపించినప్పటికి.. చైనామన్ కుల్దీప్ యాదవ్‌కు చివరి 11మందిలో చేర్చుకు నేందుకు టీం మేనేజ్‌మెంట్ మొగ్గుచూ పనుంది. తొలి టీ20లో పరుగుల ఛేదనలో కెప్టెన్ రోహిత్‌తో పాటు మిగతా వారెవరూ కూడా రాణించకపోవడం ఆందోళనకరంగా మారింది. ఉద్దండులైన 8 మంది బ్యాట్స్‌మెన్ ఉన్నప్పటికి పరుగుల ఛేదనలో విఫలంకావడంపై రోహిత్ శర్మ కూడా అసహనం వ్యక్తం చేశాడు. ఆల్ రౌండర్ విజయ్ శంకర్ నెంబర్ త్రీ బ్యాట్స్‌మన్‌గా తన కర్తవ్యాన్ని బాగా నిర్వహించాడు. రెండు వన్డేల్లో విఫలమైన శుభ్‌మన్ గిల్ మళ్లీ అవకాశంకోసం ఎదురుచూస్తున్నాడు.

ఉ. 11:30 నుంచి ఆట ప్రారంభం

జట్లు :

భారత్: రోహిత్ శర్మ(కెప్టెన్) శిఖర్ ధావన్, రిషబ్ పంత్, దినేష్ కార్తిక్, కేదార్ జాదవ్, ఎంఎస్ ధోనీ, కృణాల్ పాండ్యా, కుల్దీప్ యాదవ్, యజువేంద్ర చాహల్, భువనేశ్వర్ కుమార్, సిద్దార్థ్ కౌల్, ఖలీల్ అహ్మద్, శుభ్‌మన్ గిల్, విజయ్ శంకర్, హార్దిక్ పాండ్యా, మహ్మద్ సిరాజ్.

న్యూజిలాండ్: కేన్ విలియమ్సన్ (కెప్టెన్), డోగ్ బ్రేస్‌వెల్, కోలిన్ డి గ్రాండొమ్మి, లాకి ఫెర్గుసన్, స్కాట్ కుగ్గెలెయిగ్, కోలిన్ మన్రో, డేరిల్ మిచెల్, మిచెల్ సాంట్నర్, టిమ్ సీఫెర్ట్, ఐష్ సోఢీ, టిమ్ సౌథీ, రాస్ టేలర్, బ్లెయిర్ టిక్‌నర్, జేమ్స్ నీశామ్.

సిరీస్‌పై కివీస్ కన్ను

తొలి టీ20లో విజయం సాధించి న న్యూజిలాండ్ రెండో మ్యాచ్‌ను గెలిచి సిరీస్ గెలుచుకోవాలని ఆశిస్తోం ది. కెప్టెన్ విలియమ్సన్ తన జట్టు తొలి మ్యాచ్‌లో ప్రదర్శనపై అంతగా సంతోషాన్ని వ్యక్తం చేయడంలేదు. మా జట్టు పూర్తి స్థాయి సామర్థ్యాన్ని చాటిం ది. అదే తీరు ప్రతీరోజు జరుగుతుందని నేననుకోవడంలేదు. అయితే ఆ గెలుపు అందించిన ఉత్సాహంతో నేడు బరిలోకి దిగి మరో విజయంకోసం పోరాడుతాము అని విలియమ్సన్ గురువారం ప్రీ మ్యాచ్ ఇంటర్వ్యూలో తెలిపాడు. ప్రమాదకరమైన ఓపెనింగ్ జోడీ కోలిన్ మన్రో, సీఫెర్ట్ మరోసారి భారత పేసర్లకు పరీక్షపెట్టనున్నారు. కివీస్ బౌలర్లలో వెటరన్ టిమ్ సౌథీ 17 పరుగులకే 3 వికెట్లు తీసి ఊపులో ఉన్నాడు. స్పిన్నర్లు ఐష్‌సోఢీ, సాంట్నర్‌లు భారత్ బ్యాట్స్‌మెన్‌ను ఇబ్బంది పెట్టారు. తొలి మ్యాచ్‌లో తలా రెండు వికెట్లు పడగొట్టారు. మళ్లీ తాము సమష్టిగా రాణించి నేటి మ్యాచ్‌ను గెలిచి సిరీస్‌ను సొంతం చేసుకుంటామని కివీస్ ఆటగాళ్లు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

న్యూజిలాండ్- భారత్ మహిళా టీ20 సిరీస్

- నేటి రెండో టీ20కి హర్మన్ సేన సిద్ధం
- ఉ. 7.30 నుంచి మ్యాచ్ ప్రారంభం

ఆక్‌లాండ్: న్యూజిలాండ్‌లో పర్యటిస్తున్న భారత మహిళా జట్టు టీ20 సిరీస్‌పై ఆశలు నిలుపుకోవాలంటే నేడు ఆతిథ్య దేశంతో ఆడనున్న రెండో మ్యాచ్‌ను తప్పనిసరిగా గెలవాల్సి ఉంటుంది. కివీస్ బౌలర్లముందు భారత బ్యాట్స్‌వుమెన్ చేతులెత్తేసిన తీరు అందరిని ఆశ్చర్యపరిచింది. 102 పరుగులకు ఒక వికెట్ కోల్పోయిన హర్మన్ సేన, స్మృతి మంధాన, రోడ్రిగ్స్ ఔటయిన తర్వాత కుప్పకూలింది. 159 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేకపోయింది.34 పరుగులకు మిగతా తొమ్మిది వికెట్లను పోగొట్టుకుంది. 11 మందిలోకి మిథాలీరాజ్‌ను తీసుకుంటేనే భారత్ బ్యాటింగ్ సమస్య తీరుతుందని విమర్శకులు సైతం భావిస్తున్నారు. తొలి మ్యాచ్‌లో ఆమెను బెంచ్‌కే పరిమితం చేశారు. బౌలర్లు కూడా అంతగా రాణించలేకపోయారు. బ్యాటింగ్, బౌలింగ్‌లో రాణిస్తేనే ఈ మ్యాచ్‌లో గెలుపును అందుకునే అవకాశముంటుంది.

భారత్: హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన, మిథాలీ రాజ్, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, తానియా బాటియా, పూనం యాదవ్, రాదా యాదవ్, అనుజ పాటిల్, ఎక్తా బిష్త్, దయాలన్ హేమలత, మాన్సి జోషి, అరుంధతి రెడ్డి, శిఖా పాండే, ప్రియా పూనియా

న్యూజిలాండ్: అమీ సాటర్త్‌వైట్(కెప్టెన్), సూజి బేట్స్, బెర్నాడైన్ బెజ్యుడెన్‌హోట్, సోఫీ డివైన్, హేలీ జెన్సెన్, కాట్లిన్ గర్రే, లెయ్ కాస్పెరెక్, అమీలియా కెర్, ఫ్రాన్సెస్ మెక్‌కే, కాటే మార్టిన్, రోస్‌మేరీ మాయిర్, హన్నా రోవ్, లీ తాహుహు.

స్మిత్‌కు శస్త్ర చికిత్స విజయవంతం



సిడ్నీ: మాజీ ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ స్టీవ్ స్మిత్ మోచేయికి జరిపిన శస్త్ర చికిత్స విజయవంతమైంది. ఇంగ్లండ్‌లో జరిగే ప్రపంచకప్ నాటికి స్మిత్ జట్టులోకి రానున్నాడు. గురువారం ఆస్ట్రేలియా టీం మేనేజ్‌మెంట్ ఈ మేరకు ఒక ప్రకటన చేసింది. బాల్ ట్యాంపరింగ్‌కేసులో స్మిత్‌పై విధించిన నిషేధం మార్చి నెలలో పూర్తి కానుంది. గాయం కారణంగా గత నెలలో బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ టీ20 టోర్నీలో స్మిత్ పాల్గొనలేదు. స్మిత్‌కు జరిగిన శస్త్ర చికిత్స విజయవంతమైంది అని మేనేజర్ వారెన్ క్రెగ్, క్రికెట్ ఆస్ట్రేలియాకు తెలిపాడు. మూడున్నర వారాల విశ్రాంతి స్మిత్‌కు అవసరముంది. భారత్‌లో జరిగే ఐపీఎల్, వరల్డ్ కప్, ఆషెస్ సిరీస్‌లో స్మిత్ ఆడతాడని క్రెగ్ తెలిపాడు.

విదర్భ జట్టుకు రూ.3 కోట్లు నగదు నజరానా

ముంబై: రంజీ చాంపియన్‌గా నిలిచిన విదర్భ జట్టు ఆటగాళ్లకు విదర్భ క్రికెట్ అసోసియేషన్(వీసీఏ) గురువారం రూ.3కోట్ల నగదు నజరానాను ప్రకటించింది. డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన విదర్భ మళ్లీ తన టైటిల్‌ను నిలబెట్టుకుంది. బీసీసీఐ ప్రైజ్ మనీగా రూ.2కోట్లు ఇవ్వనుండగా, వీసీఏ రూ. 3 కోట్లు జట్టుకు ఇవ్వనుంది. మొత్తం రూ. 5 కోట్లు విదర్భ జట్టుకు అందుతున్నాయి అని వీసీఏ అధ్యక్షుడు ఆనంద్ జైస్వాల్ మీడియాకు తెలిపాడు. 12న ఇరాని ట్రోఫీ ప్రారంభం కానున్న కారణంగా తాము విజయోత్సవాలను వాయిదా వేసుకున్నట్లు జైస్వాల్ తెలిపాడు. ఈ పోటీ అనంతరం విజయోత్స వాల తేదీలను ఖరారు చేసి ఆటగాళ్లకు నగదు బహుమతిని అందించి సత్కరిస్తామన్నాడు.

ఫెడ్ కప్‌లో భారత్ శుభారంభం

థాయ్‌లాండ్‌పై 2-1తో గెలుపు

అస్టానా: ఫెడరేషన్ కప్‌లో భారత్ శుభారంభం చేసింది. గురువారం జరిగిన పోటీలో థాయ్‌లాండ్‌పై సింగిల్స్, డబుల్స్‌లో గెలిచింది. సింగిల్స్, డబుల్స్‌లో అంకిత రైనా గెలిచి భారత్‌కు 2-1 లీడ్‌ను అందించింది. తొలి మ్యాచ్‌లో సింగిల్స్‌లో కర్మన్ తాండి (211 ర్యాంక్) నుదిండా లాంగ్‌నమ్(712 ర్యాంక్) చేతిలో 206, 6-3, 3-6 తేడాతో ఖంగుతింది. మరో సింగిల్స్ మ్యాచ్‌లో అంకిత రైనా పియాన్‌టార్న్ ప్లిప ౡచ్‌ను ఓడించింది. తొలి సెట్‌లో అంకిత 6-7(3)తో ఓడినప్పటికి.. అనంతరం పుంజుకుని మిగతా రెండు సెట్లను 6-2, 6-3తో గెలుపొంది మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. తొలి రెండు సింగిల్స్ అనంతరం భారత్, థాయ్‌లాండ్‌లు 1-1తో సమానంగా ఉన్నాయి. నిర్ణాయక డబుల్స్ పోటీలో భారత జట్టు కెప్టెన్ విశాల్ ఉప్పల్ అంకిత, కర్మన్ తాండిలను జోడీగా దించాడు. ఈ వ్యూహం ఫలించింది. అంకిత,కర్మన్‌లు థాయ్ జోడీ పియాన్‌టార్న్, నుదిండాల జోడీని 6-4, 6-7(6), 7-5 తేడాతో ఓడించి ముందంజ వేసింది. మ్యాచ్ అనంతరం అంకిత మాట్లాడుతూ.. నా ప్రత్యర్థి జిమ్మిక్కులు చేస్తుందని తెలుసు. గతంలో ఆమె చేతిలో ఒకసారి ఓడాను మరొకసారి గెలిచాను. ఇక్కడ శీతల పరిస్థితులు నన్ను ఇబ్బంది పెట్టినప్ప టికి.. ప్రత్యర్థిని ఓడించడానికి మానసికంగా నేను ముందే సిద్ధమయ్యాను. నాకు నేను పరీక్షగా అనుకున్న మ్యాచ్‌లో గెలిచినందుకు అనందంగా ఉంది అని అంది. కోచ్ ఉప్పల్ మాట్లాడుతూ.. భారత్ తన పూర్తి సామర్థ్యం మేరకు ఆడలేదు. భారత్‌కు ఈ పోటీలను గెలిచే సత్తా ఉందన్నాడు. భారత్ నేడు కజకిస్తాన్‌తో తలపడనుంది.

టాప్100 నుంచి దిగజారిన ఛెత్రీ సేన

న్యూఢిల్లీ: భారత ఫుట్‌బాల్ జట్టు టాప్ 100 నుంచి కిందికి దిగజారింది. ఫిఫా గురువారం జారి చేసిన తాజా ర్యాంకింగుల్లో భారత్ 6 పాయింట్లు దిగజారి 1219 పాయింట్లతో 103కు చేరింది. అంతేకాక ఎఎఫ్‌సీ ర్యాంకింగుల్లో కూడా భారత్ టాప్ 16 నుంచి దిగజారి 18కి చేరింది. ఇటీవల జరిగిన ఆసియా కప్‌లో భారత జట్టు యూఎఈ, బహ్రెయిన్ జట్ల చేతిలో ఓడి గ్రూప్ స్థాయిలో ఓటములు ఫిఫా ర్యాంకులపై ప్రభావాన్ని చూపింది.

Printed & Published by MOOTHA GOUTAM on behalf of Andhra Prabha Publications Ltd., and printed at Andhra Prabha Publications Ltd., 13-6-445/a/b1, Konejeti Enclave, Mehdhipatnam, Hyderabad-500028. Published from Andhra Prabha Publications Ltd., 8-2-293/82/A/75, Plot No.75, Road No.9, Jubilee Hills, Hyderabad-500033. Phones: 23559940/41/42/45, Fax No.23558812. Editor: Y S R Sarma, Responsible for News selection under PRB ACT. RNI Regd.No.32178/1977.

సూపర్ నెట్‌కు... కలంకారి అలంకారం!

ఒక మంచి వంటకం తయారుకావాలంటే...అందులో ఉప్పుకారాలు....దినుసులు అన్నీ సమపాళ్లలో పడాలి. ఫ్యాషన్‌కి కూడా ఇది బాగా వర్తిస్తుంది. ఏయే వస్త్రాలను, అలంకారాలను కలిపితే...అవి కొత్త ఫ్యాషన్‌గా మారతాయో అర్థం చేసుకుంటే చాలు.... డిజైనర్ దుస్తులను మనకు మనమే తయారు చేసుకోవచ్చు. సూపర్‌నెట్ వస్త్రానికి రకరకాల హంగులు సమకూర్చి వాటికి గొప్ప అందాన్ని, పార్టీవేర్ లుక్‌ని తేవటం చూస్తున్నాం. ఇక్కడ కనబడుతున్న సూపర్‌నెట్ చీరలకు కలంకారీ క్లాత్‌ని అంచుగా కుట్టి...దాన్నే బ్లౌజ్ గా ఇచ్చారు. అలాగే మరికొన్ని చీరలపై అక్కడక్కడా పూల రాశులు పోసినట్టుగా ఆరీవర్క్ డిజైన్లు కుట్టారు. ఎంత సింపుల్ గా ఉన్నాయో అంత అందంగా ఆకర్షణీయంగా కనబడుతున్నాయివి. సూపర్‌నెట్ క్లాత్‌ని తెచ్చుకుని ఎవరికి నచ్చినట్టుగా వారు ఇలా డిజైనర్ చీరలను రూపొందించుకునే అవకాశం కూడా ఉంది.





అంతబిజీ అవసరమా?!

నేటితరం మనుషులు ఎంత బిజీగా ఉంటే అంతగొప్పని భావిస్తున్నారు. ఇరవైనాలుగు గంటలు బిజీగా ఉంటేనే... జీవితానికి అర్థమని అలా ఉంటేనే కాలాన్ని సరిగ్గా వాడుకుంటున్నట్టని అనుకుంటున్నారు. బిజీగా ఉంటేనే డబ్బు, హోదా, అధికారం, పేరుప్రతిష్టలు ఇవన్నీ దక్కుతాయనే నమ్మకం మన లోపల ఉండటం వలన కూడా నిరంతరం ఏదోఒక పనిచేయటం గొప్ప అని



నమ్ముతున్నాం. అయితే...మరో పక్క విశ్రాంతి, నిద్ర, మనసుకి నచ్చిన పనిచేయటం, కుటుంబంతో కలిసి గడపటం ఇవన్నీ కూడా మన మానసిక శారీరక ఆరోగ్యాలకు చాలాముఖ్యమని వైద్యనిపుణులు చెబుతున్న నేపథ్యంలో... అంతబిజీ అవసరమా అని మరొకసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది.

విపరీతమైప పనుల ఒత్తిడితో అనేక రకాల బాధ్యతల్లో మునిగిపోయి, అనేక మందిని సమాధాన పరచాల్సిన పరిస్థితుల్లో ఉంటే...అది మన మానసిక శారీరక ఆరోగ్యాలపైన ప్రభావం చూపుతుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. మితిమీరిన బిజీ వలన ఆందోళన, విపరీతమైన ఒత్తిడి, దుఃఖం, మన పరిస్థితి మన చేతుల్లో లేదనే నిస్సహాయత, కోపం, ఒంటరితనం, అపరాధభావన, చేయాల్సిన పనులు చేయలేకపోతున్నామనే అసంతృప్తి...వీటన్నింటితో ఎమోషనల్ హెల్త్ పాడవుతుందని వారంటున్నారు. అలాగే కండరాల నొప్పులు తలనొప్పులు, అలసట, అజీర్తి నిద్రలేమి, వాపు గుణం పెరగటం, గుండె వ్యాధులు లాంటి సమస్యలు వచ్చే ప్రమాదం కూడా ఉందని పరిశోధకులు చెబుతున్నారు.

నచ్చిన పనే జీవనం!

డాక్యుమెంటరీలు, షార్ట్, యాడ్‌ఫిలింలలో రాణిస్తున్న జెన్నిఫర్ అల్‌ఫాన్స్

నాగోబా జాతరపై డాక్యుమెంటరీ

ఏం చేస్తున్నారు.... అని ఎవరైనా అడిగితే...మనం చేస్తున్న పని గురించి ఉత్సాహంగా చెప్పగలగాలి...

అప్పుడే జీవితంలో చేయాలనుకుంటున్న పనినే... మనం చేస్తున్నామని అర్థం. జెన్నిఫర్ అల్‌ఫాన్స్‌ని పలకరిస్తే...ఆమె తను చేస్తున్న పని గురించి అలాగే ఉత్సాహంగా చెబుతారు. డాక్యుమెంటరీలు, యాడ్‌ఫిల్మ్స్, షార్ట్ ఫిల్ముల రూపకల్పనతో బిజీగా ఉన్న జెన్నిఫర్..వెండితెర ప్రయాణానికి తనను తాను సిద్ధం చేసుకుంటున్నారు. ఫిల్మ్ మేకింగే తన జీవితం అంటున్న జెన్నిఫర్...ప్రస్తుతం తెలంగాణ, ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్ గ్రామంలో జరుగుతున్న నాగోబా జాతరపై డాక్యుమెంటరీని తీశారు. భారతదేశంలో బయటకు తెలియని సంప్రదాయ కళలు, ఉత్సవాలు లాంటివి అనేకం ఉన్నాయని...అవి బయటి ప్రపంచానికి తెలియవని...అలాంటి అన్‌టోల్డ్ కథలను చెప్పాలనే ఆసక్తితోనే నాగోబా జాతరపై డాక్యుమెంటరీని తీశానని జెన్నిఫర్ తెలిపారు.



సినిమారంగం ప్రవేశం...అనే ఆశయానికి చేరువలో ఉన్న జెన్నిఫర్ తన కెరీర్ గురించిన అనేక వివరాలను ఆంధ్రప్రభ లైఫ్‌తో పంచుకున్నారు. ఆ విశేషాలు మీకోసం-

నాగోబా జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరలలో ఒకటి. ఈ జాతరకోసం రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలనుండి కూడా మెస్రం వంశీయులైన గిరిజనులు విస్తృతంగా తరలివచ్చి తమ కులదైవమైన నాగోబాకు పూజలు నిర్వహిస్తారు. మన తరువాత తరాల వారికి ఇలాంటి సంప్రదాయాలు తెలియాలంటే వాటిని సాహిత్యంగా, చిత్రీకరణలుగా భద్రపరచుకోవటం అవసరం. నాగోబా జాతరపై డాక్యుమెంటరీ తీయాలని ఎందుకు అనిపించింది...అని అడిగినప్పుడు ఇవే అభిప్రాయాలు వ్యక్తం చేశారు జెన్నిఫర్. నిజానికి ఆమె తన టీమ్‌తో కలిసి గిరిజనుల నృత్యరీతి గుసాడీపై డాక్యుమెంటరీ తీస్తున్నారు. ఆ క్రమంలో నాగోబా జాతర గురించి తెలుసుకుని దానిని కూడా దృశ్యమాధ్యమంలోకి మార్చాలని భావించారు. గతేడాదే నాగోబా జాతరపై డాక్యుమెంటరీ పూర్తి చేశారు. గంటనిడివితో ఉన్న ఈ డాక్యుమెంటరీని గిరిజనులకు చూపించామని, దీనిని ఫిల్మ్ ఫెస్టివల్స్‌కి పంపాక విడుదల చేస్తామని ఆమె చెప్పారు. దీనికోసం తమ స్నేహితులందరూ కలిసి కొంతవరకు, క్రౌడ్‌ఫండ్, ట్రైబల్ వెల్‌ఫేర్ అసోసియేషన్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖల సహకారంతోనూ ఆర్థిక వనరులు సమకూరాయని జెన్నిఫర్ తెలిపారు.

డాక్యుమెంటరీలు కొత్తకాదు...మూడు నంది అవార్డులు

దేశంలోని వెలుగులోకి రాని కళలు సంప్రదాయాలను గురించి ప్రపంచానికి చెప్పాలనే తపనతో 2015లో గుసాడీ నృత్యరీతిపై చిత్రీకరణ మొదలుపెట్టామని, దీనికోసం ఆదిలాబాద్ మొత్తం తిరిగి అనేకమందిని కలిశామని, అది ఇంకా పూర్తికాలేదని జెన్నిఫర్ అన్నారు. దీనిని కూడా ఒకగంట నిడివితో చిత్రీకరిస్తున్నట్టుగా ఆమె చెప్పారు. జెన్నిఫర్ ఇంతకుముందు కూడా కొన్ని డాక్యుమెంటరీలు, లఘు చిత్రాలు, యాడ్‌ఫిల్ములు రూపొందించారు. 2010లో కచరా అనే 30 నిముషాలు నిడివిగల లఘు చిత్రానికి...మూడు నంది అవార్డులు, కొన్ని అంతర్జాతీయ అవార్డులు అందుకున్నారు. స్ట్రేంజర్స్ అనే షార్ట్ ఫిలిం కేన్స్ షార్ట్ ఫిలిం కార్నర్‌కి ఎంపిక కావడమే కాకుండా 17 అంతర్జాతీయ అవార్డులను గెలుచుకుంది. ది టేకోవర్ అనే డాక్యుమెంటరీ కూడా కేన్స్ షార్ట్ ఫిలిం కార్నర్‌కి ఎంపిక కావడమే కాకుండా 12 అంతర్జాతీయ అవార్డులను సాధించింది.

సామాజిక అవగాహన పెంచే లఘుచిత్రాలు

ఇవే కాకుండా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ కోసం ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన పెంచే రెండు లఘుచిత్రాలను... నటి లావణ్య త్రిపాఠీ, పూరీజగన్నాథ్ కుమారుడు ఆకాష్ పూరీ, నేహలతో రూపొందించారు. షీటీమ్ కోసం జయసుధతో, స్నేహితుల కారణంగా ఎదురయ్యే ఒత్తిళ్లను చూపించే లఘుచిత్రాన్ని ప్రముఖ నటుడు వెంకటేష్‌తో, మహిళా సాధికారతని వెల్లడించే లఘుచిత్రాన్ని రాశీఖన్నాతో జెన్నిఫర్ రూపొందించారు. ఏ అంశంపైన లఘుచిత్రాన్ని రూపొందించాలో దానిపై కథను క్లుప్తంగా చెప్పి తరువాత దానిని డెవలప్ చేస్తామని, స్నేహితులతో కలిసి వీటిని రూపొందిస్తున్నట్టుగా జెన్నిఫర్ తెలిపారు. తాను తీస్తున్న డాక్యుమెంటరీలు లఘుచిత్రాలు అవార్డులు ప్రశంసలు అందుకుంటున్న నేపథ్యంలో తనకు మరిన్ని అవకాశాలు వస్తున్నాయని ఆమె అన్నారు.



నాన్న కలలే...దారి చూపుతున్నాయి

తల్లిదండ్రుల ప్రభావం పిల్లలపై ఉంటుంది. వారి కలల దారిలో నడిచే పిల్లలు మనకు చాలామంది కనబడుతుంటారు. అలాగే జెన్నిఫర్ తండ్రి... చాలా చిన్నతనంనుండే కూతురికి సినిమాలపై అవగాహన పెంచారు. ఎంతగా పెంచారు అంటే...ఇప్పుడు ఇదే తన జీవితం, జీవితలక్ష్యం అనేంతగా. రైల్వేలో పనిచేసిన ఆయనకు సినిమా దర్శకత్వం పట్ల ఎంతో మక్కువ ఉండేదని...ఆయనతో కలిసి చూసిన సినిమాలు, సినిమాలను గురించి తండ్రి చేసిన విశ్లేషణలు తన మనసులో ముద్రవేశాయని అందుకే...తన మనసంతా ఫిల్మ్‌మేకింగే ఉందని ఆమె అన్నారు. సినిమాలంటే కుటుంబమంతటికీ ఇష్టమున్నా...సినిమారంగంలోకి వెళతానన్నపుడు అందరూ ఆశ్చర్యంగా చూశారని, నంది అవార్డు వచ్చాక అమ్మ తన సమర్థతని నమ్మిందని, ఇప్పుడు కుటుంబమంతా తనకు అండగా నిలిచిందని జెన్నీఫర్...తన కెరీర్ ప్రారంభ విషయాలు వెల్లడించారు.

సహనం పట్టుదల అవసరం...


సినిమారంగంలో అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలపై తన అభిప్రాయాలను వెల్లడించారు జెన్నిఫర్. అమ్మాయిలు కూడా ఎంతో ప్యాషన్‌తో ఇక్కడకు వస్తారని...వారున్న పరిస్థితులు, ఆ సినిమా వారికెంత ముఖ్యం అనేదాన్ని బట్టి వారి నిర్ణయాలు ఉండే అవకాశం ఉందని...అప్పటికి ఆ నిర్ణయాలు వారికి కరెక్ట్ అనిపించవచ్చని జెన్నిఫర్ అన్నారు. మరింత మంది అమ్మాయిలు ఈ రంగంలోకి రావాల్సిన అవసరం ఉందని, సినిమాకు సంబంధించిన అన్ని విభాగాల్లోనూ అమ్మాయిల సంఖ్య పెరగాలని ఆమె అన్నారు. ఇక్కడ నిలబడాలంటే సహనం పట్టుదల చాలా అవసరమని, సినిమాల్లోకి రావటం కంటే...ఇక్కడ కొనసాగటం మరింత కష్టమని, దీనిపై ఎంతో ప్రేమ ఉంటేగానీ అది సాధ్యం కాదని, సినిమానే జీవితం అనుకున్నపుడే నిలబడటం సాధ్యమవుతుందని జెన్నిఫర్ అభిప్రాయపడ్డారు.



- వడ్లమూడి దుర్గాంబ

మహనీయులు ఎంచుకున్నది అన్నదానమే!

దానాలలోకెల్లా అన్నదానం గొప్పది. ఇతర దానాలకు పాత్రత చూడాలంటారు. అన్నదానానికి ఆకలే పాత్రత, అర్హత. అన్నదానం వల్ల వచ్చే పుణ్యం మాట అటుంచితే అది ఆకలితో ఉన్న జీవులకు స్వస్థతనిస్తుంది. ఆ విధంగా భూత శాంతి జరుగుతుంది. భూత శాంతి జరిగితే ప్రకృతిలో శాంతి ఏర్పడుతుంది. మహనీయులందరూ అన్నదానానికి ఎంతో ప్రాముఖ్యమిచ్చారు. అన్నదానం చేశారు. వారు చేసిన ఆ దానాలే వారి సందేశం. అవి వారం వారం తెలుసుకుందాం...



మెకన్ దాదా

షిరిడీ సాయినాథుడు కూడా అన్ని జీవాలకు అన్నం పెట్టేవారు. ఆయన ఆచరించిన అన్నదానం ఇంతింతై వటుడింతై అన్నట్లు తన పరిధిని విస్తృతం చేసుకుంటున్నది. అన్ని మతాలలోనూ, ఏదో రూపంలో, ఏదో పేరుతో అన్నదానం ఉంటుంది. 'మధ్యాహ్నం 12 గంటలయ్యిందంటే అన్నం కోసం మన జీవుడు అల్లాడిపోతాడు. తమకు (ఆకలి) ఎలా ఉంటుందో, ఇతరులకు కూడా అలాగే ఉంటుందని తెలుసుకున్న వారు ఉత్తములు' అంటుంది శ్రీ సాయి సచ్చరిత.

ఆకలి తీర్చే ఆహారం భౌతిక పదార్థమే కాదు. అది సాక్షాత్తు బ్రహ్మమే అంటుంది తైత్తరీయోపనిషత్తు. 'నీవు అన్నం తినిపించు, సలాం చేయి, నీకు తెలిసిన వారికైనా సరే, తెలియనివారికైనా సరే' అంటారు మహమ్మద్ ప్రవక్త.

అన్నదానం అనేది అనేక రకాలుగా, అనేక సందర్భాలుగా జరుగవచ్చు. బీదవారికి కొందరు అన్నదానం చేస్తే, అందరికీ నిత్యాన్నదానం చేసేవారు మరికొందరు. దానిని వ్రతంగా స్వీకరించి చేసేవారు ఇంకొందరు. కొన్ని ప్రత్యేక సమయాలలో సందర్భాలలో చేసేవారు కొందరు. వారందరూ చేయటంలో ఆంతర్యమొక్కటే. తమ వద్దకు వచ్చిన జీవులకు అన్నమును ప్రసాదించటమే.

ఆకలి వద్దకు ఆహారం

అన్నదానంలో ఒక అడుగు ముందుకు వేశాడు మెకన్ దాదా. ఆయన థార్ ఎడారి ప్రాంతం వారు. ఎడారిలో దారి తప్పేవారు ఎందరో ఉంటారు. మెకన్ దాదాకు ఒక గాడిద (లైలా), ఒక కుక్క (మోతీ) ఉన్నాయి. గాడిదపై నీరు, ఆహార పదార్థాలను ఉంచి, కుక్క వెంట పంపేవారు. మోతీ దారి తప్పిన వారికి దారి చూపేది. ఆకలి దప్పులతో ఉండేవారు ఆ గాడిదపై ఉన్న ఆహారాన్ని తిని, నీరు తాగేవారు. అవి మండుటెండలో తిరిగేవి మెకన్ దాదాతో. ఒక స్థలంలో కూర్చుండి, తన వద్దకు వచ్చిన వారికి అన్నదానం చెయ్యటం సర్వ సాధారణమే. ఇది ఆపద్బాంధవుల్లా ఎదురు వెళ్లి చేసే అన్నదానం. మెకన్ దాదా, మోతీ, లైలా చిరస్మరణీయులయ్యారు.

అన్నదాన మహిమ



శునకాలకు విందు

మానవులే కాదు మూగ జీవులు కూడా ఆకలికి అల్లాడిపోతాయి.

రాధారమణ్ చరణ్‌దాస్ ఒక మహనీయుడు, ఆయన రామకృష్ణ పరమహంసకు సమకాలికుడు. ఆయన వద్ద ఒక కుక్క ఉండేది. ఆ కుక్కకు కూడా ఆయన ఆశ్రమంలో ఎక్కడైనా దైవ నామస్మరణ జరుగుతున్నపుడు ఒళ్లు తెలిసేది కాదు. ఆనందంతో పొంగి పొర్లేది. అది ఒకనాడు సద్గతి పొందింది. దాని జ్ఞాపకార్థం సంతర్పణ చేయాలనిపించింది. రాధారమణ్ దాస్ గురూజీకి. అప్పుడు ఆయన ఆహ్వానం పంపింది కేవలం కుక్కలకు.

విందు సమయం రానే వచ్చింది. కుక్కలకు విందు ఎలా జరుగుతుందో చూద్దామని ప్రజలు తండోపతండాలుగా వచ్చారు. విందు సమయానికి ఆశ్చర్యంగా ఒక దాని వెనుక ఒక శునకం వచ్చి పంక్తిగా నిలబడ్డాయి. శిక్షణ పొందిన వ్యక్తుల మాదిరి అవి నిలబడటం చూసి ప్రజలు ఆశ్చర్యపోయారు. వాటిలో దైవత్వాన్ని గుర్తించిన గురూజీ వాటికి సాష్టాంగ నమస్కారం చేశారు.

వాటి ముందు అరటిఆకులు పరిచారు. ఆహార పదార్థాలన్నిటిని ఒక ముద్దగా శునకాలు తినేందుకు వీలుగా వడ్డించారు. అవి ఆదరాబాదరా తింటాయనుకున్న వారికి ఆశాభంగమే ఎదురైంది. అన్నిటిని వడ్డించిన తరువాత రాధారమణ్ ఆహారాన్ని స్వీకరింపుమని వాటిని కోరాడు. అప్పుడు ఒక నల్ల కుక్క వచ్చి వడ్డించిన పదార్థాలను వాసన చూసుకుంటూ వేగంగా వెళ్ళిపోయింది. అందరూ 'హరి హరి' అని ఆనందంగా నినాదాలు చేశారు. అప్పుడు మాత్రమే అవి తమ ముందున్న ఆహార పదార్థాలను తినడం ప్రారంభించాయి. ఇది చూసి అందరూ ఆశ్చర్యచకితులయ్యారు. అవి ఘనపదార్థాలను భుజించిన తర్వాత వాటి ముందుంచిన ముంతలలో నీటిని పోయగా అవి తాగాయి. ఆకులలో మిగిలిన పదార్థాలను కొందరు ప్రసాదంగా తీసుకున్నారు.

కాగా సంతర్పణలో ఏవైనా తప్పులు జరిగి ఉంటే వాటిని క్షమింపుమని రాధారమణ్ చరణ్ ఆ శునకాలలో ఉన్న హరిని ప్రార్థించారు. ఇక ఆ శునకాలు వచ్చిన విధంగానే ఒకదాని వెనుక ఒకటి నిష్క్రమించాయి.

గందరగోళం, రసాభాస అవుతుందనుకున్న వారికి కనువిప్పు కలిగింది. ప్రతి జీవిలో ఉండే హరిని గుర్తించాలి. అప్పుడే అంతా సవ్యంగా, ఆనందంగా సాగుతుంది. జంతు కోటిలో జగన్నాథుని గాంచటమే పరమావధి. కంటికి కనిపించే జీవులే కాదు. కంటికి కనపడని అదృశ్యశక్తులు కూడా అన్నదానం సమయంలో దానిని స్వీకరించటానికి వస్తాయి. అయితే అవి ప్రత్యేకంగా జరిగే అన్నదానాలకే వస్తాయి.

- ముళ్ళపూడి పాండురంగ సాయినాథ్
మున్నలూరి బోస్

చింతన

క్షేత్రక్షేత్రజ్ఞ భేదము జ్ఞానదృష్టితో దర్శిస్తే పరమగతి



అధ్యాయం 13, శ్లోకం- 35

క్షేత్రక్షేత్రజ్ఞయోరేవమ్
అంతరం జ్ఞానచక్షుషా।
భూతప్రకృతిమోక్షం చ
యే విదుర్యాంతి తే పరమ్॥

తాత్పర్యం

దేహము, దేహమును ఎరిగిన క్షేత్రజ్ఞునకు నడుమ గల భేదాన్ని జ్ఞానదృష్టితో దర్శించి, ప్రకృతి బంధము నుంచి మోక్షాన్ని పొందు విధానము ఎరుగగలిగినవారు పరమగతిని పొందగలరు.

భాష్యం

ఈ అధ్యాయము నందు శరీరము, దాని యజమాని ఆత్మ పరమాత్మల గురించిన జ్ఞానము అందించారు. ఎవరైతే ఆత్మ, 24 మూలకాలతో సంపర్కము లోనికి వచ్చుట వలన ఈ ప్రపంచము కొనసాగుతున్నదని, భగవంతుని యదార్థ స్థితిని కూడా అర్థము చేసుకొనగలరో వారు ఆధ్యాత్మిక ప్రపంచమును చేరుకొనుటకు అర్హులు అవుతారు. ఒక ఆధ్యాత్మిక గురువు నుండి విని, ఆయన సూచనలను పాటించినట్లయితే ఈ జ్ఞానమును సంపూర్ణముగా అర్థము చేసుకొనగలుగుతారు.

అంతర్జాతీయ కృష్ణ చైతన్యసంఘ సంస్థాపకాచార్యులు కృష్ణ కృపామూర్తి శ్రీశ్రీల ఎసి భక్తి వేదాంతస్వామి ప్రభుపాదులు రచించిన 'భగవద్గీత' యధాతథము ఆధారంగా సమర్పిస్తున్నాము.

మౌనమే అసలు ప్రసంగం



మౌనమే అసలు ప్రసంగం. మాటలే దాన్ని అడ్డుకుంటుంటాయి. మౌనం ఒక నిరంతర భావ ప్రవాహం. అంతేకాదు అదొక అచల, అద్వయ, అద్వితీయ, రమణీయ మనోజ్ఞ భూమిక. ప్రబోధం, ప్రచారం, సందేశం, ఆదేశం వంటి విధానాలున్నా మౌనంగా ఆదేశించిన మహాత్ములు ఇద్దరు. ఒకరు శ్రీమేధాదక్షిణామూర్తి, మహర్షి రమణులు. చిన్ముద్రను ధరించిన, ఆనందం సాకారమైన దక్షిణామూర్తి శ్రీశంకరుల భావనా భూమికలో దక్షిణము అమూర్తమైన ఒక గురు స్వరూపం.

ఆధునిక కాలంలో ఇహము - అహము ఉండగానే సందేహ నివృత్తి చేయగల సద్గురువు అవసరం ఏర్పడినపుడు ఘనీభవించిన మౌన భూమిక నుంచి సంశయ నివృత్తిని అనుగ్రహించిన గురూణాం గురువుగా ఉండటం, ఒక అద్భుత వాస్తవం.

భిన్న ప్రవృత్తులతో, భిన్న ప్రణాళికలతో తమ దగ్గరకు వచ్చిన వారందరికీ, వారివారి స్థాయిని బట్టి, స్థితిని బట్టి రమణులు ప్రసాదించిన వీక్షణ దీక్ష, మౌనం ద్వారా సమాధానాన్ని అనుగ్రహించింది. అదొక నిర్మమ, మార్మిక మౌన విధానం.

ఒక శివరాత్రి నాడు, దక్షిణామూర్తి స్తోత్రాన్ని, దాని అర్థాన్ని మహర్షి ద్వారా వినాలనుకున్న వారికి, ఆ రాత్రంతా మహామౌన స్థితి అనుభవంలోకి వచ్చి, తత్త్వార్థమంతా ఒక శబ్దమైనా చిందకుండా అర్థం కావటం, ఒక మహాసన్నివేశం.

ఎన్నో సందేహాలను, ప్రశ్నలను తయారు చేసుకుని, మహర్షిని స్వయంగా అడిగి తెలుసుకోవాలనుకున్న పాల్ బ్రింటన్‌కు ఆ అవసరమే లేకపోయింది. రమణ సన్నిధిలో ఏర్పడిన మౌన ప్రవాహంలో, తనలోకి తాను తెలియకుండానే ప్రయాణించిన బ్రింటన్‌ది నిరుప మాన అనుభవం.

సందేహాలు నివృత్తి కావటంతో పాటు ప్రశాంత స్థితి కలగటం మహామౌనం అందించే నిశ్చలానందం. ఒకసారి ఇంతటి దివ్యానుభవం కలిగిన తర్వాత, ఆ స్థితిని స్వీయ సాధన ద్వారా విస్తృతం చేసుకుంటూ ఉండాలి. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా, విజృంభించటానికి వాసనామయమైన మనసు ఎలాగూ ఉండనే ఉంది. మనోభూమికకూ, మౌన భూమికకూ మధ్య ఉన్న అంతరాన్ని గమనించుకోవటం ప్రధానం. దీనికైసమర్పణ, శరణాగతి, వినయం ఉండాలి.

సాధకుడు తన అస్తిత్వాన్ని, ఉనికిని వదులుకోవటమే సమర్పణ.

తాను కాని మరొక వస్తువుకి శరణాగతి చెందితే అది తాత్కాలికమే. తనకు తాను శరణాగతి చెందాలి. అంటే వ్యక్తిత్వాన్ని వదులుకున్నా, ఇంత జరిగినా, నిర్వికారంగా, నిరామయంగా, నిరహంకారంగా ఉండగలిగితే అది వినయం.

ఈ మూడూ ఆత్మ విచారం వైపు నడిపించే దివ్య సాధనాలు. సాధన నిరంతరం కొనసాగాలి. ఏ చిన్న అంతరాయం కలిగినా మళ్లీ కథ మొదటికొస్తుంది.

సాధన ఏ విధంగా సాగాలి? అని ప్రశ్నించుకున్నపుడు దేహంతో సహా ఏ వస్తువుతోనూ తాదాత్మ్యం చెందని వైరాగ్య భావన ఉండాలి. అది అభ్యాసపూర్వకమై ఉండాలి. శరీరానికి, మనసుకు ఉన్న యదార్థ సంబంధాన్ని గురించిన నిత్య స్పృహ ఉండాలి. అంటే శరీరం అశాశ్వతమని, మన సంటే ఆలోచనల సమూహమని, ఈ రెండిటికి మూలము, అతీతము అయిన ఆత్మను నేనన్న భావన స్థిరంగా ఉండాలి. అదే ఆత్మ విచార మార్గం. ఆ మార్గంలో ప్రయాణం ఎంతో సులభం.


సాధనలో మునిగిన మనసుకు వ్యాపకం తక్కువ. ఆలోచనలు తక్కువ. కనుక ప్రాపంచికమైన కార్యకలాపాలు ఏ ఆటంకమూ లేకుండా జరిగిపోతూ ఉంటయ్. తెర మీద బొమ్మలు ఎంత వేగంగా, కళాత్మకంగా, కలాకలాపంగా కదలిపోతున్నా స్థిమితంగా ఉన్నట్టు కనిపిస్తయ్. దైనందిన కర్మలన్నీ ప్రణాళికాబద్ధంగా జరిగిపోతుంటాయ్. అది కర్తృత్వం ఎరుగని కార్యనిర్వహణ. కర్తృత్వం లేదు కనుక బంధన, అనుభవం, ఫలితం అంటూ ఉండవు. ఒక వేళ ఉన్నా అదంతా పిడికిటపట్టరాని పాదరసం వంటివే. అంటేదీ లేదు. అంటించుకునేదీ లేదు.

కనుకనే జ్ఞానికి కర్మలుంటాయా? అంటే 'ఉంటయ్ అయితే ఆయన వాటిని పరమ నైపుణ్యంతో చేస్తాడు' అంటారు మహర్షి. ఏమీ అనని, ఏమీ చేయనట్లుండే జ్ఞాని నిరంతరమూ అంటూనే ఉంటాడు, కాని మౌనంగా! అదే మౌన శక్తి! అదొక ప్రశాంతదాయి!



- వి.యస్.ఆర్. మూర్తి
9440603499

నేనెవడను?



విచారణ ఎంతవరకు ఆవశ్యకము?

మనస్సులో ఎంతవరకు విషయ వాసనలు మిగిలి ఉంటాయో అంతవరకు నేనెవడను? అనే విచారణ అవసరం. తలంపులు కలుగుతుంటే వానిని అక్కడికక్కడే (పుట్టిన చోటే), అప్పటికప్పుడే విచారణ చేత నిర్మూలించాలి. ఇతరమైన దానిని ఆశించక పోవడమే వైరాగ్యం లేక నిరాశ. తనను తాను వదలక పోవడం జ్ఞానం. నిజానికి వైరాగ్యం, జ్ఞానం రెండూ ఒకటే. ముత్యాలను సంపాదించేవాడు తన నడుముకు రాళ్లను కట్టుకుని మునిగి, సముద్ర గర్భంలో ఉండే ముత్యాలను సంపాదించే విధంగా ప్రతి ఒక్కడు వైరాగ్యాన్ని పూని, తనలో లోతుగా మునిగి, ఆత్మ ముత్యమును పొందవలెను. తన స్వరూపము నందే వరకు తాను నిరంతరం స్వరూప స్మరణము కలవాడైతే అది ఒక్కటే చాలు. కోటలోపల శత్రువులు ఉన్నంతవరకు బయటకు వస్తూనే ఉంటారు. ఎలా వచ్చిన వారిని అలాగే చంపుతూ ఉన్నట్లైతే కడకు కోట వశం అవుతుంది.

ప్రశ్నలు-సమాధానాలు

స్వరూప స్వభావమేమి?

యథార్థముగ ఉన్నది ఆత్మస్వరూపం ఒక్కటే. జగజ్జీవేశ్వరులు ముత్యపు చిప్పలోని వెండి వలె కల్పనా మాత్రులే. ఈ ముగ్గురూ ఒక్కమారే తోచి ఒక్కమారే అదృశ్యమౌతారు. 'నే'నను తలంపు కించిత్తు కూడా లేని తానే స్వరూపము. అదియే మౌనం అనబడుతుంది. స్వరూపమే జగము; స్వరూపమే నేను; స్వరూపమే ఈశ్వరుడు. సకలము శివస్వరూపమే.

అనువాదం: ప్రణవానందులు

శ్రీ రమణాశ్రమము, తిరువణ్ణామలై వారి సౌజన్యంతో

Facebook page https://www.facebook.com/ Sri Ramana Telugu
website http://www.sriramanamaharshi.org/ tel/

దిన ఫలాలు

మేష రాశి: వ్యాపార ఒప్పందాలు అనుకూలం. ప్రయాణాల విషయంలో అనుకూలత ఉంటుంది. విదేశీ లావాదేవీలు ఉపకరిస్తాయి. వ్యాపారకార్యాలలో అనందకర సంఘటనలు చోటు చేసుకుంటాయి. గృహ విషయాల్లో ఇబ్బందులు పరిష్కరింపబడతాయి. ఆరోగ్యంలో ప్రతికూలత తగ్గుతుంది. కోర్టు వ్యవహారాల్లో ప్రత్యర్థులు బలహీనపడతారు. ఆదాయంలో మెరుగైన మార్గాలు సులభతరమవుతాయి.

వృషభ రాశి: కోర్టు వ్యవహారాలు, ప్రక్రియలు ప్రతికూలతను కలిగిస్తాయి. ఆధ్యాత్మిక కార్యాలు, కార్యక్రమాలు ఉపకరిస్తాయి. ఆర్థిక లావాదేవీల్లో జాగ్రత్తలు పాటించాలి. ప్రయాణాల ద్వారా ప్రయోజనాలు పొందుతారు. శారీరక రుగ్మతలు ఉంటాయి. ఆరోగ్యంలో ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగ వ్యవహారాలలో చిరు సమస్యలు ఎదుర్కొంటారు. ఆదాయం పర్వాలేదు.

మిథునం: ప్రయాణాల విషయంలో జాగ్రత్తలు పాటించాలి. ఆర్థిక ప్రయత్నాలు పర్వాలేదు. మానసిక రుగ్మతలు పెరుగుతాయి. పిల్లల విషయంలో శ్రద్ధ తప్పనిసరి. అధిక యత్నాలతో అనుకూల పరిస్థితులు అర్థికంగా ఉంటాయి.

కర్కాటకం: శత్రుభీతి పోతుంది. ఆర్థిక లావాదేవీలు ఉపకరిస్తాయి. పనుల్లో ఒత్తిళ్లు పెరుగుతాయి. ఆరోగ్యం ఖర్చులు కొనసాగుతాయి. మిత్రుల ప్రోత్సాహం లోపిస్తుంది. ఆదాయంలో అసహన పరిస్థితులు పెరుగుతాయి.

సింహం: స్థిరాస్తి నిర్ణయాలుఅనుకూలం. ఆర్థిక క్రమశిక్షణ ఉంటుంది. రుణ ఒత్తిళ్లు పెరుగుతాయి. మానసిక ధైర్యం పెరుగుతుంది. ఆరోగ్య అనుకూలత పెరుగుతుంది. వ్యాపార విజయాలు దగ్గరవుతాయి. ఆదాయంలో అయోమయ పరిస్థితులున్నా అధిగమించగలుగుతారు.

కన్య రాశి: విదేశీ లావాదేవీలు అనుకూలం. స్వతంత్ర నిర్ణయాలు లాభిస్తాయి. వ్యయం నియంత్రించగలుగుతారు. ఆరోగ్యంలో అనుకూల మార్పులుంటాయి. పనులలో వేగం తగ్గుతుంది. ఆదాయంలో అనుకూల మార్పులుంటాయి.

తుల రాశి: వాహన కొనుగోళ్లు లాభిస్తాయి. ప్రోత్సాహ పరిస్థితులు వృత్తిలో కొనసాగుతాయి. శ్రమ అధికంగా ఉంటుంది. ఆరోగ్య ప్రతికూలత తగ్గుతుంది. అసహన పరిస్థితులు ఆర్థికంగా ఉంటాయి. ఆదాయాన్ని పెంచుకునే మార్గాలు సులభతరమవుతాయి.

వృశ్చిక రాశి: ఉద్యోగ ప్రయత్నాల్లో విజయాలు సాధించగలుగుతారు. అసంతృప్తి సంఘటనలు అన్ని రంగాల వారికి కొనసాగుతాయి. ఆదాయం పర్వాలేదు. అసహన పరిస్థితులను పరిష్కరించలేకపోతారు. ఆదాయం పర్వాలేదు.

ధనూ రాశి: శ్రమ అధికమవుతుంది. గృహ కార్యాలు, కార్యక్రమాలు అనుకూలం. ఉద్యోగ ప్రయత్నాలు లాభిస్తాయి. ఆకస్మిక ఖర్చులు లేకపోలేదు. ఆరోగ్యంలో మంచి మార్పులు చేకూరుతాయి. గతంలోని పొరపాట్లు వెలుగు చూస్తాయి. ఆదాయంలో మెరుగైన అవకాశాలు దగ్గరవుతాయి.

మకర రాశి: రుణ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆకస్మిక ఖర్చులు పెరుగుతాయి. ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరి. వ్యాపారంలో అవమానకర సంఘటనలు ఉంటాయి. ఆదాయ మార్గాలు ఇబ్బందులు పెడతాయి.

కుంభ రాశి: ఆరోగ్యంలో రుగ్మతలు తగ్గుతాయి. చేపట్టే కార్యాలలో అలసత్వం పెరుగుతుంది. ప్రయాణాలు అనుకూలం. శుభ వార్తలు వింటారు. ఆదాయం పర్వాలేదు.

మీన రాశి: నూతన కార్యాలలో ప్రోత్సాహం ఉంటుంది. ఉద్యోగ వ్యవహారాల్లో విజయాలుంటాయి. ఆరోగ్యంలో మెరుగైన మార్పులుంటాయి. ముఖ్య కార్యక్రమాలు మధ్యలోనే అగిపోయే అవకాశం ఉంది కాబట్టి జాగ్రత్తలుతప్పనిసరి. ఆదాయాన్ని ఆశించినంతగా పొందలేకపోతారు.



శ్రీ నూకల సూర్యనారాయణ
nookalasuryanarayana@gmail.com

సరిగమలు

ఏకమొత్తంలో మ్యూచ్యువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టలేనివారు ఎంచుకునే పద్ధతి సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్(సిప్స్). వీటి ద్వారా పెట్టుబడి పెడతారు. అంటే నెలకి ఇంతని సిప్స్ కింద చెల్లిస్తారు. అయితే మ్యూచ్యువల్ ఫండ్స్‌లో సిప్స్‌లో పెట్టుబడి పెట్టేటప్పుడు మార్కెట్ పరిస్థితులు ఎలా ఉన్నా కాని మీ సిప్‌లు ఈక్విటీ కిందకే వెళ్తాయి. మీరు నెలవారీ కట్టే డబ్బు కూడా చివరివరకు అంతే ఉంటుంది. మీరు పైకెగసిన మార్కెట్లో ఎక్కువ యూనిట్లు కొన్నా తగ్గిన మార్కెట్లో తక్కువ యూనిట్లు కొన్నా చెల్లించాల్సిన మొత్తం ఒకటే ఉంటుంది. సాధారణ సిప్‌కు పోటీగా ఇప్పుడు ఫండ్స్ ఇండియా వారి స్మార్ట్‌సిప్ మార్కెట్లోకి వచ్చింది. దీంట్లో పెట్టుబడి సాధారణ సిప్ కంటే లాభదాయకం.



ఈక్విటీలలోనే పెట్టకుండా మార్కెట్ పరిస్థితులనుబట్టి పెట్టుబడులు పెడుతుంది. ఈక్విటీలో పెట్టాలా లేక డెబిట్‌లో పెట్టాలా అని బేరీజు వేసి దాని ప్రకారం కేటాయిస్తుంది.

సాధారణంగా మ్యూచ్యువల్ ఫండ్స్‌లో అయితే సిస్టమేటిక్ ప్లాన్ మీ డబ్బును కేవలం ఈక్విటీ మార్కెట్లోకి గుడ్డిగా తీసుకెళ్లడం వలన ఒక్కోసారి మీరు నష్టపోవచ్చు. లాభపడవచ్చు. అది మీ చేతిలో ఉండదు. పైగా మార్కెట్ ఎలా ఉన్నా మీరు నెలవారీగా స్థిరంగా పెట్టే పెట్టుబడి అలానే ఉంటుంది. మార్కెట్ డౌన్ ఉన్నప్పుడు ఎక్కువ డబ్బును పెట్టుబడి పెట్టడం, మార్కెట్ పైకెగసినప్పుడు తక్కువ పెట్టుబడులు పెట్టడం ఎంతవరకు సమంజసం? అనేదే నిపుణులు చేసిన ఈ విశ్లేషణ.

ఫండ్‌లో, ఇంకా మిగిలింది ఫ్రాంక్లిన్ ఇండియా అల్ట్రా షార్ట్ బాండ్ ఫండ్‌లో పెడుతుంది. మార్కెట్లో ఎన్నో రకాల సిప్ ఆప్షన్లుంటాయి. కొందరు ఆన్‌లైన్ డిస్ట్రిబ్యూటర్లు వివిధరకాల సిప్స్ నడుపుతుంటారు. వాటివలన నెల వాయిదాలు తగ్గించడమో పెంచమో జరుగుతుంది. ఫండ్స్ ఇండియా డాట్‌కామ్‌కి సిప్ విలువను విశ్లేషించే కొత్త విధానం ఉంది. ప్రతి నెలా ఫండ్స్ ఇండియా మీ ఫండ్ విలువ ఏమాత్రం పెరిగిందో చెప్తుంది. ఒకవేళ మీరు అనుకున్నట్లుగా పెరగలేదనిపిస్తే అప్పుడు సిప్‌లో ఇంకొంత డబ్బు పెట్టాలని సూచిస్తుంది. అయితే మీ ఆర్థిక లక్ష్యాన్ని చేరడానికి ఇది సైద్ధాంతిక మార్గం కాదు. పెట్టుబడి పెట్టేవారికి ఎంత రిటర్న్ రావాలనుకుంటున్నారనే విషయంపై అంచనా ఉండాలి. కాని అవాస్తవిక అంచనాలతో, అత్యధిక రిటర్న్‌లు ఉండాలనుకుంటే సరికాదు.

ఫండ్‌హౌస్ వేసిన లెక్కలు ఈక్విటీ ఫండ్‌లో క్రమానుగతంగా ఎంత డబ్బు పెట్టుబడి పెట్టాలో నిర్ణయించి చెప్పినప్పటికీ నెలయ్యేసరికి బయటకు వచ్చే మొత్తం అదే ఉంటుంది. సిప్స్ విలువ, ఇంకా ఇతర మంచి సిప్

కొత్త 'స్మార్ట్‌సిప్' వచ్చేసింది

మ్యూచ్యువల్ ఫండ్స్‌లో పెట్టుబడికి నయా టూల్

ఫండ్స్ ఇండియా స్మార్ట్ సిప్ విధానం కేవలం క్రమానుగతంగా సిప్స్ విలువ ఎంత ఉందో లెక్కించి చెప్పడమే కాకుండా స్మార్ట్‌సిప్ పద్ధతి తీసుకువచ్చింది. సాధారణ మ్యూచ్యువల్ ఫండ్స్‌లాగా కేవలం

ఫండ్స్ ఇండియా స్మార్ట్‌సిప్ అనే కొత్త టూల్‌ను ఫండ్స్ ఇండియా ఆరంభించింది. ఫ్రాంక్లిన్ టెంప్లీటన్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీతో కలిసి పనిచేస్తోంది. మీరు పెట్టుబడిగా పెట్టిన డబ్బును తమ రెండు టెంప్లీషన్ స్కీమ్‌లలో పెడుతుంది. ఒకటి ఫ్రాంక్లిన్ ఇండియా ఈక్విటీ ఫండ్ ఈక్విటీ ఫండ్. రెండవది ఫ్రాంక్లిన్ ఇండియా అల్ట్రా షార్ట్ బాండ్ ఫండ్. ఇది డెబిట్ ఫండ్. ఈక్విటీ రేషియో ధర, బుక్ రేషియో ధర, ఈక్విటీ మీద వచ్చే రిటర్న్‌లు, క్యాష్ ఫ్లో ఇలా ఫండ్ మార్కెట్‌కు ఎన్నో కారణాలుంటాయి. ఇవన్నీ లెక్కగట్టుకుని ఈక్విటీ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలి. తర్వాత మిగిలింది డెబిట్‌లో పెట్టచ్చు. ఈ మోడల్ ప్రకారం 70 శాతం పెట్టుబడులు ఫ్రాంక్లిన్ ఇండియా ఈక్విటీ

ప్రోగ్రామ్‌లలాగా ప్రతినెల కట్టవలసిన మొత్తంలో మార్పులుండటమే కాకుండా స్మార్ట్ సిప్‌లకు కూడా నెలవారీ కేటాయింపు అలానే ఉంటుంది. ఎందుకంటే అది ఆస్తి కేటాయింపు(అసెట్ అలొకేషన్‌విధానం) అనుసరిస్తుంది. ఈక్విటీ ఫండ్స్‌లో పెట్టే డబ్బు ప్రతినెలా మారుతుంటే మిగిలింది ఆటోమేటిక్‌గా డెబిట్ ఫండ్‌లోకి వెళ్లిపోతుంది. స్మార్ట్ సిప్ మీకు మంచి రిటర్న్‌లు ఇస్తుందా అంటే ఇస్తుందనే నిపుణులు చెప్తున్నారు. ఫండ్స్ ఇండియా గత పదేళ్ల నుంచి ఈ రెండు పథకాల మీద పెట్టుబడులు పెట్టి పరీక్షిస్తోంది. ప్రతి పెట్టుబడి కాలపరిమితి ఐదేళ్లు. అది ఎఫ్ఇఎఫ్‌లో 70 శాతం, ఎఫ్ఐయుఎస్‌లో 30 శాతం పెట్టుబడులు పెట్టే సాధారణ సిప్ కంటే స్మార్ట్ సిప్ 1.6 శాతం ఎక్కువ ఇస్తుంది.

ఈక్విటీ మార్కెట్‌లో చురుకుగా పెట్టుబడులు పెట్టడం



మంచిదే. కాని మార్కెట్ టైమింగ్ తెలియాలి. మనం ఈ బాధలు పడవలసిన అవసరం లేకుండా ఫండ్స్ ఇండియా చూసుకుంటుంది. దానికి మీ పోర్ట్‌ఫోలియోలో 6 నుంచి 8 స్మార్ట్‌సిప్ పథకాలుండాలి. అయితే మీరు ప్రత్యక్షంగా ఫ్రాంక్లిన్ టెంప్లీషన్‌కి డైరెక్ట్‌గా వెళ్లలేరు. కేవలం ఫండ్స్ ఇండియా నుంచి మాత్రమే వెళ్లగలరు.

మీరు ఫండ్స్ ఇండియా వినియోగదారు కావడానికి కేవలం స్మార్ట్‌సిప్‌కోసం మాత్రమే అకౌంట్ తెరవక్కరలేదు. మ్యూచ్యువల్ ఫండ్స్‌లో ఇతర పెట్టుబడులు పెట్టడానికి కూడా ఇది సులవైన వేదిక. దీంతోపాటు మ్యూచ్యువల్ ఫండ్ యుటిలిటీ లాటి ఇతర వేదికలు కూడా ఉన్నాయి. దానిద్వారా ప్రత్యక్షంగా పెట్టుబడులకు ప్రణాళిక వేయవచ్చు. మీరు ఎంచుకునే వేదికలు వారు అందించే ఫీచర్లు, ధరలనుబట్టి నిర్ణయించుకోవాలి. మీరు ఫండ్స్ ఇండియా వినియోగదారు అయితే స్మార్ట్‌సిప్ గురించి మీరు ఆలోచించవచ్చు.

విద్యారుణంపై పన్నులబ్ధి



చదువులు కొనుక్కునే పరిస్థితులు కాబట్టి చదువు ధర పెరిగిపోతోంది. పరిష్కారంగా విద్యారుణాలు ఊరట కలిగిస్తున్నాయి. విద్యారుణం తీసుకుంటే దాని మీద వడ్డీ పన్నుకట్టాలి. విద్యారుణమే కాకుండా సెక్షన్ 80ఇ కింద మీరు పిల్లల స్కూల్ చదువుకోసం కట్టే ఆ పన్నుకు కోతపడి మీరు లబ్ది పొందాలంటే దాని వివరాలు తెలిసి ఉండాలి.

చదువు మీద ఖర్చుకు కట్టాల్సిన పన్నును రెండు విధాలుగా తగ్గించుకోవచ్చు.

స్కూల్ ఫీజు

ఆదాయపు పన్ను చట్టంలో సెక్షన్ 80సి కింద ట్యూషన్ ఫీజు పన్ను మినహాయింపునకు అర్హత ఉంటుంది. తల్లిదండ్రులు స్కూల్‌కి, యూనివర్సిటీకి కట్టిన ట్యూషన్ ఫీజును పన్ను బారి నుంచి కొంత తప్పించవచ్చు.

ఒక ఆర్థిక సంవత్సరానికి లక్షన్నర వరకు పెట్టిన ఖర్చు ఆ సెక్షన్ కింద అర్హత పొందుతుంది. దాంతోపాటే ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్, ఈక్విటీ లింక్‌డ్ సేవింగ్స్ స్కీమ్ వంటి ఇతర పెట్టుబడులు కూడా ఈ సెక్షన్ కిందకే వస్తాయి. అయితే ఈ పన్నుకోత కేవలం ట్యూషన్ ఫీజుకు మాత్రమే వర్తిస్తుంది. ఈ పన్ను కోత వేరేవాటికి ఉండదు. డెవలప్‌మెంట్ ఫండ్, క్యాపిటేషన్ ఫీ, బిల్డింగ్ ఫండ్ ఇలా స్కూల్‌కు చేసే ఇతర చెల్లింపులు ఈ సెక్షన్ కిందకి రావు. ప్రైవేట్ ట్యూషన్ లేక ఇతర కోచింగ్ క్లాసులకు కూడా ఇది వర్తించదు. కేవలం ఇద్దరు పిల్లల వరకే ఈ లబ్ది కలుగుతుంది. స్కూలు లేదా విద్యా సంస్థలు మనదేశంలో ఉండాలి. అది కూడా ఫుల్‌టైమ్ కోర్సు అయి ఉండాలి.

విద్యారుణం మీద వడ్డీ

ఉన్నత చదవుల ఫీజులు ఎక్కువగా ఉంటే విద్యారుణం ఒక ఆప్షన్. మీరు విద్యారుణం తీసుకుని ఉంటే దానికి మీరు కట్టే వడ్డీ మీద పన్ను కట్టాలి. అయితే సెక్షన్ 80ఇ కింద మీరు కట్టే ఆ వడ్డీకి పన్నుకోత లబ్ది పొందవచ్చు. విద్యారుణాన్ని విద్యార్థి తన సొంత చదువు కోసం తీసుకోవచ్చు. జీవిత భాగస్వామి లేక మీ పిల్లలు మీ తరపున విద్యారుణం తీసుకోవచ్చు. లేదా స్థానిక సంరక్షకుని హోదాలో విద్యార్థి చదువుకోసం రుణం తీసుకోవచ్చు. వీరంతా పన్ను లబ్దికి అర్హులు. విద్యారుణం ఒక ఆర్థిక సంస్థ లేక చారిటబుల్ సంస్థ నుంచి తీసుకోవచ్చు. ఎనిమిదేళ్ల కోసం వడ్డీ క్లెయిమ్ చేసుకోవచ్చు. లేదా రుణం తిరిగిచెల్లించే కాలపరిమితి, ఈ రెండిటిలో ఏది తక్కువ ఉంటే అది పరిగణనలోకి తీసుకుంటారు. మీరు ఎక్కడి నుంచయితే రుణం తీసుకుంటారో ఆ సంస్థ నుంచి మీరు ఎంత వడ్డీ చెల్లించారో తెలిపే సర్టిఫికేట్ తీసుకురావాలి. ఈ సెక్షన్ కింద వడ్డీ మీద క్యాప్‌ను క్లెయిమ్ చేసుకోలేరు. అయితే కేవలం వడ్డీ మీద మాత్రమే పన్నులబ్ది లభిస్తుంది. చెల్లించిన అసలుకు దీనితో సంబంధం ఉండదు. విద్యారుణంలో తల్లిదండ్రులు, విద్యార్థులు సహ రుణగ్రహీతలు. ఈ సెక్షన్ కింద తమ సొంతానికి లేదా తమ పిల్లలకోసం టాక్స్ క్లెయిమ్ తీసుకునే అవకాశం కల్పిస్తుంది. తల్లిదండ్రులు రుణం తీసుకున్న తొలి సంవత్సరాలలోనే క్లెయిమ్ చేసుకుంటే మంచిది. పిల్లలు ఉద్యోగానికి వచ్చిన తర్వాత అయితే పిల్లలు క్లెయిమ్ చేసుకోవాలి. తల్లిదండ్రులో లేదా పిల్లలో ఎవరో ఒకరు మాత్రమే క్లెయిమ్ చేసుకోగలరు.


2019-20 తాత్కాలిక బడ్జెట్ పన్ను చెల్లింపుదారులకు కొంత లబ్దిని, ఇంకొన్ని రిబేట్లని తీసుకువచ్చాయి. 5 లక్షల టాక్సబుల్ ఆదాయం ఉన్నవారు అసలు పన్ను కట్టక్కరలేదు. ఏడాదికి ఐదులక్షల కంటే తక్కువ ఆదాయం ఉంటే టాక్స్ రిబేట్ దొరుకుతుంది. మరి మీరు టాక్స్ రిబేట్ పరిధిలోకి వస్తారా లేదా అన్నది ఎలా చెక్ చేసుకోవాలి?

ఇప్పటివరకు ఉన్న నియమాల ప్రకారం 2.5 లక్షల వరకు ఆదాయపు పన్ను వర్తించదు. 2.5 లక్షల

కొత్త బడ్జెట్

పన్ను లబ్ధికి మీరు అర్హులేనా?

నుంచి 5 లక్షల ఆదాయం వరకు 5 శాతం పన్ను కడుతున్నారు. అంటే ఏడాదికి 12,500 వరకు ఉండవచ్చు. ఇప్పుడు 5 లక్షల ఆదాయం ఉన్నవారు ఇప్పటికే 2,500 పన్ను రిబేట్ పొందుతున్నారు కాబట్టి ఏడాదికి 10,000 లాభం పొందుతారు.



శ్లాబ్	పన్ను రిబేట్ - 60 ఏళ్ల కంటే తక్కువ	60-80ఏళ్ల వయసు వారు	80కన్నా ఎక్కువ వయసు
2.5 లక్షల వరకు	ఏమీ లేదు	ఏమీ లేదు	ఏమీ లేదు
2.5-3 లక్షలు	5శాతం	ఏమీ లేదు	ఏమీ లేదు
3-5 లక్షలు	5 శాతం	ఏమీ లేదు	ఏమీ లేదు
5-10 లక్షలు	20శాతం	20శాతం	20శాతం
10లక్షలు పైన	30శాతం	30శాతం	30శాతం

డబ్బు ఆదాకు తీరైన మార్గాలు

జీతం లక్షల్లో ఉంటుంది. కాని ఆదా చేయడానికి ఎప్పటికప్పుడు చేతిలో డబ్బు సరిపోదు. కొందరికి కొద్దిపాటి జీతమే ఉంటుంది. కాని పక్కా ప్రణాళికతో ఉంటారు. వారిదగ్గర ఎప్పుడూ డబ్బు ఉంటుంది. మనచుట్టుపక్కల పరిస్థితులన్నీ మనల్ని మరింత ఖర్చు పెట్టేదిశగానే తీసుకెళ్తాయి. ఒకటి కొంటే రెండు ఉచితం అనే ఆఫర్లను ఎలా వదులుకోగలం? కాని కొనేయాలన్న ఆత్రుతను కొద్దిసేపు లేదా కొద్దిరోజులు తగ్గించుకుంటే డబ్బు ఆదా అంత కష్టం కాదు. డబ్బు ఎప్పటికప్పుడు ఆదా చేసి ప్రణాళిక వేసుకుంటే భవిష్యత్తులో లక్ష్యాలు చేరడం సులువు అవుతుంది. ఈ సూత్రాలు పాటిస్తే డబ్బు ఆదా చేయడంలో విజయం సాధించవచ్చు.

ఆరునెలలకు ఖర్చును ఎలా తగ్గించాలి

ప్రతి రెండిట్లో ఒకదాన్ని తగ్గిస్తే ఎక్కువ ఆదా చేయగలుగుతారు. ఎక్కువ సంపాదించాలి లేదా తక్కువ ఖర్చు పెట్టాలి. ఎక్కువ సంపాదించడం అంత సులువుగా జరిగేపని కాదు. ఇక మిగిలింది ఖర్చు తక్కువ పెట్టడమే. ఆరునెలలకు మీకు వచ్చే ఖర్చు ఎంత ఉంటుందో ముందు లెక్కవేయాలి. వాటిల్లో ఎక్క తగ్గించగలమో చూడాలి. ఇది ముఖ్యంగా డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు నుంచి ఖర్చుపెట్టేవారికి వర్తిస్తుంది. ఒక ఐదారునెలల మంత్లీ స్టేట్‌మెంట్‌లు తీసి ఎంత అనవసర ఖర్చు మీరు పెట్టారో చూసుకోండి. ఆ ఖర్చుల నుంచి తప్పించుకోగలిగే అవకాశం ఉన్నా కూడా ఖర్చు పెట్టినవాటి గురించి ఆదాహరణకు రెండు కిలోమీటర్ల దూరానికి కూడా ఓలా లేదా ఊబర్ తీసుకున్నారనుకోండి. లేదా ఒక స్వెటర్ కొన్నారే కాని దాన్ని వేసుకుందే లేదు.

ప్రతి పేచెక్ మీద పర్సనల్ టాక్స్ జతచేయండి

పన్ను కరెక్టుగా కట్టాలి. ఉదాహరణకు కటింగులు పోను చేతికి వచ్చే జీతంలో 10 శాతం పన్ను కింద తీసి పక్కనపెట్టేయాలి. తర్వాత మిగిలినదానినుంచి ఖర్చుపెట్టగా మిగిలింది సేవింగ్స్ ఎకౌంట్‌లో వేసుకోవచ్చు. కాని ఎదురుగా డబ్బు కనిపిస్తే ఖర్చులు గుర్తు వస్తాయి కాబట్టి పెట్టుబడి రూపంలో పెట్టాల్సిన అవసరం ఉంది.

పెట్టుబడులకు ఆటోమేటిక్ ఎకౌంట్ ఉపయోగించాలి

మనం చేత్తో ఏదైనా చేయాలంటే దాని వెనక నుంచి ఒక సోర్స్ లేకపోతే పనులు నడవవు. అందుకే కొత్త ప్రయోగాలు చేసి సాంకేతికంగా అభివృద్ధి సాధించాం. ఇప్పుడు పనులు ఆటోమేటిక్‌గా జరిగిపోతాయి. ఉదాహరణకు హీట్ సెన్సార్ల వలన గీజర్ ఆటోమేటిక్‌గా పనిచేస్తుంది. టోస్టర్, మైక్రోవేవ్ ఇలా అన్నీ ఆటోమేటిక్‌గా నడుస్తాయి. కాబట్టి పని సులువు అవుతుంది. అటువంటి సులువైన జీవనశైలికి అలవాటుపడ్డాం. ఏదైనా ఒక సులువైన పద్ధతి కనుక్కుంటే తర్వాత జీవితం సులువు అవుతుంది. అలానే ఆదా చేసుకునే అలవాటు కూడా. ముందు కష్టమే. అలవాటయితే జీవితం సజావుగా సాగిపోతుంది. అలాటిదే ఆటోమేటిక్ సేవింగ్స్ సిస్టమ్. ఆటోమేటిక్ సేవింగ్ సిస్టమ్‌లో సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్(సిప్) కూడా ఉంటుంది.

అదనపు ఆదాయానికి మార్గాలు వెతకాలి

మన ఆనందానికి దారి మన ఉద్యోగం లేదా వ్యాపారమే. అందునుంచి వచ్చే ఆదాయమే. యువత నుంచి దాదాపు ఇదే సమాధానం వస్తుంది. ఒకవేళ జీతం పెరిగినా అది కొద్దిమాత్రమే. ఆదాయం అదనంగా కావాలంటే పార్ట్‌టైం చేయవచ్చు. ఉద్యోగం చేస్తూనే కొద్దిగంటలు లేదా ఒకపూట పార్ట్‌టైం చేయగలిగితే ఆదాయం పెరుగుతుంది. ఎకౌంటెన్సీలో పట్టు ఉంటే ఏదైనా కంపెనీకి ఆ పనిలో సహాయం చేసి ఆదాయం సంపాదించవచ్చు. లేదా రాయగలిగినవారయితే పుస్తకం రాయచ్చు. మార్కెట్లో బెస్ట్‌సెల్లింగ్ బుక్ అవ్వచ్చేమో! ఇంటి దగ్గరలో ఏదైనా పెట్స్‌క్లబ్ ఉంటే అక్కడ వాటిని చూసుకోవడానికి పనిచేయవచ్చు. డబ్బున్నవారికి లేదా ముసలివారికి అవసరమైన సహాయం చేసి డబ్బు సంపాదించవచ్చు. అలా అదనంగా సంపాదించిన డబ్బు నుంచి ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టకూడదని ప్రతిజ్ఞ చేసుకుని ఆ డబ్బును ఆదా చేయాలి.



ఎవరైనా కలిసి ఉమ్మడిగా పనిచేస్తే ఎక్కువ ఆదా చేయవచ్చు. స్నేహితులతో కలిసి బృందంగా ఏర్పడి డబ్బు ఆదా చేయవచ్చు. కలిసి ప్రయాణం చేయవచ్చు. ఆన్‌లైన ఎకౌంట్‌ను కలిసి పంచుకోవచ్చు. ఇలా చాలా ఉపాయాలు ఉంటాయి. వారి పరిస్థితులకు తగ్గట్టు ప్రణాళిక వేసుకోవచ్చు. అందరూ కలిసి కొనుగోళ్లు చేస్తే డిస్కౌంట్‌లు పొందవచ్చు. ఇంటర్నెట్, యాప్‌లు, ఇతర కొన్ని సేవలు అందరూ కలిసి షేర్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. ఒకే కారులో అందరూ వెళ్లడం, కార్ పూలింగ్ అనే ఆలోచనతో చాలామంది ముందుకు వస్తుంటారు. అటువంటి ఆలోచనలు మరిన్ని చేయవచ్చు.

ఈ పద్మశ్రీ...వారందరిదీ!

★దర్శకుడు కె.విశ్వనాథ్ ఆత్మీయ అభినందన సభలో
★గీత రచయిత సీతారామశాస్త్రి



'చేంబోలు సీతారామశాస్త్రిని 'సిరివెన్నెల' చిత్రంతో సిరివెన్నెల సీతారామశాస్త్రిని చేసి, సినీ రంగంలో జన్మనిచ్చి, ప్రోత్సహించిన దర్శకులు కె. విశ్వనాథ్‌ను ఎప్పటికీ మర్చిపోలేను. నా ఈ అభ్యున్నతికి కారణం నాకు జన్మనిచ్చిన తల్లితండ్రులు, సినీ జన్మనిచ్చిన విశ్వనాథ్, పెంచిపోషించిన సినిమా తల్లి, ఇన్నేళ్ళు నా వెన్నంటి ఉండి కలసి ప్రయాణించిన ఎందరెందరో నిర్మాతలు, దర్శకులు, సంగీత దర్శకులు, గాయకులు, నా కుటుంబసభ్యులు. అందుకే, తెలుగులో సినీ గేయకవితా రచనకు తొలిసారి దక్కిన ఈ 'పద్మశ్రీ' నాది... కాదు వారందరిదీ! అందుకే, ఇది నాకు అభినందన కాదు... ఆశీర్వాద సభగా భావిస్తున్నా' అని ప్రముఖ సినీ గీత రచయిత సీతారామశాస్త్రి అన్నారు. ఆయనకు ఇటీవలే భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' పురస్కారం ప్రకటించిన సందర్భంగా కళాత్మక చిత్రాల దర్శకుడు, 'దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు' గ్రహీత కె. విశ్వనాథ్ హైదరాబాద్‌లోని తమ స్వగృహంలో బుధవారం సాయంత్రం 'చిరువెన్నెలలో సిరిమల్లెలు' పేరిట చిరు ఆత్మీయ అభినందన జరిపారు. సినీ, సాంస్కృతిక రంగాల నుంచి వచ్చిన పలువురు ప్రముఖుల సమక్షంలో సీతారామశాస్త్రి దంపతులనూ, ఆయన మాతృమూర్తినీ విశ్వనాథ్ కుటుంబం సాదరంగా సత్కరించింది. ''ఈ పురస్కారం రావడం ఆలస్యమైందా, ముందుగా వచ్చిందా లాంటి మాటలను అటుంచితే, రావాల్సిన వ్యక్తికి రావడం ఆనందంగా ఉంది. స్వయంకృషి, సాధనతో ఈ స్థాయికి ఎదిగినా సీతారామశాస్త్రి తన మొదటి చిత్రం 'సిరివెన్నెల' రోజుల లానే ఇప్పటికీ నిగర్వంగా ఉండడం విశేషం. సాహితీ మానస పుత్రుడైన శాస్త్రి మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదిస్తున్నా'' అని విశ్వనాథ్ అన్నారు.

సరిగ్గా 87 ఏళ్ళ క్రితం తెలుగు సినిమా పుట్టినరోజైన ఫిబ్రవరి ఆరునే ఈ అభినందన కార్యక్రమం ఏర్పాటు చేయడం బాగుందనీ, శాస్త్రి గారికి వచ్చినందుకు 'పద్మశ్రీ'నే అభినందించాలనీ దర్శకులు వి.ఎన్. ఆదిత్య, ఇంద్రగంటి మోహనకృష్ణ, ఎస్వీ కృష్ణారెడ్డి, కాశీవిశ్వనాథ్, బి.వి.ఎస్. రవి, కె. దశరథ్, రచయితలు జనార్దన్ మహర్షి, బుర్రా సాయిమాధవ్, రామజోగయ్యశాస్త్రి, అబ్బూరి రవి, నిర్మాతలు రాజ్ కందుకూరి, ఏడిద శ్రీరామ్, నటుడు జితేమోహన్ మిత్రా, 'మా' శర్మ, యాంకర్ ఝాన్సీ తదితరులు గుండె లోతుల్లో నుంచి తమ అనుభవాలు, అనుభూతులను పంచుకున్నారు. విశ్వనాథ్, సీతారామశాస్త్రి కలయికలోని వివిధ చిత్రాల్లోని ఆణిముత్యాల లాంటి కొన్ని పాటలను నేపథ్య గాయనీ గాయకులు ఉష, శశికళ, హరిణి, సాయిచరణ్ గానం చేశారు. వేణుగాన విద్వాంసుడు నాగరాజు, నటి నాట్యకళాకారిణి ఆశ్రిత వేముగంటి, 'సప్తపది' చిత్రం ఫేమ్ సబిత కొన్ని పాటలకు తమ కళా ప్రదర్శనతో మరింత రక్తి కట్టించారు.సంగీత దర్శకుడు మణిశర్మ, నటులు గుండు సుదర్శన్ సహా పలువురు హాజరైన ఈ వేడుకలో 'ఎవ్వాని భావ జలధిలో కైతలమ్మ నిండార తానమాడె...' అంటూ విశ్వనాథ్ అప్పటికప్పుడు తన ఆశు వచనమాలికతో సీతారామశాస్త్రిని ఆశీర్వదించడం విశేషం. ఎనిమిది పదుల పై బడిన మాతృమూర్తికి సీతారామశాస్త్రి పాదాభివందనం చేయడం, ఆమె భావోద్వేగానికి గురై కుమారుణ్ణి ఆశీర్వదించి,ఆప్యాయంగా ముద్దు పెట్టుకోవడం, సినీ కుటుంబమంతా కలసి బృందగానం చేస్తుండగా శాస్త్రి దంపతులు దండలు మార్చుకోవడం, శాస్త్రి సైతం 'సిగ్గు పూబంతీ...' అంటూ ఆ పాటలో అందరితో గొంతు కలపడం... ఇలా ఎన్నో భావోద్విగ్న ఘట్టాలు, ఆనందక్షణాలు చోటుచేసుకున్నాయి. ఓ కుటుంబ వేడుకలా సాగిన ఈ ఆత్మీయ అభినందనను మరింత ఆర్ద్రంగా మార్చాయి.

ప్రేమ ఎలా మొదలవుతుంది?


సిద్దికా శర్మ,రజత్ రాఘవ్, కరిష్మా కౌల్

'ప్రేమ పరిచయం' చిత్రం షూటింగ్ మొదలైంది. రజత్ రాఘవ్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో సిద్దికా శర్మ, కరిష్మా కౌల్ నాయికలు. శివ. ఐ. దర్శకుడు. ఎం. పెరుమాండ్ల నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి ఆయనే కెమెరా స్విచాన్ చేశారు. పారిశ్రామిక వేత్త సుభాష్ రెడ్డి క్లాప్ కొట్టారు. తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణగౌరవ దర్శకత్వం వహించారు.

''యువతీ యువకులు తెలిసీ తెలియక పొరపాట్లు చేస్తుంటారు. వాటి ప్రభావం వారి భవిష్యత్తుపై ఉంటుందని చెప్పే కథాంశంతో ఈ చిత్రం నిర్మిస్తున్నట్టు'' నిర్మాత చెప్పారు. దర్శకుడు మాట్లాడుతూ ''ప్రేమ ఎలా మొదలవుతుంది అనే విషయాన్ని చూపిస్తున్నాం. కొత్త టెక్నాలజీని ఉపయోగిస్తున్నాం. బ్యాక్‌గ్రౌండ్ నేచర్‌ని కూడా విజువల్ ఎఫెక్ట్ ద్వారా చూపిస్తున్నాం'' అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మామిడి హరికృష్ణ హీరోయిన్ కరిష్మా కౌర్, కృతిక శర్మ కూడా మాట్లాడారు. ఈ చిత్రానికి సంగీతం: అగస్త్య, ఛాయాగ్రహణం: మాదేశ్.

కర్నూలులో తెనాలి


సందీప్ కిషన్, హన్సిక

సందీప్ కిషన్, హన్సిక జంటగా నటిస్తున్న చిత్రం 'తెనాలి రామకృష్ణ బిఎబిఎల్'. జి.నాగేశ్వరరెడ్డి దర్శకుడు. వినోదాత్మక కథతో తెరకెక్కుతున్న ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ గురువారం కర్నూలులో మొదలైంది. మురళీ శర్మ, వరలక్ష్మి, వెన్నెల కిషోర్, పృథ్వీ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. సంగీతం: శేఖర్ చంద్ర, ఛాయాగ్రహణం: సాయి శ్రీరామ్, నిర్మాతలు: అగ్రహారం నాగిరెడ్డి, సంజీవ్ రెడ్డి.


సమంత

విలక్షణమైన పాత్రలకు ప్రాధాన్యం

ప్రేక్షకులకు నచ్చే కథాంశాలను...వారు మెచ్చే పాత్రలను చేయాలని సమంత నిర్ణయించుకున్నారు. కొంత కెరీర్ పూర్తి కావడంతో పాటు పెళ్లి తర్వాత విభిన్నమైన, విలక్షణమైన పాత్రలకు అధిక ప్రాధాన్యమిస్తే బావుంటుందని భావించడమే ఇందుకు కారణం. ఇంతవరకు గ్లామర్ పాత్రలే అధికంగా చేసుకుంటూ వచ్చిన ఆమె ఇక నుంచి పదికాలాల పాటు గుర్తుండిపోయే సినిమాలు చేయాలని అనుకుంటోంది. ఈ విషయాన్ని యూటర్న్ సినిమా ప్రమోషన్ సమయంలో స్పష్టంచేశారు కూడా. ఇదిలావుండగా...తన జీవిత జోడీ నాగచైతన్యతో కలిసి నటిస్తున్న మజిలీ చిత్రం చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుంది. గతంలో పెళ్లికి ముందు ఈ జంట ఏ మాయ చేశావె, మనం, ఆటోనగర్ సూర్య చిత్రాల్లో సందడి చేసిన సంగతి తెలిసిందే. మరోసారి వీరిద్దరూ కలిసి నటిస్తుండటం ఆసక్తిగా మారింది. ఇక తమిళంలో విజయవంతమైన 96 చిత్రం తెలుగు రీమేక్‌లో శర్వానంద్ సరసన నటించేందుకు ఆమె అంగీకరించింది. నిర్మాత దిల్‌రాజు ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇంకోవైపు ఓ బేబి (ఎంత సక్కగున్నావే) చిత్రం చేస్తున్నారు. కొరియన్ చిత్రం మిస్ గ్రానీ చిత్రం ఆధారంగా ఓ బేబి చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. నందినిరెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో సమంత విలక్షణమైన పాత్రలో కనిపించబోతున్నారు. యంగ్‌గా కనిపించడానికి తహ తహ చెందే వయసు పైబడ్డ మహిళ పాత్రను ఆమె పోషిస్తున్నట్ల ప్రచారం జరుగుతోంది. ఇక మరో రెండు నూతన చిత్రాలకు కూడా ఆమె గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు పరిశ్రమలో వినిపిస్తోంది. లోగడ అల్లుడు శీను చిత్రంలో బెల్లంకొండ సాయిశ్రీనివాస్‌తో జోడీ కట్టిన సమంత మరోసారి కలిసి నటించనున్నట్లు పరిశ్రమలో అంటున్నారు. ప్రస్తుతం తేజ దర్శకత్వంలో రూపొందుతున్న సీత చిత్రంలో నటిస్తున్న బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తదుపరి ఆర్.ఎక్స్. 100 ఫేమ్ అజయ్ భూపతి దర్శకత్వంలో నటించేందుకు పచ్చజెండా ఊపినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ చిత్రంలో సమంతను కథానాయికగా ఎంపిక చేస్తే బావుంటుందని భావించి...ఆమెతో ఆ చిత్రబృందం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. పేరున్న కథానాయికలతో కలిసి సినిమాలు చేస్తూ వచ్చిన బెల్లంకొండ తన తొలి సినిమా అల్లుడు శీనులో సమంత జోడీగా నటించిన సంగతి తెలియంది కాదు. ప్రస్తుతం ఈ చిత్రం స్క్రిప్టు పనుల్లో ఉందట. ఇక హిట్లతో దూసుకుపోతున్న తమిళ కథానాయకుడు విజయ్‌సేతుపతి సరసన ఓ తమిళ చిత్రంలో నటించేందుకు సమంత అంగీకరించే పనిలో ఉన్నట్లు సమాచారం. నూతన దర్శకుడు రూపొందించే ఈ చిత్రానికి తుగ్గక్ అనే పెట్టారని అంటున్నారు. ఇలా వేగవంతంగా సినిమాలను అంగీకరిస్తున్నప్పటికీ పాత్రల ఎంపికలో విభిన్నతకే ఆమె అగ్రపీఠంవేస్తున్నట్లు సమాచారం.

డబ్బింగ్‌లో మహర్షి



మహేష్‌బాబు కథానాయకుడిగా తెరకెక్కుతున్న మహర్షి చిత్రం చిత్రీకరణ ఓ వైపు శరవేగంగా జరుగుతుండగా...మరోవైపు నిర్మాణానంతర పనుల్లో భాగంగా డబ్బింగ్‌ను మొదలుపెట్టేశారు. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్‌మీడియాలో తెలియజేస్తూ...అందుకు సంబంధించిన ఫొటోలను పోస్ట్ చేసింది. దర్శకుడు వంశీ పైడిపల్లితో పాటు నిర్మాత దిల్‌రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, వైజయంతి మూవీస్, పీవీపీ సినిమా సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం చిత్రీకరణ ఇప్పటికే చాలాభాగం పూర్తయింది. ఇటీవలే పొల్లాచ్చి షెడ్యూల్ పూర్తిచేసుకుని వచ్చిన చిత్రబృందం ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుపుతున్నట్లు తెలిసింది. మార్చి మొదటివారంలో ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేస్తారని ప్రచారం జరుగుతోంది. రిషిగా విభిన్నమైన పాత్రలో మహేష్ నటన ప్రేక్షకాభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటుందని అంటున్నారు. ఏప్రిల్ 5న ప్రపంచవ్యాప్తంగా చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మహేష్‌బాబు సరసన పూజాహెగ్డే నాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో అల్లరి నరేష్ ఓ కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఛాయాగ్రహణాన్ని కె.యు.మోహనన్, సంగీతాన్ని దేవిశ్రీప్రసాద్ అందిస్తుండగా...హరి, సాల్మన్, సునీల్‌బాబు, కె.ఎల్.ప్రవీణ్, రాజు సుందరం, శ్రీమణి, రామ్, లక్ష్మణ్ ఇతర సాంకేతిక వర్గం.

		తండ్రి భూమయ్య			
609	5-70/3	యం.డి. చాంద్ పాషా	స్లాబ్	-	1-వేప
610	5-71	భూమయోల్ల ఎల్లయ్య తండ్రి కొండయ్య	స్లాబ్	-	-
611	5-72	వేముల పోచయ్య	చర్చి గుడి	-	-
612	5-73	కుమ్మరి బిక్షపతి తండ్రి సాయిలు	పెంకుటిల్లు	-	-
613	5-74	నిజామాబాద్ భాగ్యమ్మ భర్త మల్లారెడ్డి	పెంకుటిల్లు	-	1-కొబ్బరి
		నిజామాబాద్ మహేందర్ రెడ్డి తండ్రి మల్లా రెడ్డి		-	-
614	5-74/1	శేరిపల్లి ప్రతాప్ రెడ్డి తండ్రి ఎల్లా రెడ్డి	పెంకుటిల్లు	-	-
		శేరిపల్లి ఎల్లయ్య తండ్రి ప్రతాప్ రెడ్డి		-	-
615	5-75	దూదేకుల రాజ్ మహమ్మద్ తండ్రి హుస్సేన్ సాబ్	పెంకుటిల్లు	-	3-వేప 1-చింత 1-మామిడి,1-జమ, 20సర్వి చెట్లు
616	5-75/1	శీర్ల పోచవ్వ భర్త రామయ్య	పెంకుటిల్లు	-	1-జమ, 1-అల్లనేరడి
617	5-76	దూదేకుల మీరా సాబ్ తండ్రి మహమూద్ అలీ	స్లాబ్	-	1-టేకు
618	5-77	దూదేకుల యూసుఫ్ తండ్రి మహమూద్ అలీ	స్లాబ్	-	1-సర్వే చెట్టు
619	5-78	దూదేకుల చాంద్ బీ	స్లాబ్	-	2-టేకులు
		యం.డి. రఫీ	స్లాబ్	-	-
620	5-78/1	దూదేకుల షాదుల్	పెంకుటిల్లు	-	1-వేప500గజాల ఖాళీ స్థలం
621	5-79	దూదేకుల చాంద్ షా	స్లాబ్	-	1-నీలగిరి
622	5-80	దూదేకుల అప్రాబి భర్త ఈయమ్ సాబ్	స్లాబ్	-	1-టేకు 1-సీతపాలలు
623	5-80/1	దూదేకుల ఖాసిం తండ్రి ఈయమ్ సాబ్	స్లాబ్	-	-
624	5-80/2	దూదేకుల బాబుమియా	పెంకుటిల్లు	-	-
		దూదేకుల మీరజ్ తండ్రి బాబుమియా	రేకులు	-	-
		దూదేకుల షబ్బీర్ తండ్రి బాబుమియా		-	-
		దూదేకుల శకీల్ తండ్రి బాబుమియా		-	-
		బి. కుల్సమ్		-	-
625	5-81	శీర్ల శ్రీనివాస్ తండ్రి రామయ్య	స్లాబ్	-	-
626	5-82	బండ్ల వెంకటేశం తండ్రి పెంటయ్య	స్లాబ్	-	1పట్టుపురుగుల చెట్టు 1-తుమ్మ
627	5-82/1	బండ్ల స్వామి తండ్రి పెంటయ్య	పెంకుటిల్లు	-	1-పశువుల దొడ్డి 1-వేప
628	5-83	సయ్యద్ గఫూర్ తండ్రి సయ్యద్ అహ్మెద్	పెంకుటిల్లు	-	1-రేగు చెట్టు 2-నీలగిరి
		సయ్యద్ ఇబ్రాహిం తండ్రి సయ్యద్ అహ్మెద్		-	50 గజాల స్థలము
		సయ్యద్ మౌలానా తండ్రి సయ్యద్ అహ్మెద్		-	-
		సాయడ్ మహ్మూద భర్త సయ్యద్ ఆరిఫ్		-	-
		సయ్యద్ హుస్సేన్ తండ్రి సయ్యద్ అహ్మెద్		-	-
		యూసుఫ్ బీ భర్త సయ్యద్ అహ్మెద్		-	-
629	5-84	శేరిపల్లి పాపి రెడ్డి తండ్రి మల్లా రెడ్డి	రేకులు	-	1-వేప
630	5-84/1	శేరిపల్లి మహిపాల్ రెడ్డి తండ్రి పాపి రెడ్డి	పెంకుటిల్లు	-	-
631	5-84/2	శేరిపల్లి తిరుపతి రెడ్డి తండ్రి పాపి రెడ్డి	పెంకుటిల్లు	-	1-వేప
632	5-85	నాయిని సత్యం రెడ్డి తండ్రి రాజి రెడ్డి	పెంకుటిల్లు	-	1-బావి, 10-టేకులు 2-నిమ్మ,8-సర్వే చెట్లు,
		నాయిని విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి సత్యం రెడ్డి		-	-
		నాయిని శ్యామ్ సుందర్ రెడ్డి తండ్రి సత్యం రెడ్డి		-	-
633	5-86	నాయిని నర్సింహా రెడ్డి తండ్రి రాజీ రెడ్డి	పెంకుటిల్లు	-	1-బావి 1-మామిడి
634	5-86/1	నాయిని దామోదర్ రెడ్డి తండ్రి నర్సింహా రెడ్డి	పెంకుటిల్లు	-	1-మామిడీ
635	5-86/2	నాయిని గోవర్ధన్ రెడ్డి తండ్రి నర్సింహా రెడ్డి	పెంకుటిల్లు	-	-
636	5-87	నిజామాబాద్ నర్సింహా రెడ్డి తండ్రి వెంకటనర్సింహా రెడ్డి	పెంకుటిల్లు	-	4-సర్వే చెట్లు 4-కడ్డీలు 1-పశువుల దొడ్డి
637	5-87/1	నిజామాబాద్ రామకృష్ణరెడ్డి తండ్రి నర్సింహా రెడ్డి	పెంకుటిల్లు	-	
638	5-88	శేరిపల్లి నాగేశ్వర్ రెడ్డి తండ్రి ఎల్లా రెడ్డి	స్లాబ్	-	1-వేప 60గజాల
		శేరిపల్లి చంద్ర శేఖర్ రెడ్డి తండ్రి నాగేశ్వర్ రెడ్డి		-	-
639	5-89	పోతుగంటి రాములు తండ్రి ఎల్లయ్య	పెంకుటిల్లు	-	20-సర్వే చెట్లు 14-కడ్డీలు1-పశువుల కొట్టం
640	5-89/1	పోతురెడ్డి శంకరయ్య తండ్రి లింగయ్య	రేకులు	-	2-కడ్డీలు
641	5-90	వడ్ల నర్సింహులు తండ్రి వెంకటేశం	స్లాబ్	-	1-మామిడి,1-జామా 2-నీలగిరి
		వడ్ల వెంకట రాజు తండ్రి		-	-
		వడ్ల కరుణ చారి తండ్రి		-	-
642	5-91	వడ్ల రాజ్ వీర్ తండ్రి వెంకటేశం	స్లాబ్	-	1-వేప 3-సర్వి చెట్లు 4-కడ్డీలు
643	5-92	శేరిపల్లి మల్లా రెడ్డి తండ్రి ఎల్లా రెడ్డి	స్లాబ్	-	1-నిమ్మ 3-సర్వి చెట్లు
644	5-93	దూదేకుల జహాంగీర్ తండ్రి గులాముద్దీన్	స్లాబ్	-	1-నీలగిరి
		యం.డి. పాషా తండ్రి జహాంగీర్		-	-
645	5-94	శేరిపల్లి ఉపేందర్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి	స్లాబ్	-	1పట్టు పురుగుల షెడ్, 150గజాలఖాళీ స్థలం
646	5-94/1	శేరిపల్లి లక్ష్మి భర్త వెంకట్ రెడ్డి	స్లాబ్	-	-
647	5-95	సకినాల లక్ష్మి భర్త వెంకటనారాయణ	పెంకుటిల్లు	-	6-నీలగిరి 6-కడ్డీలు
		సకినాల వెంకటరమణ తండ్రి		-	-
		సకినాల నరేందర్ కుమార్		-	-
		సకినాల ఇనయ్ కుమార్		-	-
		సకినాల క్రాంతి కుమార్ తండ్రి		-	-
648	5-96	ఎర్రగొల్ల నర్సింహులు తండ్రి రాజయ్య	పెంకుటిల్లు	-	2-నీలగిరి,1-నిమ్మ 1-రేకుల షెడ్
649	5-97	శేరిపల్లి బాలకిష్టా రెడ్డి తండ్రి బాల్ రెడ్డి	పెంకుటిల్లు	-	2-కడ్డీలు 1-వేప
		శేరిపల్లి అంజి రెడ్డి తండ్రి బాలకిష్టా రెడ్డి		-	-
650	5-98	శేరిపల్లి నర్సింహా రెడ్డి తండ్రి బాల్ రెడ్డి	స్లాబ్	-	-
651	5-99	శేరిపల్లి మల్లా రెడ్డి తండ్రి బాల్ రెడ్డి	పెంకుటిల్లు	-	4-కడ్డీలు 1నిమ్మ 1-వేప
652	5-100	శేరిపల్లి హనుమంత రెడ్డి తండ్రి భూమయ్య	పెంకుటిల్లు	-	4-కడ్డీలు 3-నీలగిరి
653	6-1	శేరిపల్లి మల్లా రెడ్డి తండ్రి రాజి రెడ్డి	పెంకుటిల్లు	-	1-వేప 1-నిమ్మ
654	6-2	శేరిపల్లి తిరుపతి రెడ్డి తండ్రి రాజి రెడ్డి	పెంకుటిల్లు	-	4-నీలగిరి 4-కడ్డీలు
655	6-3	శేరిపల్లి మల్లా రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి	పెంకుటిల్లు	-	2-నీలగిరి,4-కడ్డీలు 1-పశువులకొట్టం
656	6-4	శేరిపల్లి నర్సింహా రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి	పెంకుటిల్లు	-	2-నీలగిరి 4-కడ్డీలు1నిమ్మ
657	6-5	శేరిపల్లి యాదవ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి	పెంకుటిల్లు	-	1-కుంకుడు
658	6-6	శేరిపల్లిరాజవ్వ భర్త రాంరెడ్డి	పెంకుటిల్లు	-	1-రేణిచెట్టు1వేప
		శేరిపల్లి రాజవ్వ భర్త మల్లా రెడ్డి	పెంకుటిల్లు	-	-
659	6-7	శేరిపల్లి లచ్చవ్వ భర్త కిస్టా రెడ్డి	పెంకుటిల్లు	-	4-తుమ్మ 4-కడ్డీలు
		శేరుపల్లి శ్రీనివాస్ రెడ్డి తండ్రి	పెంకుటిల్లు	-	2-వేప
660	6-8	శేరుపల్లి మహేందర్ రెడ్డి తండ్రి రాజి రెడ్డి	స్లాబ్	-	-
661	6-8/1	యం.డి. సజాఉద్దీన్ తండ్రి రజబ్ అలీ	స్లాబ్	-	-
662	6-9	షేరుపల్లి లింగా రెడ్డి తండ్రి మల్లా రెడ్డి	స్లాబ్	-	5-టేకు 1-కొబ్బరి 1-వేప 200గజాల ఖాళీ స్థలం
		శేరుపల్లి కొండాల్ రెడ్డి తండ్రి లింగా రెడ్డి		-	-
663	6-10	దూదేకుల ఆఫీజ తండ్రి నాసిరోద్దీన్	పెంకుటిల్లు	-	1-చింత1నీలగిరి 1-మామిడి
		యం.డి. రఫీ తండ్రి బాబునేసన్		-	-
		యం.డి. షాదుల్లా తండ్రి బాబునేసన్		-	-
664	6-11	దూదేకుల చోటేమియా తండ్రి మహబూబ్ అలీ	పెంకుటిల్లు	-	1-కొబ్బరి 1-చింత
665	6-12	దూదేకుల అల్లాఉద్దీన్ తండ్రి మహబూబ్ అలీ	పెంకుటిల్లు	-	2-నీలగిరి
		యం.డి. అజరుద్దీన్ తండ్రి అల్లా ఉద్దీన్		-	-
666	6-12/1	దూదేకుల చాంద్ పాషా తండ్రి మహబూబ్ అలీ	పెంకుటిల్లు	-	1-కొబ్బరి 1-వేప
667	6-12/2	నాణం యెల్లవ్వ భర్త రాజయ్య	స్లాబ్	-	1-వేప
668	6-13	బ్యాగరి నర్సింలు తండ్రి రాజయ్య	స్లాబ్,రేకులు	-	1-వేప
669	6-14	నర్ర మంజుల భర్త లింగం	స్లాబ్	-	2-మామిడి2సోప్
		మేకల కృష్ణ తండ్రి బిక్షపతి	రేకులు	-	-
670	6-15	తిగుల్ల ఎల్లయ్య తండ్రి అనుమయ్య	స్లాబ్	-	1-ఈత 2-వేప
		తిగుల్ల కమలాకర్ తండ్రి ఎల్లయ్య		-	-
671	6-15/1	నీరడి నర్సవ్వ భర్తసాయిలు	స్లాబ్	-	2-సీతాపలాలు
672	6-15/2	నీరడి భూమయ్య తండ్రి రాజయ్య	స్లాబ్	-	-
		నీరడి కరుణాకర్ తండ్రి భూమయ్య		-	-
		కొండారి రామవ్వ భర్త సాయిలు	గుడిసె	-	-
673	6-16	కూరకుల సోమయ్య తండ్రి ఎల్లయ్య	స్లాబ్	-	-
		కూరకుల మల్లవ్వ భర్త ఎల్లయ్య		-	-
674	6-17	నీరాడి సాయవ్వ భర్త సాయిలు	స్లాబ్	-	-
675	6-18	గిర్మాజీ సత్తవ్వ భర్త నర్సింహులు	రేకులు	-	-
		గిర్మాజీ రాజు తండ్రి నర్సింహులు	రేకులు	-	-

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టము నం. 21/2017) ద్వారా సవరించబడిన భూ సేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) (కేంద్ర చట్టము నెం. 30 /2013) ప్రకారం సంబంధం కలిగిన వ్యక్తులు అందరికీ తెలియజేయుటకు గాను ఈ నోటిఫికేషన్ జారీచేయనైనది.

జి.ఓ.ఎంఎస్.నెం. 123 మరియు జి.ఓ.ఎంఎస్.నెం.120 క్రింద భూమి ఇచ్చిన రైతులు, వ్యవసాయ కూలీలు మరియు ఇతరులు భూసేకరణ చట్టము క్రింద పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారం పొందడానికి పరిగణించబడుతారు.

ఇండ్లు/భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, సిద్దిపేట ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), కాళేశ్వరం ప్రాజెక్టు, వారి కార్యాలయము సిద్దిపేట నందు ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ పని వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ సిద్దిపేట గారు/ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ & జాయింట్ కలెక్టర్, సిద్దిపేట జిల్లా/ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ సేకరణ), కాళేశ్వరం ప్రాజెక్టు సిద్దిపేట గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి ఇండ్లు/భూమి సేకరణకు సంబందించిన సెక్షన్-12 మరియు 16 ప్రకారం పై తెలిపిన భూములలో యేదేని ప్రదేశములో ప్రవేశించి సర్వే జరిపి ఇండ్లు/ భూమి మరియు అందులో ఉన్న కట్టడములు కమతాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వటానికి లేదా భూ స్వరూపం తెలుపు బోర్ వెయ్యటానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూ సేకరణకు ప్రతిపాదించబడిన ఇండ్లు/భూమి మరియు అందులో ఉన్న కట్టడములు విషయములో జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారి అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేది నుండి ఆ నోటిఫికేషన్‌లో ఉదహరింపబడిన ఇండ్లు/భూములకు మరియు అందులో ఉన్న కట్టడములకు సంబంధించి ఎవరూ ఎటువంటి కొనుగోలు /అమ్మకాలు/తాకట్లకు సంబంధించిన చర్యలు చేపట్టరాదు.

సెక్షన్ (15) ప్రకారం, ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ తరువాత పైన చూపించిన భూములలో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైన ఇండ్లు/భూసేకరణపై అభ్యంతరములు ఉన్నచో అట్టి వ్యక్తులు, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలో జిల్లా కలెక్టర్/భూసేకరణ అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/-	సం/-	సం/-
ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), కాళేశ్వరం ప్రాజెక్టు యూనిట్-I, & రెవెన్యూ డివిజనల్ అధికారి, సిద్దిపేట, సిద్దిపేట జిల్లా	జాయింట్ కలెక్టర్ & అడ్మినిస్ట్రేటర్ ఫర్ ఎల్.ఎ.,ఆర్&ఆర్ ప్రాజెక్టు, సిద్దిపేట జిల్లా	జిల్లా కలెక్టర్, సిద్దిపేట

DIPR No.958/LA/PP/2018-19

గిట్టుబాటు ధర కోసం రోడ్డెక్కిన రైతన్న

పసుపుకు గిట్టుబాటు ధరకై జాతీయ రహదారిపై ధర్నా



ఆర్మూర్ రూరల్, ప్రభ న్యూస్ : నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ మండలం మామిడిపల్లి చౌరస్తా వద్ద 63వ జాతీయ రహదారిపై ఆర్మూర్ డివిజన్‌లోని ఆర్మూర్, నందిపేట్, బాల్కొండ, మెండోరా, ముప్కాల్, వేల్పూర్, మోర్తాడ్, ఎర్గట్ల, కమ్మర్‌పల్లి, భీమ్‌గల్, జక్రాన్‌పల్లి, మాక్లూర్ మండలాలలోని రైతులు వాహనాలు, ద్విచక్రవాహనాలపై పెద్ద ఎత్తున్న తరలివచ్చారు. చౌరస్తా వద్ద ఉదయం 11 గంటలకు రైతులందరు కలిసి జాతీయ రహదారిపై ధర్నాకు కూర్చున్నారు. ఆర్మూర్ డివిజన్‌లో పండించే పసుపు పంటకు నిజామాబాద్ మార్కెట్‌లో క్వింటాలుకు రూ. 4 వేల నుండి 5 వేలకు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే మహారాష్ట్రలో క్వింటాలుకు రూ. 7వేల నుండి 8 వేలకు కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. 2009లో పసుపు క్వింటాలుకు 12 వేల నుండి 15 వేలకు వ్యాపారులు కొనుగోలు చేశారని, ధరలు పెరుగుతున్న కాలంలో వ్యాపారులు సిండికేటుగా మారి క్వింటాలుకు 4 వేలకు కొనుగోలు చేస్తున్నారని వాపోయారు. ఒక ఎకర పసుపు పండించడానికి రూ. ఒక లక్ష 50 వేలు ఖర్చు అవుతుండగా మార్కెట్‌లో విక్రయిస్తే రూ. 80 వేలు వస్తుందన్నారు. కాబట్టి ప్రభుత్వం జోక్యం చేసుకొని పసుపును కనీస మద్ధతు ధర క్వింటాలుకు రూ. 10 వేలకు చెల్లించేలా చూడాలన్నారు. ఆర్మూర్ ప్రాంతంలో పండించే ఎర్రజొన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 3,500 ధర చెల్లించి కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. ఎర్రజొన్న వ్యాపారులతో జిల్లా కలెక్టర్ సమావేశమై రైతులు పండిస్తున్న పంటను కొనుగోలు చేయాలని చెప్పడం సబబుకాదన్నారు. రైతులే విత్తనాలు కొనుగోలు చేసి ఎర్రజొన్న పంటను పండిస్తున్నందున వ్యాపారులు కాకుండా ప్రభుత్వం గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేయాలని కోరారు. మామిడిపల్లి రహదారి పై ధర్నా చేసిన రైతులు పసుపు, ఎర్రజొన్న మొక్కలు, కంకులతో తరలివచ్చారు. ఆరుగాలం కష్టపడి పండిస్తున్న పంటలకు గిట్టుధర లభించక పెట్టుబడి సైతం దక్కడంలేదన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు లభించకపోతే రైతులకు ఆత్మహత్యలే గతి అని చెప్పారు. ఆర్మూర్ ఆర్డీఓ శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయాధికారి గోవింద్, ఉద్యాన శాఖ జిల్లా అధికారి నర్సింగ్‌దాస్, మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రియాజ్, అడిషనల్ సీపీ శ్రీధర్, ఐపీఎస్ ట్రైనింగ్ అధికారి అలీం, ఆర్మూర్ ఏసీపీ అందె రాములు, ఆర్మూర్ సీఐ రఘువేందర్, భీమ్‌గల్ సీఐ , ఆర్మూర్ రూరల్ సీఐ లు తరలివచ్చారు. జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ మాట్లాడుతూ రైతుల డిమాండ్లను కలెక్టర్‌కు విన్నవిస్తామని పేర్కొన్నారు. రైతుల డిమాండ్లను కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిస్తారని చెప్పారు. ఈ హామీకి రైతులు అంగీకరించలేదు. పసుపుకు క్వింటాలుకు మద్ధతు ధర రూ. 10 వేలు చేయాలని డిమాండ్ చేశారు.

సౌదీలో నిజామాబాద్ వాసి అరెస్టు

ఆర్మూర్ రూరల్, ప్రభ న్యూస్ : పొట్టకూటి కోసం ఏడారి దేశమైన సౌదీ అరేబియాకు పని చేసుకోవడానికి వెళ్ళిన నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ మండలం పెర్కిట్‌కు చెందిన చెన్న రాకేష్ (23) ఫేస్‌బుక్‌లో పెట్టిన కామెంట్ వల్ల జైలు పాలయ్యాడు. బాధితుడి తల్లి చెన్న రమాదేవి చెప్పిన వివరాల ప్రకారం రాకేష్ సౌదీలో పని చేయడానికి 2016 మేలో వెళ్లాడని చెప్పారు. వెళ్లిన 19 నెలలకు అనుకోకుండా ఫేస్‌బుక్‌లో పెట్టిన కామెంట్ సౌదిలో జైలుపాలైనాడని ఆమె వివరించారు. కుమారుడు జైలులో పడ్డ విషయం తెలిసి రాకేష్ తండ్రి గోవర్ధన్ 2017 డిసెంబర్ 18న మృతి చెందడాని తెలిపారు. దీంతో తమ కుటుంబానికి పెద్ద దిక్కు లేకుండా పోయిందని వాపోయారు. తాను తన ఇద్దరు కుమారులు రోహిత్, రాహుల్‌తో కలిసి అప్పట్లో అన్ని చోట్ల తిరిగి విసిగిపోయామన్నారు. జైలులో ఉన్న తన కుమారుడికి క్షమాభిక్షప్రసాదించేలా ప్రభుత్వం ప్రయత్నం చేయాలని వేడుకున్నారు. ఎప్పటికైన తన కుమారుడు రాకేష్ వస్తాడనే ఆశతో బతుకుతున్నానని చెప్పారు. మధ్యతరగతికి చెందిన తమ కుటుంబాన్ని పోషించడానికి రాకేష్ సౌదీ వెళ్లి అనుకోకుండా జైలు పాలైనాడని చెప్పారు. మే 2016న సౌది వెళ్లిన రాకేష్ అక్టోబర్ 2017లో జైలు పాలైనాడని వివరించారు. రాకేష్ పని చేసే కంపనీ యజమాని స్వయంగా పోలీసులకు అప్పగించి జైలుపాలు చేశాడని అన్నారు. రాకేష్ మామయ్య రాజశేఖర్ అనేక చోట్ల తిరిగిన ఎలాంటి లాభం లేకుండా పోయిందన్నారు. తన కుమారుడిని ప్రభుత్వం, ఎంపీ కవిత, ఎమ్మెల్యేలు కలిసి జైలు నుండి విడిపించి స్వదేశానికి తీసుకొనిరావాలని ఆమె కోరారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

నేరడిగొండ , ప్రభన్యూస్: వ్యవసాయ సాగు కోసమని ఉపాధి కోసం విదేశానికి వెళ్లడానికి చేసిన అప్పులు తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదిలాబాద్ జిల్లా, కుప్టిగ్రామంలో చోటు చేసుకుందని ఎస్సై వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం కుప్టి గ్రామానికి చెందిన ఓర్స రాజేశ్వర్ 35 ఏడాది క్రితం ఉపాది కోసం విదేశానికి వెళ్లడానికి తన బావమరిది వద్ద లక్ష30 వేలు అప్పు చేసిదుబాయి వెళ్లాడు. అక్కడ పని సరిగా లేకపోవడంతో వెళ్లిన ఆరు నెలలకే ఇంటికి తిరిగి వచ్చేశాడు. అనంతరం గ్రామంలో తనకున్న సొంత వ్యవసాయ భూమిలోపంట సాగు చేయడానికి దాదాపు రూ. నాలుగు లక్షల వరకు అప్పు చేసి పత్తి పంటను సాగు చేశాడు. పంట అనుకున్నట్లుగా దిగుబడి రాకపోవడంతో చేసిన అప్పులు ఎలా తీరుతాయోనని దిగులు చెంది గురువారం గ్రామ పొలిమేరలో చెట్టుకు తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అటువైపు వెళ్లిన గ్రామస్థులు గమనించి కుటుంబీకులతో పాటు పోలీసులకు సమాచారాన్ని అందించగా పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని పంచినామ నిర్వహించి కేసు నమోదు చేసుకునిదర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

బాసరలో యువతి ఆత్మహత్య

బాసర, ప్రభన్యూస్: నిర్మల్ జిల్లా, బాసర గోదావరి నదిలో దూకి వివాహిత మహిళ ఆత్మహత్య కు పాల్పడినట్లు బాసర ఎస్సై మహేశ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బ్రిడ్జి కింద నీటిలో మహిళ మృతదేహం తేలి ఆడుతుండటంతో స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాన్ని వెలికి తీయించారు. తన భార్య కనబడటం లేదని నిజామాబాద్ నుంచి వెతుక్కుంటూ బాసర గోదావరికి చేరుకున్న మృతురాలి భర్త నిఖిల్ భార్య మృతదేహం కనిపించే సరికి గుండెలు పగిలేలా బోరుమన్నాడు. మృతురాలు భవాని(29) గుర్తించారు. తన మూడు సంవత్సరాల పాప శ్రీహర్షతో ఉదయం చెప్పకుండా నిజామాబాద్ పట్టణం ఆదర్శనగర్ తన ఇంటి నుంచి బయలు దేరిందని ఆచూకీకై వీరి బంధువులు తాను వెతుకుతూ బాసర చేరేసరికి శవమై కనిపించిందని పాప ఆచూకీ తెలియడం లేదని నిఖిల్ తన భార్య శవంవద్ద రోధించాడు. ఈ సంఘటనను చూసిన భక్తులు కంటతడి పెట్టారు. ఈ మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. పాప కోసం గాలింపు చేపట్టారు.

మార్కెట్‌లో రైతుల ఆందోళన

కాశిబుగ్గ, ప్రభన్యూస్: వరంగల్ జిల్లా, కాశిబుగ్గ నగరంలోని ఏనుమాముల మార్కెట్‌లో మిర్చి రైతులు మిర్చి గత వారం రోజుల క్రితం నుండి వరుసగా వస్తున్న క్రమంలో రైతులు గురువారం నాడు ఆందోళన చేపట్టారు. రైతులను సీఐ శ్రీధర్, సిబ్బంది వచ్చి వారితో మాట్లాడి శాంతింపజేశారు. ఈ సందర్బంగా మార్కెట్ కార్యదర్శి సంగయ్య, జాయింట్ డైరెక్టర్ మల్లేశంలు రైతులతో మాట్లాడి ఖరీదు దారులను పిలిచి వారితో చర్చలు జరిపి రైతులకు ధరలు తగ్గకుండా చూడాలని కోరారు. గత వారం రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలకుమిర్చి రంగు మారిన కారణంగా ధరలు తగ్గుతున్నాయని ఖరీదు దారులు జేడీఏకు క్లుప్తంగా వివరించారు. పోలీసులు రైతులకు నచ్చజెప్పి యధావిధిగా తూకాలు ప్రారంభించారు.

